POSTAL REG. NO.KNR/010/2014-2016

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 06.07.2024 | సంపుటి : 12 సంచిక : 327 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.APTEL / 2002 /12105

కరీంనగర్ | Simultaneously Published from Karimnagar & Hyderabad. | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

త్వరలోనే జాబ్ క్యాలెండర్

అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

చట్ట పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది

గత ప్రభుత్వం లాగా మేం తప్పులు చేయబోం: సీఎం రేవంత్ రెడ్డి

కొన్ని పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కావొద్దని హితవు

ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. తప్పకుండా నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటాం. కొన్ని రాజకీయ పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కావొద్దు గత ప్రభుత్వం చేసినట్లు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరగకపోగా.. ఇప్పుడున్న నోటిఫికేషన్లు కూడా రద్దయ్యే ప్రమాదముంది. - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, తప్పకుండా నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కావద్దని నిరుద్యోగులకు సూచించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఇష్టమొచ్చినట్లు నిబంధనలు మార్చితే తలెత్తే చట్ట పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం చేసినట్లు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరగకపోగా.. ఇప్పుడున్న నోటిఫికేషన్లు కూడా రద్దయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం తమ ప్రభుత్వం ఇప్పటికే 28,942 ఉద్యోగ నియామకాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఏళ్లకు ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 నియామకాలకు ఉన్న కోర్టు చిక్కులన్నింటిని అధిగమించిందని చెప్పారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం పోటీ పరీక్షలు నిర్వహించి, ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనే మిగతా 2లో..

నేడు ఆంధ్రా, తెలంగాణ

సీఎంల భేటీ

- విభజన అంశాలపై కీలక చర్చలు
- ప్రజాభవన్ వేదికగా సమావేశం
- నివేదికలు సిద్ధం చేసిన అధికారులు
- షెడ్యూలు 9, 10 సంస్థలపై చర్చ!

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్న శుభముహూర్తం వచ్చింది. రాష్ట్రాల విభజన జరిగి పదేళ్లు అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శనివారం చర్చకు కూర్చోనున్నారు. ఈ తరుణం కోసం అంత ఎదురు చూస్తుండగా ప్రజాభవన్‌లో ఏర్పాట్లు చేశారు. సమస్యలను పరిష్కరించుకునే దిశగా ఇద్దరు ముఖ్యమంత్రులు చర్యలు చేపట్టనున్నారు. చర్చించి పరిష్కరించుకుందామన్న ఏపీ సీఎం చంద్రబాబు లేఖకు సానుకూలంగా స్పందించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతి లేఖ పంపారు. 'చర్చించుకుందా రండి' అంటూ ఆహ్వానం పంపారు. ఈ క్రమంలో ఇరు రాష్ట్రాల సీఎంల భేటీకి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు మిగతా 2లో..

ప్రజలపై భారం పడకుండా

మార్కెట్ విలువ పెంచండి

ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో జరగాలి

భూముల ధరల సవరణపై మంత్రి పొంగులేటి కీలక సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా, ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖపై సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో భూముల ధరలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో దానికి అనుగుణంగా భూముల ధరలు సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. బహిరంగ మార్కెట్ విలువలకు, మార్కెట్ ధరలకు మధ్య భారీగా వ్యత్యాసం ఉన్న నేపథ్యంలో ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. ఏఏ ప్రాంతాలలో ఎక్కువ వ్యత్యాసం ఉంది? అక్కడ హేతుబద్ధంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో మార్కెట్ విలువ కంటే, ప్రభుత్వ ధర అధికంగా ఉంటే మిగతా 2లో..

రైతుభరోసాపై అభిప్రాయసేకరణ

- పథకంపై రైతు సంఘాలు, నిపుణులతో చర్చలు
- 11 నుంచి మంత్రుల క్షేత్రస్థాయి పర్యటనలు
- కౌలు రైతులకు పర్తింపుపై సమాలోచనలు
- విధివిధానాలపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ

హైదరాబాద్(జనంసాక్షి): రైతుభరోసాపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు మంత్రులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయనున్నారు. ఈనెల 11 నుంచి 16 వరకు జిల్లాల్లో రైతులు, నిపుణులను కలసి రైతుభరోసాపై అభిప్రాయాలు సేకరించనున్నారు. మిగతా 2లో..

ఫార్మా ఎగుమతులకు కేంద్రంగా హైదరాబాద్

నగరం నుంచి విదేశాలకు భారీఎత్తున సరఫరా • ఓఆర్ఆర్ వెలుపల ఫార్మా క్లస్టర్లు

ఇండియన్ ఫార్మాస్యుటికల్ కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్(జనంసాక్షి): నగరం నుంచి పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన ఇండియన్ ఫార్మాస్యుటికల్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఫార్మా క్లస్టర్లను ఓఆర్ఆర్ వెలుపల ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ రంగంలో కొత్త విధానాలు తీసుకువస్తామని తెలిపారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.- హైటెక్స్ లో ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాన్ఫరెన్స్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఫార్మా రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. దేశ విదేశాలకు హైదరాబాద్ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, పెట్టుబడిదారులకు అన్ని రకాల సౌకర్యం కల్పిస్తామని ఆయన అన్నారు. టెక్నాలజీ అభివృద్ధిలో ఏఐ ఎంతో కీలక పాత్ర పోషిస్తోంది. 73వ మిగతా 2లో..

ఛత్తీస్‌గఢ్‌లో విషాదం

విషవాయువు పీల్చి ఐదుగురు మృతి

చంపా(జనంసాక్షి): ఛత్తీస్‌గఢ్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జంజ్‌గిర్- చంపా జిల్లా కికిర్దా గ్రామంలో బావిలో విషవాయువులు పీల్చడంతో ఐదుగురు మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం ఉదయం బావిలో పడిపోయిన చెక్క స్ట్రిప్ తీసేందుకు ప్రయత్నించి మృతి చెందినట్లు తెలుస్తోంది. ఓ చెక్క స్ట్రిప్ బావిలో పడిపోవడంతో దానిని తీసేందుకు జైస్వాల్ మిగతా 2లో..

వెల్‌కమ్ సిరాజ్ మియా..

దారిపొడవునా అభిమానుల ఘన స్వాగతం



టీ20 వరల్డ్ కప్ గెలిచిన జట్టులో సభ్యుడు అయిన మహ్మద్ సిరాజ్ సొంతూరికి తిరిగొచ్చాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులోనే అతనికి ఘన స్వాగతం లభించగా.. మెహదీపట్నం నుంచి రోడ్ షో నిర్వహించారు. ఓపెన్ టాప్ జీపులో అతడు అభిమానులకు అభివాదం చేస్తూ వెళ్లాడు.న రోడ్ షో విషయం సిరాజ్ ముందుగానే సోషల్ మీడియా ద్వారా అనౌన్స్ చేయడంతో వేల మంది అభిమానులు అతనికి స్వాగతం పలికారు. ఎయిర్ పోర్టులోనే అతడు బయటకు రాగానే అక్కడ వేచి చూస్తున్న ఫ్యాన్స్ గట్టిగా అరిచారు. అతన్ని తమ కెమెరాల్లో బంధించడానికి ఎగబడ్డారు. ఆ తర్వాత మెహదీపట్నంలోని సరోజిని దేవి హాస్పిటల్ నుంచి ఈద్గా గ్రౌండ్ వరకు రోడ్ షో కూడా నిర్వహించారు. ఇందులో పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. ఓపెన్ టాప్ జీపులో మెడలో తాను గెలిచిన టీ20 వరల్డ్ కప్ మెడల్ వేసుకొని సిరాజ్ అందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగాడు. కొన్నాళ్లుగా టీమిండియాలో కీలక బౌలర్ గా ఎదిగిన సిరాజ్.. ఇప్పుడీ వరల్డ్ కప్ గెలిచిన జట్టులోనూ ఉన్నాడు.

తెలంగాణ సీఈవోగా సుదర్శన్ రెడ్డి

నియమించిన కేంద్ర ఎన్నికల సంఘం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)గా సుదర్శన్‌రెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఈసీ ఉత్తర్వులు వెలువరించింది. ప్రస్తుత సీఈవో వికాస్‌రాజ్‌ను ఈసీ రిలీవ్ చేసింది. నూతన సీఈవోగా నియమితులైన సుదర్శన్‌రెడ్డి ప్రస్తుతం జీఏడీ ముఖ్యకార్యదర్శిగా మిగతా 2లో..

త్వరలో విద్యుత్‌బిల్లులపై

క్యూఆర్ కోడ్

వచ్చే నెల నుండి అందుబాటులోకి వచ్చే అవకాశం

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఆర్‌బిఐ మార్గదర్శకాలను ఉటంకిస్తూ జూలై 1న తమ వినియోగదారులను విద్యుత్తు అధికారిక వెబ్‌సైట్ , మొబైల్ యాప్ ద్వారా నెలవారీ విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరిన తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ మిగతా 10లో..

కవితకు మళ్లీ నిరాశే..

సీబీఐ కేసులో 18 వరకు జుడీషియల్ కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. ఆమె జుడీషియల్ కస్టడీని జులై 18 వరకు రౌస్ అవెన్యూ కోర్టు పొడగించింది. నేటితో కవిత జ్యూడిషల్ కస్టడీ ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. కాగా ఏప్రిల్ 11న ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె తీహార్ మిగతా 2లో..

నిర్వాహకుల తప్పిదమే

తగిన ఏర్పాట్లు చేయకపోవడంతోనే హాథ్రస్ తొక్కిసలాట • దర్యాప్తు అధికారుల వెల్లడి

మృతుల కుటుంబాలకు రాహుల్ పరామర్శ • భాధితులకు గరిష్ట పరిహారమివ్వాలని డిమాండ్

లక్నో(జనంసాక్షి): లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ శుక్రవారం హత్రాస్‌ను సందర్శించి, తొక్కిసలాట మృతుల కుటుంబాలను పరామర్శించారు. మతపరమైన కార్యక్రమానికి తగిన పోలీసు ఏర్పాట్లు చేయలేదని, ఇదే తొక్కిసలాటకు దారితీసిందని మృతుల బంధువులు చెప్పారని ఆయన తెలిపారు. ఈ విషాదాన్ని రాజకీయం చేయదలచుకోలేదని రాహుల్ గాంధీ అన్నారు. కాగా మృతుల కుటుంబాలకు మరింత పరిహారం ఇవ్వాలని డిమాండ్ మిగతా 2లో..

రిషి సునాక్ ఓటమి

- బ్రిటన్ ఎన్నికల్లో లేబర్ పార్టీ అద్భుత విజయం
- కన్జర్వేటివ్ పార్టీకి ఘోర పరాజయం
- ఓడిపోయిన ఇద్దరు ప్రవాస భారతీయ అభ్యర్థులు
- స్టార్మర్‌కు ప్రధానమంత్రి మోదీ అభినందనలు 2లో

కాళేశ్వరంపై బహిరంగ విచారణ

సిద్ధమవుతోన్న పీసీ ఘోష్ కమిటీ • అఫిడవిట్ల పరిశీలన తర్వాత చర్యలు

హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ శుక్రవారం మరోసారి రాష్ట్రానికి వచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన నీటిపారుదల శాఖ ఇంజనీర్లను కమిషన్ ఇప్పటికే విచారించింది. నిర్మాణ సంస్థల ప్రతినిధులను కూడా విచారించారు. అందరినీ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. అఫిడవిట్ల దాఖలుకు గడువు కూడా ఇప్పటికే ముగిసింది. వచ్చిన అఫిడ వి ట్లు అన్నింటినీ పూర్తి స్థాయిలో విశ్లేషించిన తర్వాత తదుపరి ప్రక్రియ చేపట్టనున్నారు. వాటిలోని సమాచారం, వివరాల మిగతా 2లో..

నీట్‌ను రద్దుచేయలేం

సుప్రీంలో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్రం

న్యూఢిల్లీ(జనంసాక్షి): నీట్ యూజీ పరీక్షను రద్దు చేయలేమని కేంద్రం స్పష్టం చేసింది. నీట్ పరీక్ష రద్దును వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. పరీక్ష గోప్యతకు భంగం కలిగినట్లు సరైన ఆధారాలు లేనందున మొత్తం పరీక్షను రద్దు చేయడం సహేతుకం కాదని పేర్కొంది. పారదర్శకంగా పోటీ పరీక్షల నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు కేంద్రం న్యాయస్థానానికి మిగతా 2లో..

రెండు విడతల్లో నీట్ పీజీ

- ఆగస్టు 11న పరీక్ష నిర్వహణ
- షెడ్యూల్ విడుదల చేసిన అధికారులు 2లో

టీచర్ల బదిలీలు, పదోన్నతుల్లో **జోక్యం చేసుకోలేం**

విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యం : హైకోర్టు 2లో

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
06.07.2024

చేతినిండా గోరింటాకు పెట్టుకుంటే
కష్టాలు దూరం

ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్(జనంసాక్షి): చేతినిండా గోరింటాకు పెట్టుకునే మహిళలకు కష్టాలుండవని పురాణా లు చెపుతున్నాయి అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఇంటర్నేనల్ వైశ్య ఫెడరేషన్ మహిళ విభాగం ఆధ్వర్యంలో నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ నివాసంలో గోరింటాకు సెలబ్రేషన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గోరింటాకుకు సీతమ్మ తల్లి వల్లే ఇంత గొప్పతనం లభించిందని పురాణాలు చెప్తున్నాయి. అందుకే ఇప్పటివరకు ఉత్తరాదిన వివాహానికి ముందు మెహందీ ఫంక్షన్ అట్టహాసంగా జరుగుతోంది. ఇందుకు కారణం శ్రీ మహాలక్ష్మి ఆశీస్సులు వధూవరులకు.. వివాహంలో పాల్గొనే బంధువులైన మహిళలకు లభిస్తుందని విశ్వాసం. అందుకే శుక్రవారం పూట గోరింటాకును మహాలక్ష్మీదేవినిధ్యానించి చేతులు పండేంతగా పెట్టుకుంటే.. మహిళలకు ఎలాంటి కష్టాలుండవని.. మహాలక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని పండితులు చెప్తున్నారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ ప్రధాన మహిళ ఉప్పల స్వప్న రాష్ట్ర అధ్యక్షురాలు చంద భాగ్య లక్ష్మి ప్రధాన కార్యదర్శి మంజుల రాజు, కోశాధికారి జగతి చీఫ్ అడ్వైజరీ మనిమాల నాయకులు కోడి పాక నారాయణ, పాబ్బ శేఖర్ ,పాండు గుప్త, భువనగిరి శ్రీనివాస్, చింతల రజినీకాంత్, బిజ్జల నవీన్ ,ముత్యల సత్తయ్య, స్టేట్ అడ్వైజరీ మరియు మహిళ నాయకులు నాయకులు పాల్గొన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో విషాదం..

అందులోకి దిగాడు. జైస్వాల్ ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు బావిలోకి చూశారు. అయితే అతను స్పృహ తప్పి పడినట్లు కనిపించడంతో సమీపంలో ఉన్న పటేల్ కుటుంబానికి చెప్పారు. బావిలో స్పృహ తప్పి పడిన జైస్వాల్‌ను కాపాడేందుకు పటేల్ కుటుంబంలో మరో ముగ్గురు బావిలోకి దిగారు. కొంత సమయం తర్వాత ఈ ముగ్గురిని కూడా ఎంత పిలిచినా పలకకపోవడంతో ఇద్దరి కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే రక్షించే ప్రయత్నంలో చంద్ర కూడా స్పృహ తప్పి పడిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బిలాస్‌పూర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజీవ్ శుక్లా తెలిపిన వివరాల ప్రకారం.. బావిలోపల విషవాయువు ఉందని, ఆ గాలి పీల్చడంతో ఊపిరిఆడక ఐదుగురు మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించాడు. వెంటనే ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం సభ్యులు ఆ బావి నుంచి ఐదుగురు మృతదేహాలను బయటకు తీశారు. మృతులు రామచంద్ర జైస్వాల్, రమేష్ పటేల్, రాజేంద్ర పటేల్, జితేంద్ర పటేల్, టికేశ్వర్ చంద్రగా గుర్తించారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

నేడు ఆంధ్రా, తెలంగాణ సీఎంల భేటి

సమావేశం కానున్నారు. కాగా, విభజనకు సంబంధించి అపరిష్కృత అంశాలపై ముఖ్యమంత్రులు భేటీ కావడం ఇదే తొలిసారి కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరువురి నేతల మధ్య ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో ఉన్న సంస్థల విభజన సహా, ఇతర అంశాలు సైతం చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం ఇరు రాష్ట్రాల అధికారులు చర్చల ప్రాతిపదికకు సంబంధించిన నివేదికలను సిద్ధం చేశారు. ప్రధానంగా విద్యుత్ సంస్థలకు సంబంధించి బకాయిలపైనే సమస్య అపరిష్కృతంగా ఉంది. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.24 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం చెబుతుండగా.. తెలంగాణనే తమకు రూ.7 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఏపీ వాదిస్తోంది. కాగా, ఇరు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు కొలువుదీరిన క్రమంలో విభజన అంశాలు సహా ఇతర అపరిష్కృత సమస్యలపైనా చర్చకు ముందడుగు పడింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన చొరవతో ఈ ఏడాది మార్చిలో ఏపీ భవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైంది. ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీకి సంబంధించిన సమస్య సైతం పరిష్కార మయ్యాయి. విభజన వివాదాలపై ఇప్పటివరకూ ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య దాదాపు 30 సమావేశాలు జరిగాయి. అయితే, షెడ్యూల్ 9లో ఉన్న మొత్తం 91 సంస్థల ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోంశాఖ షీలాబేడీ కమిటీ వేసింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు లేవు. ఇక మిగిలిన 23 సంస్థల పంపిణీపై ఏకాభిప్రాయం కుదరలేదు. అటు, 10వ షెడ్యూల్‌లోని 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్శిటీ, అంబేడ్కర్ యూనివర్శిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలున్నాయి. ఈ అన్ని అంశాలపై శనివారం ముఖ్యమంత్రుల భేటీలో ఓ పరిష్కారం దొరకవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే, కృష్ణా జలాల పంపిణీ, కోర్టుల్లో ఉన్న పిటిషన్లు వెనక్కు తీసుకోవడం సహా.. భద్రాచలం మండలంలోని 5 గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వడం, తెలుగు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల విభజన, ఉమ్మడి సంస్థల ఆస్తులు, అప్పుల పంపిణీలో నెలకొన్న ప్రతిష్టంభన ఇలాంటి అనేక విషయాలు ఓ కొలిక్కి వస్తాయని ఇరు రాష్ట్రాల నేతలు, అధికారులు భావిస్తున్నారు. అటు, చంద్రబాబుకు ఘన స్వాగతం పలికేందుకు టీటీడీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో భారీగా ప్లెక్సీలు ఏర్పాటు చేశారు.ఇప్పటికే ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. మరోవైపు.. హస్తిన పర్యటన ముగించి.. హైదరాబాద్‌లో అడుగుపెట్టనున్నారు ఏపీ సీఎం చంద్రబాబు.. ఇక, నేడు ప్రజా భవన్ వేదికగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు సమావేశం కాబోతున్నారు.. ఈ నెల ఆరో తేదీన భేటీ అవుదామనే ప్రతిపాదనను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముందుంచారు ఏపీ సీఎం.. దానికి అంగీకరించారు తెలంగాణ ముఖ్యమంత్రి.. అయితే, ఈ భేటీలో ఏ అంశాలపై చర్చ సాగనుంది అనేది ఆసక్తికరంగా మారింది.. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన బకాయిలు ఏమున్నాయనే కోణంలో ఏపీ ప్రభుత్వం సమాచారాన్ని సేకరిస్తున్నట్టు తెలుస్తోంది.. షెడ్యూల్ 9,10 పరిధిలోని సంస్థల విభజన.. ఆస్తుల పంపకాల వంటివి ఇంకా తేలాల్సి ఉంది. ఆర్టీసీ ఆస్తుల విభజన జరగకపోవడం కీలకమైన వ్యవహరంగా ఉంది. అలాగే ట్రాన్సుకో, ఉన్నత విద్యా మండలి, పట్టాణభివృద్ధి శాఖ పరిధిలోని ఏపీ హౌసింగ్ బోర్డు నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల మేర పెండింగ్ బకాయిలు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఏపీకి రావాల్సి ఉంది. ఈ అంశాలపై ప్రధానంగా ఫోకస్ పెట్టనున్నట్టు సమాచారం.. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న క్రమంలో తెలంగాణ నుంచి రావాల్సిన నిధుల్లో కొంత మొత్తం వచ్చినా.. ఏపీకి కాస్తో కూస్తో ఆర్థిక ఊరట ఉంటుందనేది ప్రభుత్వ పెద్దల భావనగా ఉందట దీంతో పాటు.. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి వివాదాలు.. నదీ జలాల వాటాల గొడవలు.. డిస్కంలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల గొడవ వంటివి కూడా సీఎంల భేటీలో ప్రస్తావనకు తెచ్చేలా ఏపీ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఇప్పటికీ కొంత మంది అధికారులు అక్కడి వారు ఇక్కడ.. ఇక్కడి వారు అక్కడ అనే రీతిలో పని చేస్తున్నారు. ఏపీకి అలాట్ చేసిన వారు కూడా తెలంగాణలో పని చేస్తున్న పరిస్థితి.

త్వరలోనే జాబ్ క్యాలెండర్

చర్చించి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్య మంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలు, వివిధ బోర్డులు నిర్వహించే పరీక్షలతో ఆటంకాలు ఏర్పడకుండా నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగేలా క్యాలెండర్ రూపొందిస్తామన్నారు. ఇంత కీలకంగా తమ ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో కసరత్తు చేస్తుంటే కొందరు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. కొందరు చేసే కుట్రలతో నోటిఫికేషన్లలోని నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగాలు భర్తీ చేసే ప్రక్రియ నిలిచిపోయి, నిరుద్యోగులు మరింత నష్టపోతారని సీఎం స్పష్టం చేశారు. నిరుద్యోగుల ఆందోళనల దృష్ట్యా శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి తన నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి, పవన్ మల్లాది, ప్రొఫెసర్ రియాజ్, టీచర్ల జేఏసీ హర్షవర్ధన్‌రెడ్డి, ఓయూ విద్యార్థి నాయకులు చనగాని దయాకర్, మానవ తారాయ్, బాల లక్ష్మి, చారకొండ వెంకటేష్, కాల్వ సుజాత తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమా వేశంలో నిరుద్యోగులకు సంబంధించిన డిమాండ్లు, జరుగుతున్న ఆందోళనలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడారు. నిరుద్యోగులు లేవనెత్తిన డిమాండ్లను పరిష్కరించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై చర్చించారు. గ్రూప్ 1 పరీక్షకు ఒక్కో పోస్టుకు 1: 50 నిష్పత్తి చొప్పున కాకుండా 1: 100 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేయాలనే డిమాండ్ పై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత ప్రభుత్వం 2022లో వేసిన గ్రూప్ 1 పరీక్ష పేపర్ల లీకేజీ, తప్పుడు నిర్ణయాల కారణంగా రెండు సార్లు వాయిదా పడిందని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో ఉన్న ఈ పిటిషన్ వెనక్కి తీసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి అదనంగా మరిన్ని పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసిందని చెప్పారు. పన్నెండేండ్ల తర్వాత చేపట్టిన గ్రూప్ 1 పరీక్షకు నాలుగు లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.. ఇటీవలే ప్రిలిమినరీ పరీక్షను టీజీపీఎస్‌సీ పకడ్బందీగా నిర్వహించిందని చెప్పారు. నోటిఫికేషన్ ప్రకారం ప్రిలిమ్స్ లో మెరిట్ ఆధారంగా ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున మెయిన్స్ కు ఎంపిక జరుగుతుందని వివరించారు. ఇప్పుడు 100 మందిని ఎంపిక చేసేలా నిబంధనలను సవరిస్తే కోర్టులు జోక్యం చేసుకునే ప్రమాదముందని, అదే జరిగితే మొత్తం నోటిఫికేషన్ మళ్లీ నిలిచిపోతుందని అధికారులు వివరించారు. నోటిఫికేషన్‌లో ఉన్న నిబంధనలను మార్చితే న్యాయపరంగా చెల్లుబాటు కాదని సీఎంకు వివరించారు. చెల్లుబాటు కాదని సీఎంకు వివరించారు. గ్రూప్ 1 పరీక్ష రెండోసారి రద్దయి నప్పుడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి నోటిఫికేషన్‌లో ఉన్న బయో మెట్రిక్ పద్ధతిని ఎందుకు పాటించ లేదనే ఏకైక కార ణంతో రాష్ట్ర హైకోర్టు పరీక్షను రద్దు చేసిందని గుర్తు చేశారు. 1999లో యూపీఎస్‌సీ వర్సెస్ గౌరవ్ ద్వివేది కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉదాహరించారు.

ఫార్మా ఎగుమతులకు
కేంద్రంగా హైదరాబాద్

ఫార్మా కాంగ్రెస్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు అంశాలు మాట్లాడారు. దేశంలో 35 శాతం ఫార్మా ఉత్పత్తులు తెలంగాణ నుంచే ఉన్నాయని అది రాష్ట్రానికి గర్వకారణమని భట్టి అన్నారు. ప్రతి ఏటా 50వేల కోట్ల విలువైన మెడిసిన్ ఎగుమతి చేస్తున్నాం అన్నారు. కోవిడ్ వంటి మహమ్మారి సమయంలో అసమానమైన చురుకుదనం ప్రదర్శించి, అవిశ్రాంతంగా శ్రమించారని ఫార్మసిస్టుల సేవలను ఆయన కొనియాడారు. ఫార్మా పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుంది అన్నారు. హైదరాబాద్ బిర్యానీకి ప్రసిద్ధి, ఇప్పుడు బిర్యానీతోపాటు బయో ఫార్మా ఉత్పత్తులకు ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. అందరికీ ఆరోగ్యం అందుబాటులో తీసుకొస్తే దృఢమైన ప్రపంచాన్ని నిర్మించగలమన్నారు. బౌల్ అఫ్ ఫార్మ గా హైదరాబాద్ స్థిరపడిందన్నారు. సుగంధ ద్రవ్యాలను సరఫరా చేసే స్థాయి నుంచి మానవ జీవితాలను కాపాడే మందుల సరఫరా దశకు తెలంగాణ రాష్ట్రం చేరుకుందన్నారు. ఫార్మా రంగంలో అనేక ఆవిష్కరణలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది అన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దేశ, విదేశాలకు ఇక్కడి నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పెట్టుబడిదారులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఏఐను అందిపుచ్చుకోవడానికి తగిన విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు.వైఎస్ఆర్ హయాంలో ఓఆర్ఆర్ నిర్మించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దాంతో హైదరాబాద్‌కు ఎన్నో ఐటీ పరిశ్రమలు వచ్చాయన్నారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం కూడా చేపట్టాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు..

కవిత మళ్లీ నిరాశే..

జైలులో ఉన్నారు. కాగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవి ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తీహార్ జైలులో ప్రశ్నించిన అనంతరం సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు కవిత అరెస్ట్‌ను అధికారికంగా సీబీఐ ప్రకటించి, కోర్టుకు కూడా సమాచారం ఇచ్చింది. దీంతో ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే కవిత మరోసారి అరెస్టయినట్టయింది. అటు ఈడీ.. ఇటు సీబీఐ అరెస్ట్ నేపథ్యంలో కవిత చాలా కాలంగా జైలులోనే ఉన్నారు. బెయిల్ కోసం ఆమె చాలా ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఆమె దాఖలు చేసిన పిటిషన్లు తిరస్కరణకు గురవుతున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను ట్రయల్ కోర్టు పొడిగించింది. ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు జులై 18 వరకు పొడిగించింది. సిబిఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ శుక్రవారంతో ముగిసింది. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను కోర్టులో హాజరుపరిచారు. మద్యం పాలసీ కేసులో కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఈ కేసులో కవితను సిబిఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసింది. అంతకుముందే, ఈడి ఆమెను అరెస్ట్ చేసింది. తీహార్ జైల్లో ఉన్న కవితను ప్రశ్నించిన సిబిఐ, ఆ తర్వాత అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈడితో పాటు సిబిఐ కేసులలో కవిత చాలాకాలంగా జైల్లో ఉన్నారు. ఆమె బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ కోర్టులో తిరస్కరణ ఎదురవుతోంది.కాగా కవితకు బెయిల్ దక్కకపోవడంపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర నిరాశకు గరవుతున్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో క్రియాశీలక నాయకురాలైన కవిత జైలులో ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇక కీలక నేతల జంపింగ్‌లతో బీఆర్ఎస్ సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు ఇప్పటికే అధికార కాంగ్రెస్ గూటికి చేరారు. మరో ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదాపు ఖాయమైనట్టు తెలుస్తోంది.

నిర్వాహకుల
తప్పిదమే..

చేశారు. ఇది బాధాకరమైన సంఘటన. చాలా మంది మరణించారు. నేను ఈ విషయాన్ని రాజకీయ కోణం నుండి చెప్పదలచుకోలేదు, కానీ పరిపాలనలో లోపాలు ఉన్నాయి, ముఖ్యమైన విషయం ఏమిటంటే? వారు పేదవారు కాబట్టి గరిష్ట పరిహారం ఇవ్వాలి. నష్టపరిహారం విషయంలో జాప్యం జరిగితే ఎవరికీ ప్రయోజనం ఉండదని యూపి సీఎం యోగి ఆదిత్యనాథ్‌ని కోరుతున్నాను వారు షాక్‌లో ఉన్నారు, నేను వారి పరిస్థితిని అర్థం చేసుకోవాలనుకున్నానని రాహుల్ గాంధీ సమావేశం అనంతరం తెలిపారు.

హాథ్రస్ ఘటనకు నిర్వాహకులదే తప్పు

తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం తన విచారణను వేగవంతం చేసింది. ఇప్పటివరకు 90 మంది వాంగ్మూలాలను నమోదు చేసినట్లు సిట్‌కు నేతృత్వం వహిస్తున్న ఏడీజీ అనుపమ్ కురుక్షేత్ర తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులదే తప్పిదమని ఇప్పటివరకు సేకరించిన ఆధారాలు సూచిస్తున్నాయని పీటీఐ వార్తాసంస్థకు వెల్లడించారు. తొక్కిసలాట ఘటనపై రూపొందించిన ప్రాథమిక నివేదికను సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు ఇప్పటికే సమర్పించాం. హాథ్రస్ డీఎం ఆశీష్ కుమార్, ఎస్పీ నిపుణ్ అగర్వాల్, ఇతర అధికారుల స్టేట్‌మెంట్‌లను ఇందులో పొందుపర్చాం. కేసులో పూర్తిస్థాయి దర్యా ప్తును ముమ్మరం చేశాం. ఇప్పటి వరకు సేకరించిన సాక్ష్యాధారాలు.. నిర్వాహకుల అపరాధాన్ని సూచి స్తున్నాయని ఏడీజీ తెలిపారు. భోలే బాబా ఆచూకీ లభించాల్సి ఉంది. కేసులో ఆయన్ని నిందితుడిగా చేర్చలేదని అలీగఢ్ ఐజీ శాలభ్ మాథుర్ గురువారం తెలిపారు. ఎఫ్ఐఆర్‌లోని వివరాల ప్రకారం.. హాథ్రస్ జిల్లా సికంద్రరావ్ ప్రాంతం ఫుల్‌రయీ, ముగల్‌గఢీ గ్రామాల మధ్యలోని రహదారిని అనుకొని ఉన్న ఓ ఖాళీ ప్రదేశంలో తాత్కాలిక షెడ్లు వేసి సత్సంగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 80 వేల మంది భక్తులు హాజరవుతారని నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకున్నారు. అయితే 2.5 లక్షలకు పైగా ప్రజలు వచ్చినట్లు తేలింది. ఊపిరాడని కారణంగానే మరణాలు సంభవించాయని శవపరీక్షల్లో తేలింది

రిషి సునాక్ ఓటమి

లండన్(జనంసాక్షి): బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని రిషి సునాక్ ఓటమి పాలయ్యారు. గత 14 ఏళ్లుగా ఎదురులేని కన్జర్వేటివ్ పార్టీకి ఈసారి ఎదురుదెబ్బ తగిలింది. ఈ నెల 4న ఎన్నికలు ముగియగా శుక్రవారం ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించింది. ఆ పార్టీ తరఫున కీర్ స్టార్మర్ ప్రధాని అభ్యర్థిగా ఉన్నారు. ఈ పార్టీ మెజార్టీ మార్క్ దాటి 360కి పైగా స్థానాలను కైవసం చేసుకోగా.. ప్రధాని రిషి సునాక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ 80 సీట్లకు పైగా విజయం సాధించింది. అధికారం చేజిక్కించుకోవాలంటే 326 స్థానాల్లో గెలుపొందాలి. ఈ రెండు ప్రధాన పార్టీలతో పాటు లిబరల్ డెమోక్రాట్లు, గ్రీన్ పార్టీ, స్కాటిష్ నేషనల్ పార్టీ, ఎస్‌డీఎల్‌పీ, డెమోక్రాటిక్ యూనియనిస్ట్ పార్టీ, షిన్ ఫీన్, ప్లయిడ్ కమ్రి, వర్కర్స్ పార్టీ, యాంటీ ఇమ్మిగ్రేషన్ రిఫార్మ్ పార్టీతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో నిలిచారు. కాగా, ఈ ఎన్నికల్లో భారత సంతతి అభ్యర్థులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఇద్దరు తెలుగు వ్యక్తులు ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అంతర్జాతీయ వక్త, రచయితగా పేరొందిన ఉదయ్ నాగరాజు లేబర్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఆయన నార్త్ బెడ్‌ఫోర్డ్÷ర్ స్థానం నుంచి పోటీ చేయగా.. ఊహించని ఫలితం ఎదురైంది.నాగరాజు భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు బంధువు. అలాగే, మరో తెలుగు సంతతి వ్యక్తి చంద్ర కన్నెగంటి సైతం కన్జర్వేటివ్ పార్టీ తరఫున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈయన స్టోక్ ఆన్ ట్రెంట్ సెంట్రల్ స్థానం నుంచి బరిలో నిలిచారు. ఇక్కడ లేబర్ పార్టీకి చెందిన గారెత్ స్నెల్ విజయం సాధించగా.. చంద్ర 6,221 ఓట్లతో మూడో స్థానానికే పరిమితమయ్యారు. చంద్ర నిజామాబాద్ జిల్లా కోటగిరికి చెందినవారు. చదువు పూర్తయిన తర్వాత లండన్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. జనరల్ ప్రాక్టిషనర్‌గా సేవలందిస్తూనే రాజకీయాల వైపు అడుగులు వేశారు. స్టోక్ ఆన్ ట్రెంట్ నగరంలో రెండుసార్లు కౌన్సిలర్‌గా, ఒకసారి మేయర్‌గా పనిచేశారు. ఈసారి ఎన్నికల్లో మాత్రం ఓటమి పాలయ్యారు. మరోవైపు, యూకే ఎన్నికల్లో ఓడిపోయిన

రిషి సునాక్ ప్రధాని పదవికి రాజీనామా చేశారు. బంకింగ్‌హామ్ ప్యాలెస్‌లోని కింగ్ ఛార్లెస్‌ను కలిసి తన రాజీనామాని సమర్పించారు. ప్రజల ఆగ్రహాన్ని అర్థం చేసుకున్నానని.. ఎన్నికల్లో పార్టీ ఓటమికి పూర్తిగా తానే బాధ్యత వహిస్తానని స్పష్టం చేశారు. దేశం కోసం తాను ఏమి చేయగలనో అన్నీ చేశానని.. ప్రజాతీర్పుని గౌరవించాల్సిన అవసర ముందని అన్నారు.

బ్రిటన్ ఎన్నికల్లో లేబర్ పార్టీ అద్భుత విజయం

బ్రిటన్ ఎన్నికల్లో లేబర్ పార్టీ అద్భుత విజయం సాధించింది. 14 సంవత్సరాల కన్జర్వేటివ్ పార్టీ పాలన ముగిసింది. లేబర్ పార్టీ విజయంలో ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్ కీలక పాత్ర పోషించారు. 650 సీట్లు ఉన్న పార్లమెంట్‌లో లేబర్ పార్టీ ఇప్పటివరకు 412 స్థానాలను గెలుచుకుంది. రెండు శతాబ్దాల చరిత్రలో కన్సర్వేటీవ్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసింది. లేబర్ పార్టీ విజయంపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. బ్రిటన్ ఎన్నికల్లో అద్భుతమైన విజయం సాధించిన లేబర్ పార్టీ ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. అలాగే కన్జర్వేటీవ్ పార్టీ ఓటమికి సంబంధించి బ్రిటన్ మాజీ పీఎం రిషి సునాక్ నాయకత్వాన్ని కొనియాడారు. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారనిపేర్కొన్నారు.

టీచర్ల బదిలీలు, పదోన్నతుల్లో
జోక్యం చేసుకోలేం

హైదరాబాద్(జనంసాక్షి):టీచర్ల బదిలీలు, పదోన్నతుల వివాదాల్లో స్టూడెంట్స్ ప్రయోజనాలే ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బదిలీల్లో భాగంగా ఇతర జిల్లాల నుంచి టీచర్లను రంగారెడ్డికి బదిలీ చేయడం రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధమని, ఈ జిల్లాలో పనిచేసే తాము నష్టపోతున్నామంటూ రంగారెడ్డికి చెందిన 40 మందికిపైగా ఉపాధ్యాయులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల వివాదాల్లో విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యమని తెలంగాణ హైకోర్టు తేల్చి చెప్పింది. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఇందులో వారి ప్రయోజనాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోరాదంది. పదోన్నతులు, బదిలీలు విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఉంటాయని, మధ్యలో చేపట్టినట్లయితే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొంది. విద్యాసంవత్సరం ప్రారంభంలో ఉన్నందున ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు, పదోన్నతుల్లో జోక్యం చేసుకోలేమంటూ తేల్చి చెప్పింది.బదిలీలో భాగంగా ఇతర జిల్లాల నుంచి ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను రంగారెడ్డికి బదిలీ చేయడం రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధమని, దీనివల్ల ఈ జిల్లాలో పనిచేసే తాము నష్టపోతున్నామంటూ రంగారెడ్డికి చెందిన సుమారు 40 మందికిపైగా ఉపాధ్యాయులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి మొదట బదిలీలు, పదోన్నతులను నిలి

ప్రజల తరపున పోరాడటం

నేను చేసిన తప్పా?

- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన

హైదరాబాద్, జూలై 5 (జనంసాక్షి) : అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘనలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు తమ తమ నియోజకవర్గాల్లో తమ అధికారిక పనుల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. వారు స్పీకర్ గడ్డం ప్రసాద్ ముందు బాధ్యులైన అధికారులపై ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేయాలని ప్రయత్నించారు. కాని వారి ఫోన్ కాల్‌లకు వారు స్పందించిన తర్వాత వారు తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ స్పీకర్ ను కలవడానికి అసెంబ్లీకి వచ్చామని, స్పీకరు అపాయింట్ మెంట్ తీసుకునే వచ్చామని తెలిపారు. ఎందుకనో స్పీకరు మాకు టైం యిచ్చి అందుబాటులోకి రాలేదని, మా నియోజక వర్గాల్లో ప్రోటో కాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి. కాంగ్రెస్ నేతల పెత్తనం నడుస్తోందని, ప్రొటో కాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారుల పై ప్రివిలేజి మోషన్ ఇవ్వడానికి స్పీకర్ ను కలవాలనుకున్నామన్నారు. స్పీకర్ మళ్ళీ ఎపుడు టైమ్ ఇస్తే అపుడు కలిసి ప్రివిలేజి మోషన్ ఇస్తామన్నారు. అంనతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. స్పీకర్ మాకు ఉదయం 11 గంటలకు టైం ఇచ్చారని, ఒంటి గంట దాకా స్పీకర్ కోసం ఎదురు చూశామన్నారు పాడి కౌశిక్ రెడ్డి. ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పీకర్ అందుబాటు లోకి రాలేదని, కరీంనగర్ జిల్లాల్లో అధికారులు యథేచ్ఛగా ప్రోటో కాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని, నేను విద్యా శాఖ పై రివ్యూ మీటింగ్ పెడితే నా పై క్రిమినల్ కేసు పెట్టారన్నారు. కరీంనగర్ డీఈవో, జడ్పీసీఈవోపై ప్రివిలేజి మోషన్ ఇవ్వడానికి స్పీకర్ ను కలవాలని అనుకున్నానని, డీఈవో ను సస్పెండ్ చేయించే దాకా నిద్రపోను అని కౌశిక్ రెడ్డి తెలిపారు. జడ్పీసీఈవో పై చర్యలు తీసుకునే దాకా నిద్రపోనని, ప్రజల తరపున పోరాడటం నేను చేసిన తప్పా అని యనా అన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘి స్తున్నారని, చట్టం ముందు అందరూ సమానమే అన్నారు కౌశిక్ రెడ్డి. కోర్టు మొట్టి కాయలు వేసినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదు.. అధికారుల తీరు వల్ల కల్యాణ లక్ష్మి చెక్కులు బౌన్స్ అవుతున్నాయి.. సీఎం రేవంత్ రెడ్డి ప్రోటో కాల్ ఉల్లంఘనలపై స్పందించాలి. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఎక్కడ పోయాయి.. నా మీద కేసులు పెడితే భయపడే వాడిని కాదు.. నేను జైలుకు పోవడానికి కూడా సిద్ధమే.. సీఎం కాన్వాయ్ కు కూడా అడ్డం పడతా.. కచ్చితంగా ప్రివిలెజి మోషన్ ప్రవేశ పెడతా.. అని కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే డాక్టర్ కె .సంజయ్ మాట్లాడుతూ.. విప్ ఆది శ్రీనివాస్ సీఎం కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నానన్నారు. .కేసీఆర్ ను తిడితే గొప్ప నాయకుడు కాలేవు ఆది శ్రీనివాస్ అని ఆయన అన్నారు. అధికారం ఉందని విర్ర వీగొద్దని, కేసీఆర్ ఉద్యమం చేసినపుడు ఆది శ్రీనివాస్ ఎక్కడున్నారన్నారు. కేసీఆర్ ను తిట్టి రేవంత్ మెప్పు పొందలేరని, వరద కాలువ సమస్యలు ఉన్నాయి..వాటి గురించి ముందు పట్టించుకోండన్నారు.

డబుల్ సిక్సర్ కొట్టాం..

- మరో సిక్సర్ రేవంత్ కొడతారు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, జూలై5 (జనంసాక్షి) : ఇప్పటికే డబుల్ సిక్సర్ కొట్టామని.. మరో సిక్సర్ సీఎం రేవంత్ రెడ్డి కొడతారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం అన్నారు. గత రాత్రి ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్న నేపథ్యంలో ఆది శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం హాస్యాస్పదం అని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. అసలు తెలంగాణలో ఫిరాయింపులను మొదలుపెట్టింది ఎవరో అందరికీ తెలుసని అన్నారు. మీరు ఫిరాయింపులను ప్రోత్సాహించినప్పుడు మీ సోయి ఎటుపోయిందని బీఆర్ఎస్ నేతలపై ఫైర్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన ఫామ్ హౌజ్‌కే పరిమితమైన కేసీఆర్.. ఇప్పుడు కహానీలు చెప్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఉండలేకనే ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని.. గత రాత్రి ఆరుగురు ఎమ్మెల్సీలు హస్తం గూటికి చేరుకున్నారని.. డబుల్ సిక్సర్ కొట్టామని అన్నారు. మరో సిక్సర్ సీఎం రేవంత్ రెడ్డి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేసీఆర్ మీద నమ్మకం లేకనే ఆ పార్టీ నేతలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు ఆది శ్రీనివాస్.రైతు రుణమాఫీపై బీరాలు పలికిన హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేయడానికి రెడీగా ఉండాలన్నారాయన. ఏకకాలంలో రూ.31 కోట్లతో రుణమాఫీ చేస్తామని.. ఆ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. అసలు హరీష్ రావుని మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీయే అని గుర్తు చేశారు.

నగరంలో పలుచోట్ల వర్షం

- ట్రాఫిక్‌కు అంతరాయం

హైదరాబాద్, జూలై5 (జనంసాక్షి) : నగరంలోని పలు చోట్ల శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. చాదర్‌ఘాట్, మలక్‌పేట్, సైదాబాద్, చంపాపేట్, కర్మన్‌ఘాట్, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, చైతన్యపురి, కొత్తపేట తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనచోదకులు ఇబ్బంది పడ్డారు. పలుచోట్ల ట్రాఫిక్ స్తంభించింది. వర్షసూచన దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే బయటకు వెళ్లాలని అధికారులు సూచించారు. రానున్న 3 రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. శుక్రవారం, శనివారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని వెల్లడించింది. ఈ మేరకు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్టు వివరించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం కురిసింది.

ఇంకా ప్రజలను మభ్యపెడతారా?

- ఓటమిపై ఆత్మ విమర్శ చేసుకోండి
- కేసీఆర్‌కు టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ చురక

హైదరాబాద్, జూలై 5(జనంసాక్షి) : తెలంగాణలోనే దిక్కులేదు .. ఇక మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ పార్టీని నడిపిస్తా అని గంభీర్యాలు పలికిన కేసీఆర్ బోల్తాపడ్డాడని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఓటమి పట్ల మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ వ్యాఖ్యానించడం పట్ల మధుయాష్కి గౌడ్ స్పందించారు. పదేళ్లపాటు అహంకారంతో ప్రజలను పట్టించుకోకుండా, సామాన్యుల సమస్యలు వినకుండా పరిపాలన చేసిన కెసిఆర్... ప్రజలు బాధపడుతున్నారంటూ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. దిగజారుడు మాటలు ఆయన మానసిక స్థితిని తెలియజేస్తున్నాయన్నారు. ఓటమి బాధ నుంచి బయటపడని కెసిఆర్.. తన పరిపాలనలో ఎక్కడ తప్పు చేశానన్న విషయంపై ఆత్మ విమర్శ చేసుకోవటం లేదన్నారు.తన మాయమాటలతో ప్రజలను ఇంకా మభ్య పెట్టాలని చూస్తున్నాడని విమర్శించారు.

కలెక్టరెట్ ఎదుట సిపిఐ, ఏఐటీయూసీ ధర్నా!

(మంచిర్యాల / జనంసాక్షి)

సింగరేణి కి కేంద్రం వేలంలో పాల్గొన కుండానే బొగ్గు బ్లాక్లను కేటాయించాలని ఏఐటీయూసీ, సిపిఐ లు డిమాండ్ చేస్తున్నాయి. సింగరేణి విస్తరించి ఉన్న ఆరు జిల్లాల కలెక్టరెట్ ల వద్ద వీరు శుక్రవారం ధర్నా చేపట్టి, కలెక్టర్ లకు మెమోరాండం లు ఇచ్చారు.మంచిర్యాల, కొత్తగూడెం,తదితర జిల్లా కలెక్టర్ ఆఫీస్ల ముందు సిపిఐ. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు బొగ్గు బ్లాకులు కార్పొరేట్ లకు కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టడాన్ని నిరసిస్తున్నామని, సిపిఐ శాసనసభా పక్ష నేత కూనంనేని సాంబశివరావ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తదితరులు పేర్కొన్నారు. ధర్నాలలో పాల్గొన్న వేలాది మంది కార్మిక వర్గం పార్టీ, ట్రేడ్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారని వారు పేర్కొన్నారు. తమ పోరాటం కొనసాగుతుందని, వారు తెలిపారు.

సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కరీంనగర్‌లో నిరసనలు

కరీంనగర్, జూలై5 (జనంసాక్షి) : సింగరేణి బొగ్గు క్షేత్రాల వేలానికి నిరసనగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద వామపక్షాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి . సిపిఐ, సిపిఐ (ఎం), సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యకర్తలు నిరసనలో పాల్గొని సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెద్దపల్లిలో శుక్రవారం తెల్లవారుజామున సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యకర్తలను రామగుండం , ఎస్టీపీసీ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు . కరీంనగర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. బొగ్గు బ్లాకులను వేలం వేసి సింగరేణిని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుబట్టారు. ఎస్‌సిసిఎల్‌ను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోడీ గోదావరిఖని పర్యటనలో స్పష్టం చేశారు. అయితే, ఆయన ఇచ్చిన మాటకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. సింగరేణిలో రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికులు సహా దాదాపు 1.25 లక్షల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని, సింగరేణి తెలంగాణకు జీవనాడి అని, సంస్థను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను సీపీఐ నేతలు నొక్కి చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు తెలంగాణ బిడ్డ (తెలంగాణ బిడ్డ) అని చెప్పుకుంటున్న కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు.

నిరుద్యోగుల అక్రమ అరెస్టులు, నిర్బంధాన్ని ఖండించండి

- నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

హైదరాబాద్, జూలై 5 (జనంసాక్షి) : గ్రూప్ 2, గ్రూప్ 3, డీఎస్సీ పోస్టులు పెంచి, తేదీని పొడగించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్) శాంతియుత ముట్టడికి పిలుపునిచ్చిన నిరుద్యోగులపై ప్రభుత్వ ధమనకాండను ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (పిడిఎస్ఎఫ్) పీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల నాగరాజు, కుమార్ ఖండించారు. అధికారంలోకి వస్తే ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చి, ప్రజాసామిక వాతావరణాన్ని నెలకొల్పుతామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజ్య స్వభావాన్ని బయటపెట్టింది, నేడు నిరుద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరితే అక్రమంగా అరెస్టు చేసి, నిర్బంధించడాన్ని అప్రజాస్వామిక చర్యగా భావిస్తున్నామన్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని ఇచ్చిన హామీ ప్రకారం గ్రూప్-2 రెండు వేలు, గ్రూప్-3 మూడు వేలు, డీఎస్సీ ఇరవై ఐదు వేలకు పోస్టులను పెంచాలని, జీవో నెంబర్ 46 ను రద్దు చేయాలని, తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించి, అమలు చేయాలని, నిరుద్యోగ భృతి నాలుగు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వెలిచాల రాజేందర్ రావును కలిసిన 35 మంది యువ పారిశ్రామిక వేత్తలు

కరీంనగర్ బ్యూరో, జులై 05 (జనం సాక్షి) : సిరిసిల్లా వస్త్ర పరిశ్రమకు చెందిన 35 మంది యువ పారిశ్రామిక వేత్తలు శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు తో సమావేశమయ్యారు. వీరంతా సిరిసిల్లా వస్త్ర పరిశ్రమలకు చెందిన మూడంచల వ్యవస్థలో మొదటి అంచలో ఉన్న సేట్ల పిల్లలు, వీరంతా ఇంజనీరింగ్, డిగ్రీ పూర్తి చేసినటువంటి యువ పారిశ్రామిక వేత్తలు, యువకుల ఆలోచనకు అనుగుణంగా నవతరం దృక్పథంతో నవీన పద్ధతులో ముందుకు వెలదాం అన్న సంకల్పం కలవారని వీరిలో 10 మంది 10 రోజులు తమిళనాడులో వస్త్ర పరిశ్రమలకు ప్రసిద్ధి చెందినటువంటి తిర్పూర్, కోయంబత్తూర్, సేలం లాంటి పట్టణాలను సందర్శించి 10 రోజులు అక్కడే వస్త్ర పరిశ్రమ గురించి అవగాహన చేసుకొని సిరిసిల్లా రావడం జరిగినదని రావడంతోనే వెలిచాల రాజేందర్ రావు ఎలక్షన్ల తరుణంలో సిరిసిల్లా విజన్ డాక్యుమంటు తయారు చేసిన కారణంగా వారిని సంప్రదించి వారితో దీనికి రోడ్ మ్యాప్ ఎలా ఉండాలని వారిని మార్గదర్శకునిగా పెట్టుకొని ముందుకు వెళదామని నిర్ణయించుకొని శుక్రవారం రోజు వారితో సమావేశం అవడం జరిగినదన్నారు. నెల రోజుల సమయం పెట్టుకొని తిర్పూర్ దిశగా ఎలా తీసుకెళ్లాలి అనే కార్యచరణ గురించి చర్చించడం జరిగినది. వచ్చే వారం సిరిసిల్లలో మరోసారి సమావేశమై దీనికి ఒక రూపు ఇవ్వడం జరుగుతుందని 15రోజుల తర్వాత హైద్రాబాద్లో టెక్స్టైల్ ప్రిన్సిపల్సెక్రటరీ శైలజ రామయ్యర్ , టెక్స్టైల్ కమీషనర్ అలుగు వర్షిణి , సిరిసిల్ల ఇంచార్జి కె.కె. మహేందర్ రెడ్డి, సిరిసిల్లా డి.సి.సి. ప్రెసిడెంట్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్, టెక్స్టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లతో ఈ యువ పారిశ్రామిక వేత్తలు వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కలవడం జరుగుతుందన్నారు. ఆ తరువాత వారంలో ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ తీసుకొని ముఖ్యమంత్రి కి పైనల్ ఐడియాస్, ప్రపోజల్స్ హార్డ్ కాపి ద్వారా, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించడం జరుగుతుందని మిల్లుల ఆధునీకరణకు, ప్రింటింగ్, డైయింగ్ మిషనీరిల పరికరాలకు సరిపడా పెట్టుబడి ఎలా సేకరించడం దాని గురించి చర్చించి స్టేట్ గవర్నమెంటు పరంగా దీంట్లో ఏ విధంగా దోహదపడే అవకాశం ఉంది, బ్యాంకింగ్ సెక్టార్లో ఉన్న బ్యాంకులు ఏ రకంగా కొలెట్రాల్ లేకుండ లోన్ ఇవ్వడం వంటి విషయాల గురించి కూలంకుషంగా చర్చించి సిరిసిల్ల చేనేత అభివృద్ధి విజన్ డాక్యుమెంటు చేయడం జరుగుతుందన్నారు. వెలిచాల రాజేందర్ రావు ఈ యువ పారిశ్రామిక వేత్తలకు ధైర్యాన్ని ఇప్పించి ఈ యజ్ఞంలో విజయం అవుతాం, మీ వెన్నంటే ఉంటానని వాళ్లందరికి ధైర్యాన్ని ఇచ్చారు. గవర్నమెంటును, బ్యాంక్ సీనియర్ అధికారులను వాళ్లను ఈ విజన్ విజయం అవ్వడానికి దోహదపడేలా చేస్తామని చెప్పడం జరిగిందని దీంతోపాటే వెలిచాల రాజేందర్ రావు ఎన్నికల సమయంలో తయారు చేసిన సిరిసిల్ల వీవర్స్ విజన్ డాక్యుమెంటును కూడ ఎలా ముందుకు తీసుకువెళ్లాలి అనే విషయాన్ని సుదీర్ఘంగా చర్చించినారు. ఆ విజన్ డాక్యుమెంటులో ఉన్న ట్రేడింగ్ బిజినెస్ దిశగా ఈ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో వ్యాపారవేత్తలను తీసుకుపోయే అంశాల గురించి చర్చించి వారికి చెన్నయి షాపింగ్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, జెసి బ్రదర్స్ లాగా వారు సిరిసిల్లలో తయారుచేసినవే కాకుండా బయటి నుండి తెచ్చిన వస్త్రాలు వారి ఓన్ బ్రాండ్ వస్త్ర విహార్ పేరుతో ఒక ఆధునిక మాల్లో హైద్రాబాద్లో ఉన్న సెంట్రల్ ప్లేస్లో చేయడం జరుగుతుందని ఆ మాల్ బిల్డింగ్కు సంబంధించి రెండు ఎకరాల భూమిని ముఖ్యమంత్రిని ఒప్పించి ఈ సిరిసిల్ల క్లాత్ మర్చెంట్ సొసైటికి ఇచ్చేలా, ఆధునిక మాల్ బిల్డింగ్ కట్టుకోవాడానికి 100 కోట్ల క్యాపిటెల్తో ముఖ్యమంత్రి చొరవ వల్ల స్వంత బిల్డింగ్లో ఈ యాక్టివిటిస్ స్టార్ట్ చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం టెక్స్టైల్ మినిస్ట్రిలో ఉన్న వస్త్ర పరిశ్రమకు సంబంధించి మన వాళ్లకు బెనిఫిట్ అయ్యేలా ఉండే ప్రపోజల్స్ తయారు చేయించి వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో 5గురి సభ్యులతో డిల్లీ విజిట్ చేసి అక్కడే 3 రోజులు ఉండి సంబంధిత మంత్రిత్వ శాఖలో సబ్మిట్ చేసి సెంట్రల్ గవర్నమెంటు ద్వార ఈ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు వచ్చే స్కీములు, సబ్సిడిలు, గ్రాంట్లు ఇంట్రెస్ట్ ఫ్రీ లోన్స్ సాధించే దిశగా ముందుకు వెళ్లడం జరుగుతుందని కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.

నిరుద్యోగుల ఆందోళనలో పాల్గొన్న బర్రెలక్క

- అరెస్ట్ చేసి ఠాణాకు తరలించిన పోలీసులు

హైదరాబాద్, జూలై 5 (జనంసాక్షి) : హైదరాబాద్ నాంపల్లిలోని టీజీపీఎస్ సీ కార్యాలయం దగ్గర నిరుద్యోగుల ఆందోళనలో బర్రెలక్క కూడా పాల్గొని నిరసన తెలిపింది. నిరుద్యోగుల ఆందోళనలో వారితో పాటు గొంతు కలిపింది. గ్రూప్ 2,3 పోస్టులను పెంచాలని, డిసెంబరులో పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ టీజీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి నిరుద్యోగులు పిలుపునిచ్చారు. డీఎస్సీని అక్టోబర్‌కు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. టీజీపీఎస్ సీ దగ్గర నిరుద్యోగులకు మద్దతుగా ఆందోళనకు దిగిన బర్రెలక్క(శిరీష)ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను పీఎస్ కు తరలించారు. పోలీసులు వాహనంలో తీసుకెళ్తుంటే.. సీఎం రేవంత్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. నిరుద్యోగుల తరపున పోరాడుతుంటే తనను అరెస్ట్ చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల నిర్లక్షం చేయకూడదన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పశువుల కాపరి అయిన(బీకామ్ గ్రాడ్యుయేట్) బర్రెలక్క ఫేమస్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలతో పాటు, ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పోటీచేసి ఓటమి పాలయ్యారు.

సింగరేణి బ్లాకుల వేలంపాటను వెనక్కి తీసుకోవాలి

- వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ప్రదర్శన..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో శుక్రవారం సింగరేణి బచావో నినాదంతో వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం, ఏఐటీయూసీ, సిఐటియు కార్మికులు కలిసి గణేష్ చౌక్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ, మానవహారం, ప్రదర్శన నిర్వహించారు. వామపక్ష పార్టీలు నిర్వహించిన ఈ భారీ ర్యాలీకి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్క సమ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముష్క సమ్మయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగినటువంటి సింగరేణిని తెలంగాణ ప్రాంతంలో కనుమరుగు చేసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని అన్నారు. సింగరేణి జోలికి వస్తే సహించేది లేదని వెంటనే సింగరేణిలో బొగ్గును వెలికి తీసే ప్రక్రియ సింగరేణికి ఇవ్వాలని వేలం వేయవద్దని అన్నారు. సింగరేణిని కాపాడుకోవడం కోసం పలు దఫాలుగా ఉద్యమాలు కొనసాగిస్తామని అవసరమైతే తెలంగాణ బంద్ కు కూడా పిలుపునిస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. దానికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ వంతు బాధ్యతగా నిలబడాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ, బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్ రెడ్డి వేలంపాట నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో సింగరేణి గని కార్మికుల సమ్మె చేపట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మోడీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండంకు వచ్చినప్పుడు ప్రైవేటీకరణకు మేము వ్యతిరేకమని దొంగ హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని, కార్మికులకు అండగా ఉంటామని నమ్మబలికి ఈరోజు సింగరేణినే లేకుండా చేస్తున్నారని వారన్నారు. గణేష్ చౌక్ నుండి అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున సుమారు 200 మందితో భారీ ర్యాలీ, ప్రదర్శన నిర్వహించి, మానవహారం చేపట్టడం జరిగింది. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు, ప్రజా సంఘాలు నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం, ఏఐటీయూసీ నాయకులు సోతుకు ప్రవీణ్ కుమార్, జి శ్రీనివాస్, విజేందర్, క్యాథరాజు సతీష్, రామ్ చందర్, ఆసిఫ్ పాషా, వెలిశెట్టి రాజయ్య, ఆత్కూరి శ్రీకాంత్, దేవేందర్, రవికుమార్, రామ్ చందర్, తాళ్ల పోశం, నేరెళ్ల జోసెఫ్, రమేష్, లావణ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
06 జూలై 2024

18 గంటల పనిలో భాగం!

దేశానికి అర్ధరాత్రి స్వాతంత్రం. తెలంగాణ రాష్ట్రంగా అర్ధరాత్రి తొలి ప్రకటన. తెలంగాణ తెచ్చిన పార్టీ నుంచి తెలంగాణ ఇచ్చిన పార్టీలోకి అర్ధరాత్రి వలసలు ఊరఫ్ ఫిరాయింపులు..! చేరికల పర్వం చూడతరమా! గడికీ కేసీఆర్ నే అంటారు కానీ ముహూర్తాలు చూసుకునేది ఎందరో. అరడజను ఎమ్మెల్సీలూ అదే "తొవ్వ" పట్టారు. తెల్లవారితే అమావాస్య. కాబట్టి అర్ధరాత్రి అపరాత్రి అనేది లేకుండా రేవంత్ రెడ్డి సారథ్యపు "మూడు రంగుల జెండా" పట్టారు. లోకం నిద్రిస్తున్నంత మాత్రాన రాజకీయాల్లో కునుకు తీసే టైం కాదని భావించారు కాబోలు. రేపు అనేది లేదా? మరో తేదీ రాదా? ఇంకో దినం/వారం ఉండదా? గా రాత్రి..కాస్త నిష్టూరమాడాలంటే.. దొంగ రాత్రే దొరికిందా? అని ఎవరికైనా డౌటనుమానం వస్తే..దానికి జవాబే "తెల్లవారితే అమావాస్య!" ఇపుడు కేసీఆర్ ఇస్తున్న స్టేట్మెంట్ గా వినవస్తోన్న "కార్యకర్తలనే నాయకులను చేస్తా.." బాపతులూ ఆ ఆరుగురిలోనూ ఉన్నారు కదా.

తన పక్కనే కూర్చుండి ఆసాంతం కబుర్లు ఆలకించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలే చేయి పంచన చేరుతున్నారు. ఇక వ్యూహాలు, రహస్యాలు కంట్లో నలుసైన ప్రత్యర్థి కమ్ రూలింగ్ పార్టీకి చేరకుండా ఎలా ఉంటాయి? మౌనమే మంచిదా, మాటలే ముంచేనా? ఏమిటో పాలుపోని వైచిత్రి. పడగొడతామని తొడగొట్టే లోపే సంఖ్యా బలం సన్నగిల్లేలా జారుకుంటున్న జాడలు. చేజేతులా చేర్చుకుంటున్న చేతి గుర్తు పార్టీ. ఈ క్రమంలో తన పూర్వాశ్రమానికి భాను ప్రసాద్ రావు తిరిగి చేరారు. ఆంధ్రప్రదేశ్ విడిపోక మునుపు నాటి అధికార కాంగ్రెస్ లో తనది సేమ్ హెూదా. అరడజను సమూహంలో తన గురించే ప్రత్యేకంగా ఎందుకంటే.. చక్కని విశ్లేషణా సామర్థ్యం గల భానుపై ఈ వ్యాసకర్తకు తెలిసి ఎటువంటి తీవ్రమైన అవినీతి ఆరోపణలు లేవు. వివాదాలు అంతకన్నా లేవు. కంబైన్డ్ స్టేట్ ఆఖరి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి వద్ద కూడా గుర్తింపు ఉండింది. రాజీవ్ రహదారి వంటి విచారణ కమిటీల్లో తాను భాగస్వామి. మంచి నేపథ్యమే కలిగిన తనకు తక్షణ రక్షా కవచమూ అక్కెర లేదు.రేవంత్ రెడ్డి గురించి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు లతో సమానంగా వాయిస్ ఇచ్చిన నేత. ఉంటే గింటే ఏ కోణంలో చూసినా పల్లా రాజేశ్వర్ రెడ్డికి పార్టీ మారే అవసరం ఉండాలి! కానీ తాను ఇప్పటివరకైతే స్థిరంగా ఉన్నారు. దినాం 18 గంటలు పని చేస్తామని, చంద్రబాబు ఏపీకి సీఎం అయిన మీదట తాజాగా సెలవిచ్చారు మన సీఎం. 16 గంటలకు మరో రెండు గంటలు యాడ్ చేసుకున్నారు. ఆ 18 గంటల కష్టంలో భాగమే ఈ మిడ్ నైట్ జాయినింగ్సునూ చూడాలేమో! వ్యవస్థలు, చట్టాలు అన్నీ ఉన్నా..సమర్ధనల ముంగిట చిన్నబోవడమే వాటి వంతవుతుంది. ఆపితే ఆగడానికి మిగిలేది ఏముంటుంది గాక! ప్రజల మేలు కోసం కూడా ఇలాగే అర్ధరాత్రి అయినా మరే టైంలోనైనా ముఖ్యమంత్రి సహా లీడర్లు కష్టపడి పని చేయాలని ఆశించడం మాత్రం తప్పయితే కాదు. 18 గంటలు పని చేసే సీఎం 8 గంటలు పని చేసే యంత్రాంగం ద్వారా ప్రభుత్వ సేవల గురించి స్వతంత్ర/తటస్థ బృందాలతో సర్వే చేయించుకుంటే ప్రజా పాలన సార్థకానికి మంచిది.

మనకు పత్రిక(ల) ద్వారా తెలిసిన సమాచారం ప్రకారం అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఆ ఆరుగురు యోధులు అధికార పార్టీలో చేరారు. అంటే అప్పటికి డేట్ మారింది. ఆ లెక్కన అమావాస్య అంచులూ చేరువయ్యాయి. నిజానికి అమావాస్యకు ముందు రోజు కూడా అమావాస్య అంతటి దినంగానే పెద్దల కాషన్. అమావాస్య తదుపరి "చంద్రుడు" సహజంగా పెరుగుతుంటాడు. ఏ ముఖ్యమైన నిర్ణయమైనా అమావాస్య దాటాక పౌర్ణమిలోపు తీసుకోవాలని ఇంటి పెద్దలు సూచిస్తుంటారు.
మరి ఈ చిన్నపాటి విషయం ఆ అరడజను పెద్దల సభ పెద్దలకు తెలియకుండా ఉంటుందా!

ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు,
హైదరాబాద్
9440850384

దొంగ 'బాబా' చరణ ధూళి కోసం!

వాహ్ వహ్ వహ్ రే మన దేశం బీదోనికి లేదురా తినగాసం! నిరుద్యోగికి లేదు ఉద్యోగం!దొంగ బాబాలిచ్చిన సందేశం మన దేశం నిండేరా బహుదోషం!వారికి మన మూఢ రాజకీయనేతలు తోడైతే ఇక జనం ఆ వైపు ఎలా వెళ్లకుండా ఉంటారు. అదే మన దేశంకు ఇప్పుడు ఒక శాపం అయిపోయింది. ఉత్తర్ ప్రదేశ్ లోని హత్రస్ లో భోలే బాబా అలియాస్ సూరజ్ పాల్ జాతవ్ నిర్వహించిన సత్సంగానికి అనే (భారీ సమావేశానికి) 80 వేల మందికి బదులు రెండు లక్షలకు పైగా భక్తులు వచ్చారు.బాబా దర్శనం కోసం తొక్కిసలాట పెద్ద ఎత్తున జరిగింది. 121 మంది మృత్యువు వాత పడ్డారు.బాబా వాహన ధూళి ని తాకడానికి భక్తులు చిన్న పిల్లలతో సహా వంగడం, తోపులాట లో, తొక్కిసలాటలో లో మహిళలు, పిల్లలు కింద పడి పోయారు. నిర్వాకులు, వాలంటీర్ ల ఆపే ప్రయత్నం మరింత పరిస్థితి ని తీవ్రంగా మార్చింది.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

గతంలో ఈ భోలే బాబా మీద లైంగిక దాడి, భూ కబ్జాల కేసులు ఉన్నాయి. కానిస్టేబుల్ గా 1997 దాకా పని చేసాడు.ఇతను యూపీ లోని బహదూర్ నగర్ లో ని ఒక సంపన్న కుటుంబం లోనే జన్మించాడు. ఇతను ఒక మోడరన్, టిప్ టాప్ బాబా, తెల్ల బట్టలు, కండ్ల అద్దాలు, మంచి బూట్లు ధరించి మానవ్ మంగళ్, మిలన్ సద్భావన సామాగం పేరిట ఉపన్యాసాలు ఇస్తూ ఉంటాడు. అధ్యాత్మికం కనిపిస్తుంది. తన స్వంత ఊరిలో దాదాపు 20 ఎకరాల్లో పెద్ద ఆశ్రమం నిర్మించుకున్న బాబా తో దేవుడు మాట్లాడుతాడని చెప్పుకుంటాడట, మొయింపూరి కి బాబా వెళ్లి సెట్టిల్ అయిపోయాడు. రాజస్థాన్, యూపీ, హర్యానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. ఇతని పాద ధూళిని నెత్తిన జల్లు కోవడం, విభూదిలా రాసుకోవడం భక్తులు చేస్తూ ఉంటారు.

భోలే బాబా పెద్ద ఫ్రాడ్

భోలే బాబా నిజానికి పెద్ద ఫ్రాడ్ అనే సంగతి కొందరు అధికారులకు తెలిసినా, పెద్ద పెద్ద నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు ఈ భోలే బాబా భక్తులు కావడం వల్ల, అంధ భక్తులు లక్షల్లో ఉండడం వల్ల, వారంతా తమకు ఓట్లుగా ఉపయోగపడుతారు కాబట్టి బాబా ను ఎవరు ఏమి అనరు! అతనికే మద్దతు ఇస్తారు. హత్రస్ సంఘటనలో అమాయక జనం 121 మంది ఊపిరి కోల్పోగా భారీగా వందల సంఖ్యలో గాయపడ్డారు. నిర్వాహకుల మీద కేసు పెట్టిన పోలీసులు, ఈ సంఘటన జరుగగానే ఫరార్ అయిన భోలే బాబా మీద కేసు నమోదు చేయలేదు. బహుశా పొలిటికల్ ఇన్సూలెన్స్ అయి ఉంటుంది? రాజకీయ నాయకులకు ఓట్లు, ఎన్నికలు ముఖ్యం, మనుషుల ప్రాణాలు కాదు. మరణించిన వారిలో ఆదివాసీలు, ఓబీసీ, ఎస్టీ, ఎస్సిలే ఉన్నారు. ఈ బాబా భక్తులు కూడ ఎక్కువ శాతం ఈ వర్గాల ప్రజలే ఎక్కువ ఉన్నారు. మరణించిన వారిలో వందమందికి పైగా మహిళలు, చిన్న పిల్లలు ఉన్నారు. అప్పుడెపుడో దశాబ్దాల క్రితం కుంభమేళా లో ఇలాగే 800 మంది దాకా మరణించారు. అలాంటి సంఘటన ఇప్పుడు హత్రాస్ లో జరిగింది.

దొంగ బాబాల పీడ!

భారత దేశం కు ఈ దొంగ బాబాల పీడ ఎప్పుడు వదులుతుంది!ఈ బాబాల ఉచ్చు నుంచి మన మూఢ, అంధ విశ్వాసాల జనం ఎప్పుడు బయట పడుతారు, అటు గతంలో హర్యానా లో బాబా రాం రహీం, ఆసారాం, రాంపాల్ ఇలా ఎంతో మంది రాం రహీం అయితే రేప్ అండ్ మర్డర్ కేసులో జైలులో శిక్ష అనుభవిస్తూ పలుమార్లు జైలు నుంచి పేరోల్ మీద బయటకు వచ్చి రాజకీయ పార్టీ లకు ప్రచారం చేసాడు. ఇతనికి చాలా చాలా పెద్ద మనుషులతో లింకులు ఉన్నాయి. హై లెవల్ సెక్యూరిటీ ఇస్తూ ఉంటారు. నిజానికి భారత దేశంలో దొంగ బాబాలు కొంత మాట్లాడడం నేర్చుకుంటారు. తిమ్మిని బమ్మి చేస్తుంటారు. మూఢ జనం నమ్మకాన్ని పొంది, అలా, అలా ఎదిగి పోతారు.మనం చూస్తున్నాం,రాందేవ్ బాబా ఎవరు? ఒక సామాన్యుడు ఉండే, ఇప్పుడు ఆయన వేల కోట్ల అధిపతి, పతంజలి ని స్థాపించాడు. ఆలోపతి వైద్య నిపుణుల ను సైతం కరోనాలో అవహేళన చేసే స్థాయి అయిపోయింది. రాజకీయాల్లో రాం దేవ్ జోక్యం, ఆయన స్టేట్ మెంట్ లు చూసాము. సుప్రీం కోర్ట్ ఇటీవల ఆయనను హెచ్చరించిన నాటి నుంచి కాస్త తగ్గాడు! దేశంలో ఏ బాబా చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం!

దేశాన్ని బాబాల చెర నుంచి కాపాడాలి!

ఇప్పటికైనా ఈ బాబాల ఉచ్చు లో పడకుండా ప్రజలు అప్రమత్తం కావాలి! ఎక్కడి కక్కడ వీరి పైన నిఘా పెట్టి, జైల్లో పెట్టే చట్టం తీసుకుని రావాలి. వీరిని పెంచి పోషిస్తున్న రాజకీయ నేతల ను నిల దీయాలి. ఓడించాలి. పేద ప్రజలు ముఖ్యంగా విద్య, వైద్యం కు దూరం గా ఉన్న ప్రజలకు ఆ మౌలిక సౌకర్యం కల్పించి మూఢ నమ్మకాల నుంచి వెలికి తీసుకుని రావాలి. ఒక్క కాడ కూర్చుని సానుభూతి ట్విట్ లు చేసుడు కాదు, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లా హత్రస్ కు వెళ్లి భోలే బాబా వల్ల జరిగిన ఆ బడుగు, బలహీన వర్గాల చావులను చూడాలి,భాదితులకు వద్దకు వెళ్లి పరామర్శించాలి.వారి వైద్య కష్టాలు తెలుసు కోవాలి.బాబాను అరెస్ట్ చేయాలి. అతని మీద 121 మంది చావులకు కారణం అయినందుకు హత్య కేసు పెట్టాలి. ఈ దొంగ బాబాల ఆశ్రమాలను సీజ్ చేయాలి. మొత్తంగా వీరి సభలు, సమావేశాలను నిషేదించాలి.అనుమతులు ఇవ్వొద్దు! అప్పుడు గాని మన దేశం నుంచి ఈ దొంగ బాబాల పీడ విరగడ కాదు!బాబా ల చెరనుంచి దేశం ను కాపాడాలి!

చట్టాలతోపాటు పోలీసుల తీరు మారితేనే సత్ఫలితాలు

ఐపీసీ, సీఆర్పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందించింది. వాటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం ను జూలై ఒకటో తేదీ నుంచి అమలులోకి తీసుకువచ్చింది. వీటిలో వివిధ సెక్షన్లనూ, శిక్షలనూ మార్చారు. వీటి ద్వారా సత్ఫలితాలు అందాలంటే ముందుగా పోలీసుల పనితీరు మారాల్సిన అవసరమున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ కొత్త చట్టాలు పోలీసులకు కాస్త 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చాయనే అభిప్రాయం ఉండగా.. వీటిని సద్వినియోగం చేసుకొని నేర నియంత్రణతోపాటు శాంతిభద్రతలను పరిరక్షించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందనే చర్చ జరుగుతున్నది. అంతేకాకుండా పోలీసులే నిందితులుగా మారుతుండడంపై ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరమున్నది.

గత ఆరు నెలలుగా రాష్ట్రంలో నేరాలు పెరిగాయని గణాంకాల ద్వారా స్పష్టమవుతున్నది. ఒక్క జూన్ నెలలోనే 26 హత్యలు జరగడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. వీటికి తోడు హైదరాబాద్‌లో థార్, చుడీదార్, భవారియా గ్యాంగులు యథేచ్ఛగా దోపిడీలు, దొంగతనాలు, చైన్ స్నాచింగులు చేస్తున్నా వాటిని నిలువరించడంలో పోలీసు వ్యవస్థ విఫలమైందనే చర్చ జరుగుతున్నది. ఇంకా సైబర్ నేరాలు సైతం ఆందోళన కలిగిస్తున్నాయి. సైబర్ నేరగాళ్లు రూ. కోట్లలోనే సొమ్మును దోచుకుంటున్నారు. వీటికితోడు వైట్‌కాలర్ మోసాలు, రియల్ ఎస్టేట్, చీటీల మోసాలు సాధారణం అయిపోయాయి.

పోలీసులపైనే కేసులతో ఆందోళన

శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులపైనే కేసులు నమోదవుతుండడం ఆందోళనకు గురి చేస్తున్నది. ఈ ఏడాది ఏసీబీ అధికారులు దాదాపు 20 మంది పోలీసులపై కేసులు నమోదు చేశారు. లంచాలు తీసుకుంటూ పలువురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఖాకీలు మహిళలపై లైంగిక దాడి చేసిన ఘటనలు సైతం వెలుగుచూశాయి. వివిధ కారణాలతో 30 మందికి పైగా సీఐలు, ఎస్ఐలు సస్పెండ్ అయ్యారు. పలువురిని అటాచ్ చేశారు. దీనికి రెట్టింపుగా రాష్ట్రవ్యాప్తంగా కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలపై చర్యలు తీసుకున్నట్లు తెలుస్తున్నది. అంతేకాకుండా పోలీసు వ్యవస్థలో కీలకమైన హాక్ ఐ, టీఎస్ కాప్, ఎస్ఎంఎస్ వ్యవస్థలను హ్యాకర్లు హ్యాక్ చేయడం సంచలనం సృష్టించింది. సివిల్ వివాదాలు, సెటిల్మెంట్లలో సైతం పోలీసులు తలదూర్చడం ఆందోళన కలిగిస్తున్నది.

సమాజహితంగా ఆలోచిస్తేనే ప్రయోజనం..

కొత్త చట్టాల్లో పోలీసులకు కొన్ని ఎక్కువ అధికారాలను ఇచ్చారు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ఏకంగా 14 రోజుల పాటు పోలీసు అధికారి ప్రాథమిక దర్యాప్తు చేయవచ్చు. ఇంకా వివిధ రకాల పవర్స్ వారికి ఇచ్చారు. దీనిపై అనేక విమర్శలు వస్తున్నాయి. అయితే దీనిపై డిపార్ట్ మెంట్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పోలీసులు సమాజహితం కోసం ఇలాంటి అధికారాలను ఉపయోగిస్తే ఎంతో మేలు జరిగే అవకాశముంటుంది. దీనికి తోడు కొన్ని చట్టాల్లో మార్పులు చేసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అప్పగించింది. ఈ చట్టాలను సమీక్షించి ప్రజలకు మంచి జరిగేలా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. దీనికంటే ముందు రాష్ట్రానికి హెూం మినిస్టర్ ను నియమించాలనే అభిప్రాయం కూడా ఉంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరమేర్పడింది. పోలీసు శాఖపై ప్రత్యేక దృష్టి సారించి ప్రక్షాళన చేయాలనే డిమాండ్ కూడా ఉన్నది. వివిధ రకాల ఆరోపణలు ఉన్న పోలీసులను తప్పించి.. వారి స్థానంలో సత్ప్రవర్తన కలిగిన అధికారులను నియమించాల్సిన అవసరమున్నది. పోలీసు శాఖలో రాజకీయ జోక్యాన్ని నివారించి, చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేసి శాంతిభద్రతలను పరిరక్షించగలిగితేనే రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనించే అవకాశమున్నది.

-శ్రీకాంత్ పారే, ఇండిపెండెంట్ జర్నలిస్ట్,
9492135105

ఆదివాసీలే అంతంగా ఆపరేషన్ కగార్!

ఒక్కరి కోసం అందరూ... అందరి కోసం ఒక్కరు అన్న సహజ సూత్రాన్ని నమ్ముకొని బతికే జనం ఆదివాసీలు. భారతదేశ రాజ్యాంగంలో ఆదివాసీలకు ప్రత్యేకమైన చట్టాల రూపొందించబడ్డాయి. కానీ, అమలు మాత్రం నోచుకోని స్థితికి భారత రాజ్యాంగం చట్టాలు చేరుకున్నాయన్నది విషాదంగానైనా నమ్మాల్సిన సత్యం. ఆదివాసి ప్రాంతాలే లక్ష్యంగా చేసుకుని భారత ప్రభుత్వం సైన్యానికి విశేష అధికారాలు ఇవ్వడంతో అడవిలో శోధన పేరుతో ఆపరేషన్ కగార్ అంతిమ యుద్ధం మొదలుపెట్టి అమ్మ ఒడిలో పాలు తాగే పసికందు నుండి మొదలుపెట్టి ఇప్పటివరకు 150 మందిని ఎన్కౌంటర్ ల పేరు కాల్చి చంపారు. ఒకవైపు ఆదివాసి సమూహం హక్కుల కార్యకర్తలు, రచయితలు, కవులు, ప్రజాస్వామ్యవాదులు మధ్య భారత దేశంలో ఆదివాసీలపై జరుగుతున్న హింసను హత్యలను నిరసిస్తూ నిరసనగా వ్యక్తం చేస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలపై హింసను కొనసాగిస్తుంది. ఆదివాసి ప్రాంతంలో నిక్షిప్తమైన ఖనిజ సంపద కోసమే కార్పొరేట్లు ఒప్పందం ఎంఓయులను అమలుపరిచేందుకు కార్పొరేట్ శక్తుల ఒత్తిడికి పాలకులు తలొగ్గి ఆదివాసీ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని సాయిధ సైన్యం ద్వారా మధ్య భారత దేశ ఆదివాసి హక్కులను కాల రాస్తుంది. గిరిజన ప్రాంతాన్ని నిర్బంధించడం మొదలుపెట్టి రెండు కిలో మీటర్ల కో సాయుధ క్యాంప్ ఏర్పాటు చేయడం వాయు భూ మార్గం తో సైన్యం ఆపరేషన్ చేస్తూ ఆదివాసీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున బయందోళన కు గురి చేస్తుంది. ప్రజలపై ఎయిర్ బాంబింగ్ చేస్తూ న్యాయ సూత్రాలను కూడా తుంగలో తొక్కుతుంది. భారత ప్రజలపై భారత సైన్యం ఎయిర్ బాంబులు వెయ్యడం ఆదివాసి ప్రజల జీవించే హక్కును ప్రమాదాలకు నెట్టువేస్తుంది. అక్కడ జరుగుతున్న బహుళ జాతి కంపెనీలకు కార్పొరేట్ స్వదేశీ విదేశీ సంస్థలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాన్ని అణచివేసేందుకు భారత ప్రభుత్వం నాలుగు నెలల కాలంలో 150 మందిని హత్య చేయడని ప్రజాస్వామ్యవాదులను భయాందోళనకు గురిచేస్తుంది. మరోవైపు ఆదివాసి ప్రాంతంలో జరుగుతున్న ఉద్యమాలకు ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేయడంతో ప్రజా ఉద్యమలకు నాయకత్వం వహిస్తున్న యువకులను ఎత్తుకెళ్లి అరెస్టుల పేరుతో క్రూరమైన చట్టాలను అమలుపర్చి జైల్లో నిర్బంధిస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మూలించాలని చూస్తున్నప్పటికీ ప్రజల పెద్ద ఎత్తున పోరాడుతున్నారు. దానికి మద్దతుగా మైదాన ప్రాంత ప్రజలు బుద్ధి జీవులు మేధావులు అండగా నిలిచి ఈ మారణహెూమాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతో ఉందని గుర్తెరగాలి.

బొడ్డుపెల్లి రవి
సహాయ కార్యదర్శి
పౌర హక్కుల సంఘం
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ

బడుగు ప్రజల గొంతుకైన 'కవిరేడు' చెరబండరాజు!

అణచివేత గుండె మంట రగిలిరగిలి అక్షర దావానలమై ఎగసిపడితే 'చెరబండరాజు' గీతాల రూపాన్ని సంతరించుకుంటుంది. దిగంబర కవుల్లో ఒకడైన చెరబండరాజు (బద్దం భాస్కర్ రెడ్డి) కష్టాల కడలి కడుపు మీటి, తిరుగుబాటు కెరటాలపై లేచినవాడు. ప్రజలను మేల్కొల్పిన వాడు. ప్రజల గొంతుకైనవాడు. మానవ హక్కుల కోసం నినదించిన వాడు. సమసమాజం కోసం పరితపించిన వాడు. అక్షరాలే ఆయుధాలుగా మలచుకున్నవాడు. ధిక్కారమే ఊపిరిగా చేసుకున్నవాడు. కవితలతో విప్లవాల నెగడు సృష్టించిన 'కవిరేడు' చెరబండరాజును ఒక వ్యక్తిగా చూడడానికి వీల్లేదు. అతనొక శక్తి, తాడిత, పీడిత, పేదల ప్రతినిధి. అతని ప్రతి మాటా ఓ నిప్పు కణిక అతని ప్రతి గీతం అణగారిన వర్గాల ఆశాదీపం, 38 ఏళ్లకే ఏదో పనివున్నట్టు హడావుడిగా వెళ్లినప్పటికీ, కొన్ని తరాలకు సరిపడా స్ఫూర్తిని అందించాడు. 'విప్లవాల యుగం మనది... విప్లవిస్తే జయం మనది' అంటూ కోట్లాది మందికి మార్గదర్శకం చేశాడు. 'కష్టజీవులను కనలికనలి చావద్దని' కోరాడు. సైనికులై కదలిరావాలని పిలుపునిచ్చాడు. 'పోలీసుల రాజ్యంలో పౌర హక్కులు అడుగంటాయని విమర్శించాడు. కోర్టుల్లో జనన్యాయాన్ని గొంతునులిమి చంపుతున్నారంటూ నిర్భీతిగా ప్రకటించడం చెరబండ రాజుకు మాత్రమే సాధ్యం. 'చెరసాలలు ఉరికొయ్యలు వెలుగును బంధించలేవు' అని తెల్పిచెప్పాడు. శ్రమజీవుల శక్తి ముందు ఏ శక్తులు నిలువగలవు అని ప్రశ్నిస్తూ, ప్రతి బాధిత గుండెనూ జాగృతం చేశాడు. 'ఊపిరి' కవితలో ఎరుపు గురించి అద్భుతంగా వివరించాడు. 'కష్టజీవుల నెత్తురెరుపూ... కమ్యూనిస్టు జెండ ఎరుపూ... దోపిడీ లేనట్టి బతుకులకెవడు ఆయుధమెత్తినాడో వాడి మాటలు ఎరుపు ఎరుపూ.. వాడి చేతలు ఎరుపు ఎరుపు' అంటూ కవిత సాగుతుంది. 'గుండె చదరవద్దని.. గుండ్లకు అదరవద్దని కోరుతూ, 'రండి సోదరులార రండి.. ఎర్రజండా విడువకండి' అని పిలుపునిచ్చాడు చెరబండరాజు. ఇక కొండలు పగ లేసినం అనే గీతం లక్షలాది మందిని ఉర్రూతలూగించింది. ఆలోచింప చేసింది. కష్టం ఎవరిది? అనుభవిస్తున్నది ఎవరు? అని ఆయన పలికిన వైనం అద్భుతం. అనన్యసామాన్యం.

కొండలు పగిలేసినం, బండలనూ పిండినం మా నెత్తురు కంకరగా ప్రాజెక్టులు గట్టినం శ్రమ ఎవడిదిరో, సిరి ఎవడిదిరో అని నిలదీశాడు. శ్రమ దోపిడీని ఎదిరించాడు. ఎవరి భుజాల మీద ఎవరెక్కి కూర్చున్నారో మన కళ్లకు కట్టాడు. 'బంజర్లను నరికినం, పొలాలనూ దున్నినం మా చెమటలు ఏరులుగా పంటలు పండించినం గింజెవడిదిరో, గంజెవడిదిరో అని రైతన్న ఆవేదనను అర్థవంతంగా ఆవిష్కరించాడు. ఈ గీతం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఎన్ని విశేషణాలు జోడించినా కరువే. మగ్గాలను పెట్టినం. పోగు పోగు వడికినం మా నరాలె దారాలుగ గుడ్డలెన్నో నేసినం ఉడుకెవడిదిరో, వణుకెవడిదిరో అని నేతన్నల ఆవేదనను వర్ణించినా యంత్రాలను తిప్పినం, ఉత్పత్తులు పెంచినం మా శక్తే విద్యుత్తుగ ఫ్యాక్టరీలు నడిపినం మేడెవడిదిరో గుడిసెవడిదిరో అంటూ శ్రామికుల కష్టాన్ని కళ్లకు కట్టినా, అది చెరబండరాజు కలమే అవుతుంది. అందుకే ఆయన మాటలు నినాదాలయ్యాయి. కవితలు నిత్యస్మరణీయాలయ్యాయి. నిజానికి చెరబండరాజు గురించి కొత్తగా చెప్పడానికి ఏముంది? ఏ కష్టజీవి చెమటచుక్కను తట్టినా తెలుస్తుంది. ఏ రైతన్న నాగలిని కదిలించినా చెప్తుంది. ఏ మగ్గం దారపు పోగును స్మరించినా వివరిస్తుంది. ఎర్ర జెండా... కమిలిన గుండె.. ఎక్కడ చూసినా చెరబండ రాజు కనిపిస్తారు.

చెరబండరాజు అనగానే ఓ విప్లవ కవి గుర్తుకొస్తాడు. అతని ఆలోచనలే అక్షరరూపం దాల్చాయి. అక్షరబద్ధమైన ప్రతి ఆలోచనా ఆచరణీయమైంది. అతను ఓ కవి. ఓ నవలాకారుడు, ఓ పాటల రచయిత. హైదరాబాద్ కు కేవలం 14 కిలోమీటర్ల దూరంలోని అంకుశాపూర్ లో, 1944లో జన్మించిన చెరబండరాజును మృత్యువు మెదడు క్యాన్సర్ రూపంలో వెంటాడింది. 1982 జులై 2న మన నుంచి దూరం చేసింది. మహాకవి శ్రీశ్రీ తన 'మరోప్రస్థానం కావ్యాన్ని చెరబండరాజుకు అంకితమిచ్చాడంటే, శ్రమజీవుల కవిగా అతని విలువ ఏమిలో అర్థమవుతుంది. హైదరాబాద్ లోని మలక్ పేట గవర్నమెంట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దాడు. కవిగా జనహృదయాలను కొల్లగొట్టాడు. 'నన్నెక్కనివ్వండి బోను' అంటూ తెలుగు సాహిత్యాన్ని కొత్తపుంతలు తొక్కించాడు. విప్లవాన్ని ఊపిరిగా చేసుకున్నాడు కాబట్టే, 1971%-%1977 మధ్యకాలంలో, వివిధ సందర్భాల్లో మొత్తం

మూడేళ్లు జైలు జీవితం అనుభవించారు. ఫలితంగా ఆనారోగ్యంపాలయ్యాడు. మూడుసార్లు శస్త్రచికిత్స చేయక తప్పలేదు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడే, ప్రభుత్వం అతనిని ఉద్యోగం నుంచి తొలగించింది. ఈ ఘటనతో తెలంగాణ వ్యాప్తంగా నిరసలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. ఒక కవి కోసం కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున ఆందోళనలు జరపడం బహుశా అంతకు ముందుగానీ, ఆ తర్వాతగానీ ఎన్నడూ జరగకపోవచ్చు. గత్యంతరం లేని స్థితిలో ప్రభుత్వం ఆయనను మళ్లీ ఉద్యోగంలోకి తీసుకోకతప్పలేదు. అన్యాయాలను, అక్రమాలను, దోపిడీని, దుర్మార్గాన్ని ఏమాత్రం ఉపేక్షించని చెరబండరాజు చివరి శ్వాస వరకూ పోరుబాట వీడలేదు.

'అనారోగ్య బాధితుణ్నే అయితేనేం యోధుణ్నే

పోరాటం డైరెక్షన్ పాట నాకు ఆక్సిజన్' అనగలిగే గుండె దిటవు ఎవరికి ఉంటుంది? అందుకేనమో, కవిత్వం ఆయన చెంతచేరి మురిసిపోయింది. పాట ఆయన కలం నుంచి జాలువారి సార్థకతను పొందింది. మెదడును తొలుచుకు తిన్న కేన్సర్ కూడా చెరబండరాజు ఆలోచనలకు అడ్డుకట్టవేయలేకపోయింది. మనిషిని మన నుంచి దూరం చేయగలిగిందే తప్ప, ఆయన వేసిన స్ఫూర్తి బాటను చెరపలేకపోయింది. 'ప్రజాపోరాటాల విజయాలను రచించకపోయిన రోజే తన మృతుడవడం చెరబండరాజు నిబద్ధతకు నిలువుటద్దం. పాలకుల దమననీతిని ప్రశ్నించినందుకు లాఠీదెబ్బ తిని... జైళ్లలో మగ్గుతున్నఖైదీలపై 'వెయ్యి పూల' జల్లులు కురిపించాడు. 'ఉదయాస్తమయాలలో ఖైదీల కన్నీటితో పూసిన ఎర్రగన్నేరుపూలు నిర్మలంగా మెరుస్తున్నాయి' అంటూ, వాటిని తెంచవద్దని కోరతాడు. 'ఎందరు నిరపరాధుల జీవితాలు ఈ బందిఖానాలో సమాధి చేయబడ్డాయో' అని వారి నిర్దోషిత్వాన్ని, పాలక వర్గాల అణచి వేత ధోరణిని ప్రశ్నిస్తాడు. అందుకే, 'మల్లెలు పరిమళాల అంజలి ఘటిస్తూ తెల్లగా విచ్చుకుంటున్

వీధి దీపాల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

కమిషనర్ ఆమ్రపాలి కాట

హైదరాబాద్ సిటీ, జూలై 05(జనంసాక్షి):

వీధి దీపాల నిర్వహణలో అశ్రద్ధ వహించవద్దని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో ఈఈఎస్ఎల్ ప్రతినిధులు, అడిషనల్ కమీషనర్‌లతో వీధి దీపాల నిర్వహణ పై కమిషనర్ సమీక్షించారు. రాత్రి సమయంలో వీధి దీపాలు వెలుగకపోతే ప్రజలు ఇబ్బందులు పడతారని, వెంటనే స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయాలని, సిటీలో డార్క్ స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలి. వర్షాకాల నేపథ్యంలో వెంటనే మరమ్మతులు చేసి చీకటి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన ప్రకారంగా బఫర్ స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ఆదేశించారు. అగ్రిమెంట్ ప్రకారం అన్ని సమకూర్చుకోవాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని అన్నారు. బోనాల పండుగ సందర్భంగా దేవాలయాల వద్ద భక్తులకు ఇబ్బంది లేకుండా అదనపు వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈఎస్ ఎల్ ప్రతినిధులు, అడిషనల్ కమిషనర్ ఎలక్ట్రిసిటీ సత్యనారాయణ, ఈ ఈ మమత, ఇన్చార్జి యస్ ఈ సంతోష్, ఎఈ దివ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లమలను ప్రపంచ పర్యాటకంగా తీర్చిదిద్దుతాం

- పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్నదే మా సంకల్పం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,జులై5(జనంసాక్షి):

పులులు, శైవ క్షేత్రాలు, జలపాతాలకు నిలయమైన నల్లమల అటవీ ప్రాంతాన్ని దేశ, విదేశాల పర్యాటకులను రప్పించే దిశగా నల్లమల్లలో ఎకో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో టూరిజాన్ని అభివృద్ధి చేసి రాష్ట్ర ఆర్థిక వనరులను పెంపొందించనున్నట్లు మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనరసింహ తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్లలో పర్యాటకరంగం అభివృద్ధికై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని రంగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానాన్ని, నిరంజన్ షావలి దర్గాను సందర్శించి దర్శించుకున్నారు. అనంతరం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామ శివారు చింతల చెరువు వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు 75 వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలసి 350 మొక్కలు నాటారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..నల్లమల్ల అటవీ ప్రాంతంలో అందమైన ,అత్యంత రమణీయమైన పర్యాటక వనరులు ఉన్నాయని, దేశ విదేశాల పర్యాటకులను నల్లమల్ల ప్రాంతంలో సందర్శించే విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి నల్లమల్ల ప్రాంతం ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిసే విధంగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చెందేలా ప్రతి జిల్లాలో ప్రతి నెలలో సందర్శించి పర్యాటక రంగం కేంద్ర బిందువుగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ కర్తవ్యమని మంత్రి చెప్పారు. టూరిజం అభివృద్ధితోపాటు తెలంగాణ నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ..నల్లమల్ల ప్రాంతంలో అడవులను పచ్చదనాన్ని కాపాడుతూనే తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్నదే మా సంకల్పమని మంత్రి తెలిపారు. పచ్చదనంతో ప్రసిద్ధి గాంచిన నల్లమల్లను టూరిజం హబ్బుగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగం అభివృద్ధి చెందాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మంత్రుల ఎమ్మెల్యేల బృందం నల్లమల్ల అటవీ ప్రాంతంలో ప్రదేశాలను సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, వాకిటి శ్రీహరి, డా. రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్.ఎం. డోబ్రియల్, పర్యాటక పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హోలికేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, డీఎఫ్ ఓ రోహిత్, ఇతర అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యం..ప్రాజెక్టులకు శాపం

- కోట్ పల్లి, జుంటుపల్లి, శివసాగర్ ప్రాజెక్టులకు మహర్దశ తీసుకొస్తాం
- బడ్జెట్‌ను తీసుకొచ్చే బాధ్యత నాదే
- రైతులకు సాగు నీరు అందించే విధంగా కృషి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు జూలై 5(జనంసాక్షి)

గత పాలకుల నిర్లక్ష్యంతోనే ప్రాజెక్టులకు శాపంగా మారిందని ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యాలాల మండలంలోని జుంటుపల్లి ప్రాజెక్ట్ ను.రాష్ట్ర నీటి పారుదల శాఖ అధికారుల బృందంతో కలిసి తూములు, కాలువలు పరిశీలించారు. తూములు, కాలువలు పరిశీలించిన అనంతరం పూర్తి వివరాలు సేకరించిన నీటి పారుదల శాఖ అధికార బృందం.కాలువలు పూర్తిగా దెబ్బతిన్నట్లుగా గుర్తించిన అధికారులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..కోట్ పల్లి, జుంటుపల్లి, శివసాగర్ ప్రాజెక్టులకు మహర్దశ తీసుకొస్తామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే మరమ్మత్తులకు గురైందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో చాలా మంది రైతులు ఈ ప్రాజెక్టు సమస్యల గురించి లేవనెత్తడం జరిగిందన్నారు.జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన కోట్ పల్లి, జుంటుపల్లి, శివసాగర్ ప్రాజెక్టులు గత ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. మర్రి చెన్నారెడ్డి ముఖ్యమం త్రిగా ఉన్నప్పుడు నిర్మించిన జుంటుపల్లి ప్రాజెక్ట్ కాలువలు పూర్తిగ దెబ్బతిన్నాయి.తూములు, కాలువలు దెబ్బతినడంతో రైతులకు చాలా ఇబ్బందికరమైనది.గతంలో రెండు పంటలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉన్న జుంటుపల్లి ప్రాజెక్ట్ ప్రస్తుతం ఒక్క పంటకు కూడా నీరు అందించే పరిస్థితిలో లేదన్నారు.5వేల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉన్న ప్రాజెక్టు 2వేల ఎకరాలకు కూడా నీరు అందించే పరిస్థితిలో లేదన్నారు.అధికారులు ప్రణాళికలు రూపొందించి అంచనా విలువను అందించిన వెంటనే బడ్జెట్ ను తీసుకొచ్చే బాధ్యత ఎమ్మెల్యేగా నేను తీసుకుంటానని అన్నారు.నీటి పారుదల శాఖ అధికారులు మాట్లాడుతూ..ఎమ్మెల్యే గా గెలిచిన వెంబడే మనోహర్ రెడ్డి ప్రాజెక్టు గూర్చి పదే పదే చర్చించారు. ఎమ్మెల్యే పట్టువదలని విక్రమార్కుడిలా మా వెంబడి పడి ఈ రోజు ప్రాజెక్టు సందర్శనకు తీసుకొచ్చారు .కాలువలు, తూములు పూర్తిగా పరిశీలించడం జరిగింది. ఈ ప్రాంత రైతులకు మేలు జరిగే విధంగా ప్రణాళికలు రచించి ప్రభుత్వానికి అందజేస్తాం. మరమ్మతులకు సూమరు10- 15 కోట్లు ఖర్చు అయ్యే అవకాశం ఉంది.ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం.ఈ ప్రాంత రైతులకు సాగు నీరు అందించే విధంగా కృషి చేస్తాం. ప్రాజెక్టును సందర్శించిన వారిలో ఎమ్మెల్యే వెంబడి నీటి పారుదల శాఖ అధికారులు సీఈ ధర్మ , రంగా రెడ్డి, ఈఈ సుందర్ ,డీఈ కిష్టప్ప నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఎసీబి వలలో అవినీతి అధికారి

రాజేంద్రనగర్, జూలై 5(జనం సాక్షి)

రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి 11వ సర్కిల్ యందు అసిస్టెంట్ ఇంజనీర్ అధికారి ఎల్. బలవంత రెడ్డి అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డాడు. శుక్రవారం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో రూ.15 లంచం తీసుకుంటుండగా ఎసిపి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సంతోష్ నగర్‌కు చెందిన కాంట్రాక్టర్ ముజాఫరుద్దీన్, రాజేంద్ర నగర్ (59)లోని ఆదర్శ్ నగర్ కాలనీలో సిసి రోడ్ల బిల్లు మంజూరు చేయడం కోసం రూ.24 వేలు డిమాండ్ చేశారని, అంగీకరించిన వ్యక్తి రూ.15 వేలు మాత్రమే ఇస్తానని చెప్పిడంతో శుక్రవారం కార్యాలయంలోనే తీసుకుంటానని అన్నారని, ఈలోపు బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో వారు కాపు కాసి రూ.15 వేలు తీసుకుంటుండగా ఎఈ బలవంత్ రెడ్డి ఏసీబి అధికారులకు పట్టుబడ్డాడు. గతంలో కూడా వివిధ కాంట్రాక్టర్ల విషయంలో బిల్లుల మంజూరు కై డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపణలు ఉన్నాయి.

విదేశీ విద్యా రుణాలు వెంటనే మంజూరు చేయాలి

ముఖ్యమంత్రికి, ఐటీ శాఖ మంత్రి వర్యులుకి పోస్ట్ కార్డ్స్ వినతులు

మహేశ్వరం, జూలై 5 (జనం సాక్షి)

తెలంగాణ బ్రాహ్మణ స్త్రీ శక్తి సభ్యులు సమావేశమై బ్రాహ్మణ సమాజ సంక్షేమం గురించి చర్చించారు.ఈ సమావేశంలో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వివిధ పథకాలగురించి .ప్రధానంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న విదేశీ విద్యా రుణాల గురించి చర్చించారు. ఉన్నత చదువుల కోసం వెళ్లిన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.పోస్ట్ కార్డ్ ఆందోళనను టీబీ ఎస్ఎస్ఎస్ ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, స్త్రీ శక్తి వ్యవస్థాపక అధ్యక్షురాలు తాడికొండ అనురాధ ముందుకు తీసుకు వెళుతున్నారు.ఇందులో బాగంగా నేడు అల్కాపురి నందు స్త్రీ శక్తి సభ్యులు పోస్ట్ కార్డ్‌లు ద్వార మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు కి పరిషత్ కు నిధులు కేటాయించాలని పోస్ట్ కార్డ్స్ వినతి చేసారు. ఈ కార్యకమములో స్త్రీ శక్తి సభ్యులు వి.రాజేశ్వరి, ప్రత్యూష హరి, జె.శ్రీలక్ష్మి, కె.సీతా కుమారి, డి.అరుణ, ఎం.సత్యవతి, జె.కళ్యాణి ఎన్.రాధిక, కె.రాజలక్ష్మి, సి.శిరీష, ఎ.మాధవాయి, వి.శ్రీలత, ఎ.సారిక,శ్రావణి మరియు రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసిలో అవినీతి తిమింగలం

- సర్కిల్ -18లో ఏసిపి లీలలు
- కూల్చేది వారే..కట్టిచ్చేది వారే
- చక్రం తిప్పుతున్న ఏసిపి

ఖైరతాబాద్, జూలై 05 (జనం సాక్షి) :

అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన అధికారులే అక్రమ మార్గంలో పయనిస్తుంటే ఆకాశమే హద్దుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. జిహెచ్ఎంసి ఖైర తాబాద్ జోనల్ పరిధిలోని సర్కిల్ -18లో నిబం ధనలకు విరుద్ధంగా పలు భవనాలను నిర్మిస్తున్నారు.సర్కిల్ -18లో టౌన్ ప్లానింగ్ విభాగంలో అడిగే వారు లేరని ఏసీపీ సంపత్ అక్రమార్చనకు అలవాటు పడడంతో నిర్మాణదారులు నిబంధ నలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్న ఇవిఏమీ పట్టించుకోకుండా నోటీసులు ఇచ్చి అందినంత దండుకుంటున్నట్లు పలు ఆరోపణలు వెలువెత్తు తున్నాయి. గత నాలుగు నెలల క్రితం జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 92 లో నివాస సముదాయంలో జిహె చ్ఎంసి అనుమతి లేకుండా వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారు. దీనిపై సర్కిల్ 18 ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఏసిపి సంపత్‌కు సూచించడంతో హుటా హుటిన వెళ్లి 4 రంద్రాలు చేసి తప్పుడు రిపోర్టుని ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. సదరు అక్రమ నిర్మాణదారుడు హుటాహుటిన ఏసిపి సంపత్ ను కలిసి తన నిర్మాణానికి సహక రించాలని కోరడంతో సదరు అధికారి 2 నెలలు నిర్మాణం చేపట్టొద్దని చెప్పాడు. ఇక దాని తర్వాత ఏసిపి సంపత్ సదరు నిర్మాణదారునితో కుమ్మక్కై లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకుంటున్నట్టు సమాచారం. కూల్చేది వారే.. ముడుపులు ఇస్తే కట్టిచ్చేది వారే... అవ్వడంతో అక్రమ నిర్మాణ దారులు నేరుగా ఏసీపీని కలిసి తమ భవన నిర్మా ణాలను యదేచ్ఛగా చేపడుతున్నారు. వీటి పైన ఆర్టిఐ సభ్యులు గానీ, మీడియా వారు అడిగితే నిర్లక్ష్య ధోరణితో సమాధానం చెప్పడమే కాకుండా మీ ఇష్టం ఉన్నట్లు రాసుకోండి అని దురుసుగా ప్రవ ర్తించడం గమనార్హం. సర్కిల్ -18లో అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన సెక్షన్ ఆఫీసర్ లేకపోవడంతో ఏసిపి చక్రం తిప్పుతున్నాడు. జిహెచ్ఎంసి అనుమతులుతో కట్టిన భవన యజమానులు అదనపు అంతస్తు కోసం కార్యాలయానికి వచ్చి కలిస్తే టీడిఆర్ ఆప్షన్ చెప్పకుండా తనకు ఎంతో కొంత ఇస్తే తెర వెనుక సాయం అందిస్తానని మాట ఇస్తుండడంతో భవన యజమానులు టీడిఆర్ కొనుగోలు చేయకుండా అక్రమ నిర్మాణాలను చేప దుతున్నారు. దీంతో జిహెచ్ఎంసి ఖజానాకు కోట్లా ది రూపాయలు రావలసిన రుసుముకు స్వయంగా జిహెచ్ఎంసి అధికారి కన్నం పెట్టడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సదర్ ఏసిపి కార్యాలయంలో విధుల కంటే కలక్షన్ల మీదనే మోజుతో నిత్యం బయటనే తిరుగుతుండడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. సామాన్య ప్రజలు కలవడానికి ఉన్నతా ధికారులు కేటాయించిన 3 గంటల నుంచి 5 గంటల వరకు సమయము ఇవ్వకుండా కేవలం ధనార్చనే ధ్యేయంగా పెద్దపెద్ద హోటల్‌లో భవన నిర్మా ణ దారులతో సెటిల్మెంట్ చేస్తున్నట్టు విశ్వస నీయ మైన సమాచారం.ఇప్పటికైనా జోనల్ కమిష నర్ అనురాగ్ జయంతి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి ఏసిపి సంపత్ చేస్తున్న అక్రమాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరు తున్నారు.

రోడ్డు విస్తరణ పనులను పకడ్బందీగా చేపట్టండి

శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

శేరిలింగంపల్లి, జూలై 05 (జనంసాక్షి) :

శేరిలింగంపల్లి జోనల్ కమిషనరేట్ పరిధిలోని ప్రధాన రహదారులు, కూడళ్ల విస్తరణ పనులను వేగాంతంగా చేపట్టి పూర్తి చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రోడ్డు విస్తరణ కోసం బెటాలియన్ మెయిన్ గేట్ నుండి తాహెర్‌విల్లే రోడ్డు వరకు శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేసేందుకు అనుమతిని మంజూరు చేయాలని పోలీస్ బెటాలియన్ కమాండెంట్‌కు లేఖను రాయాల్సిందిగా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశాలను జారీ చేశారు. ప్రధాన జంక్షన్ ల ఇంప్రూవ్‌మెంట్ పనులు చేపట్టేందుకు భూసేకరణ కోసం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని, ప్రభావిత ప్రాంతంలోని దుకాణం లేదా ఇంటి యజమానులను సంప్రదించాలని టౌన్ ప్లానింగ్ విభాగానికి సూచించారు. శ్మశాన వాటికలను సామాన్య ప్రజానీకం వినియోగించుకుంటున్నారా లేదా అనే అంశంపై వెంగళ్రావునగర్ డివిజన్ కార్పొరేటర్‌తో చర్చించాలని ఇంజినీరింగ్ విభాగానికి సూచించారు. ఇదే విషయాన్ని ఇంజినీరింగ్ విభాగం అధికారులు వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్‌తో చర్చించగా, శ్మశాన వాటికను సామాన్య ప్రజానీకం వినియోగించుకుంటున్నారని, పరిపాలన అనుమతి కోసం ప్రతిపాదనలు పంపవచ్చని ఆమె తెలియజేశారు. జోనల్ కమిషనర్ వెంట యూసఫ్ గూడ సర్కిల్ డిసి సేవ ఇస్లావత్, ఈఈ రాజ్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ కవిత, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాణి, రోడ్ వైండనింగ్ డిసిపి గణపతి తదితరులు ఉన్నారు.

ఉద్యమాలే ఊపిరిగా ముందుకు నడిపిద్దాం

కొడంగల్ జులై 05(జనం సాక్షి)

రేవల్యూషనరి విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొడంగల్ స్థానిక కార్యాలయం వద్ద ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బీమా రాజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు రవి శంకర్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థుల ఉద్దేశించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 జులై 5 ఆర్ఎస్‌యు ఆవిర్భవించిందని 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందని తెలిపారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణకు ఉద్యమాలు ఊపిరిగా ముందుకు నడిపిస్తున్నామన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణతో పాటు ప్రభుత్వ నిబం కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించింది అని తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు కులాలతో సంబంధం లేకుండా ఎటువంటి ఫీజులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన ప్రాథమిక స్థాయి విద్య వరకు అందించాలనేది ఆర్ఎస్‌యు డిమాండ్ అందుకు రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బీమా రాజు, రాష్ట్ర కార్యదర్శి సురేష్,రాష్ట్ర సలహాదారులు శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలు, సహాయ కార్యదర్శి కాంత్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు చంద్ర కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను దుర్భాషలాడటం సిగ్గుచేటు..!

- మాజీ ఎమ్మెల్యే చెప్తే పనులు ఎలా చేస్తారు
- రాజకీయం చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్న డిఈ మహేష్

మల్కాజిగిరి,జూలై 5 (జనంసాక్షి)

మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా దుర్భాషలాడటాన్ని గౌతమ్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. గురువారం మౌలాలిలో అభివృద్ధి పనులు పరిశీలించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే పై మౌలాలి కి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా దుర్భాషలాడడం సిగ్గుచేటు అన్నారు.ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే ఎక్కడికైనా వెళ్తారని ఓటమి జీర్ణించుకోలేని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఉద్దేశపూర్వకంగా అధికారులతో చెప్పి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మౌలాలి రోడ్డు సమస్యపై గత కొంతకాలంగా ఎమ్మెల్యే నాయకులు, కాలనీవాసులు తో కలిసి సమస్య పరిష్కరించాలని జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే చెప్పగానే డిఈ మహేష్ ఎలా పనులు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రస్తుత ఎమ్మెల్యే చెప్పిన పట్టించుకోకుండా అధికారులు ఓడిపోయిన ఎమ్మెల్యేతో రాజకీయాలు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. మైనంపల్లి హనుమంతరావు ఇప్పటికీ తానే ఎమ్మెల్యే అనుకుంటున్నారని ప్రజలకు అభివృద్ధి చేస్తే తాము ఏమీ అడ్డుకోమని గెలుపొందిన వారిని కూడా గుర్తించాలని పేర్కొన్నారు. అధికారులు రాజకీయం చేస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అనంతరం సీనియర్ నాయకులు రాము యాదవ్ మాట్లాడుతూ.డిఈ మహేష్ రాజకీయం చేస్తూ అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నాడని అన్నారు.గత కొంతకాలంగా అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తే నిధులు లేవని కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదని కుంటి సాకులు చెప్పిన డీఈ మాజీ ఎమ్మెల్యే చెప్పగానే ఎలా పనులు ప్రారంభించారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు అభివృద్ధి పనుల విషయంలో జాప్యం చేస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య,జేఏసీ వెంకన్న, జీకే హనుమంతరావు, ఉపేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చిందం శ్రీనివాస్, ఉస్మాన్, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
06 జూలై 2024

సాగునీటి సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి
రాష్ట్రస్థాయి నీటిపారుదల శాఖ ప్రత్యేక సమావేశం

వనపర్తి బ్యూరో జులై 05 (జనంసాక్షి)

సాగునీటి సమస్యల సత్వర పరిష్కారాన్ని దృష్టిలో ఉంచుకొని గురువారం రాత్రి రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సాగునీటి సమస్యలపై అధికారులతో చర్చించారు. ఏదుల రిజర్వాయర్ ద్వారా బుద్ధారం కుడి, ఎడమ కాలువల పటిష్ట పరచడం ద్వారా 25 వేల ఎకరాల ఆయకట్టు పెరగడంతో పాటు భవిష్యత్తులో రిజర్వాయర్ల నుంచి నీటిని తీసుకునేందుకు కూడా వీలుగా ఉంటుందని దీనిపై దృష్టి సారించగలరని ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డి5, డి8 కాలువల వెడల్పును పెంచాలని వెడల్పు తక్కువగా ఉండటం ద్వారా రైతులకు కావలసినంత నీరు అందడం లేదని అధికారులు దృష్టి సారించి కాలువలు! వెడల్పుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.బుద్ధారం లెఫ్ట్ కెనాల్‌ను పెంచాలని దాంతో చిట్యాల, అచ్యుతాపురం, జగత్ పల్లి వరకు సాగునీరు అందుతుందని ఈ కెనాల్‌పై దృష్టి సారించాలని దాంతో మరింత ఆయకట్టు పెరుగుతోందని రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన సూచించారు. ఖిల్లా ఘనపురం మండలంలోని ఘనపసముద్రం గోపాల్పేట మండలంలోని బుద్ధారం రిజర్వాయర్లకు బడ్జెట్ కేటాయించి ఈ సంవత్సరంలో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.ఖాన్ చెరువు కెనాల్ ను వెంటనే

పూర్తి చేసి పెద్దగూడెం వరకు సాగునీరు అందించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కాశీం నగర్ మినీ లిఫ్ట్‌ను పూర్తి చేసి చందాపూర్ గ్రామ ఆయకట్టును పెంచేందుకు తగిన బడ్జెట్ను కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. బుద్ధారం రైట్ కెనాల్ నుంచి ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని సోలిపూర్, ఉప్పరపల్లి, సూరాయపల్లి తదితర గ్రామాలకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఖిల్లా ఘనపురంలోని మామిడిమాడ నేరేడుచెర్వు బ్యాలెన్స్ రిజర్వ్ వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు. బుద్ధారం రైట్ కెనాల్‌కు అనుసంధానంగా ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా 25 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.32 కోట్లతో వెంటనే టెండలను పిలవాలని ఆయన అధికారులను కోరారు. కెఎల్ఐ మెయిన్ లెఫ్ట్ కెనాల్ 'ప్యాకేజ్ 29' 42వ కిలోమీటర్ వద్ద క్రాస్ రెగ్యులేటర్ ఏర్పాటు చేయాలని దాంతో బుద్ధారం కూడి ఎడమ కాలువలకు నీరు పుష్కలంగా వస్తుందని దాని ఏర్పాటుపై దృష్టి సారించాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కర్నే తండా లిఫ్ట్‌కు సంబంధించి సబ్ స్టేషన్ ఫైల్ వెంటనే పరిశీలించి సబ్ స్టేషన్ ను ప్రారంభించాలని ఆయన అధికారులకు సూచించారు. బుద్ధారం కుడి కాలువ, బుద్ధారం ఎడమ కాలువ, కర్నె తాండ, బుద్ధారం రిజర్వాయర్, ఘనపసముద్ర రిజర్వాయర్, బండ రవిపాకుల, కొంకలపల్లి సంబంధించిన భూ సేకరణ కు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన సూచించారు.కానాయపల్లి శంకర సముద్రం రిజర్వాయర్ కు సంబంధించిన రైతుల భూ సేకరణకు సంబంధించిన నిధులను మంజూరు విషయాన్ని వెంటనే పూర్తిచేస్తే ఆ రిజర్వాయర్ ద్వారా పెద్దమందడి మండలంలోని మోజెర్ల వెల్టూర్ బలిజపల్లి కన్మనూర్ గ్రామాలతో పాటు పలు గ్రామాలకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులకు కెనాల్లకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్న అధికారులు వెంటనే వాటిపై దృష్టి సారించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గల శాసనసభ్యులు, నీటిపారుదల శాఖ ఈఎంసీలు, చీఫ్ ఇంజనీర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలి
జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి బ్యూరో జులై 05 (జనంసాక్షి)

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు జులై 15 లోపల పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై జిల్లా విద్యా శాఖ అధికారి, ఇంజనీరింగ్ అధికారులు మల్లయ్య, దేశ్యా నాయక్, శ్రీనివాస్, ఏఈలతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా ఒక్కో శాఖ ద్వారా చేపట్టిన మౌలిక సదుపాయాల పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెండు మూడు రోజుల్లో మంచి నీరు, విద్యుత్, ఫ్యాన్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. డబ్బులు రాలేవు అని పనుల్లో నిర్లక్ష్యం చేయకూడదనీ, పని పూర్తి అయిన వెంటనే పేమెంట్ చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు, టీజీఈడబ్లుఐడిసి ద్వారా చేపడుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాటశాల కింద 329 పాఠశాలలను ఎంపిక చేసి మరమ్మతులు చేపట్టగా ఇప్పటి వరకు 270 పాఠశాలలు పూర్తి అయ్యాయని మిగిలిన వాటిని గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జులై, 15 వరకు గడువు ఉందని ఆ లోపల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు పూర్తి కావాలని ఆదేశించారు. జిల్లా విద్యా అధికారి గోవిందరాజులు, పంచాయతీ రాజ్ ఈఈ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమవుతున్న అసైన్మెంట్ ల్యాండ్

- కౌలు పేరుతో పేదల భూములు స్వాహా
- అడ్డదారిలో రిజిస్ట్రేషన్‌లు ఆపై క్రయవిక్రయాలు
- లబోదిబోమంటున్న అసైన్మెంట్ భూ బాధితులు

హన్మకొండ జూలై 05 (జనం సాక్షి)

తరతరాలుగా సంపన్న వర్గాల వారికి ఊడిగం చేస్తూ బానిసత్వంలో మగ్గిపోతున్న నిరుపేదలకు జీవనాధారం కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపడం కోసం చాలా యేళ్ల క్రితం పంపిణీ చేసిన అసైన్మెంట్ భూములు నేడు అన్యాక్రాంతమవుతున్నాయి.ఇప్పటికే యాభై శాతానికి పైగా పేదల భూములు చేతులు మారాయి. తెర మీద కౌలు పేరు చెబుతూ తెర వెనుక గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ ల ప్రక్రియ యధేచ్ఛగా కొనసాగుతోంది.మండలంలోని కాసాల గ్రామంలో గల సర్వే నెంబర్ 336,474 లలో వందల ఎకరాల్లో అసైన్మెంట్ భూమి ఉంది. గత యాభై యేళ్ళుగా నిరుపేద రైతులు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న అసైన్మెంట్ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. పట్టాభూముల ధరలు ఆకాశన్నంటుతుండటంతో అటు బడా భూస్వాములు, ఇటు రియల్ ఎస్టేట్ వ్యాపారుల దృష్టి అసైన్మెంట్ భూముల వైపు మళ్ళింది. ఆర్థికంగా ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న బక్కచిక్కిన రైతులను టార్గెట్ చేస్తూ వారికి నయానో బయానో ముట్టజెప్పి భూములు ఆక్రమిస్తున్నారు. పేదల అవసరాలను తమకు అనుకూలంగా మార్చుకుని వారి జీవనాధారమైన భూములను కొల్లగొడుతున్నారు. కౌలుకు తీసుకుంటున్నామంటు వారిని నమ్మించి వారి చేత స్టాంపు పేపరు వ్రాయించుకుని అధికారుల కళ్లుగప్పి రికార్డులు మార్చేస్తున్నారు. కబ్జాలో మేమే ఉన్నామంటూ అధికారులను బురిడీ కొట్టించి యధేచ్ఛగా వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ఆపై దొంగచాటుగా వాటిని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. నాడు పచ్చని పంటలతో కళకళలాడే భూములు నేడు సిమెంటు పలకలతో దర్శనమిస్తున్నాయి.

పరిసరాల పరిశుభ్రతపై నిర్లక్ష్యం వద్దు

- సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు చర్యలు చేపట్టండి
- పెబ్బేర్‌లో పర్యటించిన ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పెబ్బేరు జూలై 5 (జనం సాక్షి)

సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు దరి చేరకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పెబ్బేరు మునిసిపల్, మండల పరిధిలోని గుమ్మడం, యాపర్ల గ్రామాల్లో ఉదయాన్నే పర్యటించి డ్రైడే నిర్వహణను స్వయంగా పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతపై అధికారులు నిర్లక్ష్యం విడాలని, ప్రజలను చైతన్యపరిచేందుకు ముందుండాలన్నారు. పరిసరాల్లో నిలువ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులు ,ఆశా కార్యకర్తలకు సూచించారు.. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్‌లో శానిటేషన్ పనుల్ని పరిశీలించారు. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. శానిటేషన్ సిబ్బంది అటెండన్స్ రికార్డులను పరిశీలించారు. పరిసరాల్లో నీటి నిల్వ, పాత టైర్లు

తీసివేయాలని సూచించారు. ప్రత్యేక అధికారులు వారానికి రెండు సార్లు పర్యటించి పారిశుధ్యం బాగుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. చెత్త పాత డబ్బాలు, కుండల్లో నిలువ ఉన్న నీటిని పడేయాల్సిందిగా ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడి, ఆశా వర్కర్లు ప్రజలకు డ్రై డేపై అవగాహన కల్పిస్తున్నారా? లేదా అని ప్రజలతో ఆరా తీశారు. అనంతరం గుమ్మడం, యాపర్ల గ్రామాల్లో డ్రై డే సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు, పరిసరాలు ఎలా ఉన్నాయి అనే విషయాలు పరిశీలించారు. వర్షాకాలంలో పరిసరాలు, మిద్దెల మీద పాత టైర్లు, కుండలు, కొబ్బరి చిప్పలు, రోళ్ళు, బాటిల్ యొక్క మూతలు వంటి వాటిలో వర్షపు నీరు చేరడం వల్ల వాటిలో దోమలు గుడ్లు పెట్టి దోమల వ్యాప్తి శరవేగంగా జరుగుతుందన్నారు. దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అందువల్ల నిలువ నీరు ఉండకుండా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. డ్రై డే రోజున పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడి, ఆశ వర్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశీలించడమే కాకుండా ప్రజలకు డ్రై డే, దోమల వ్యాప్తి ఎలా జరుగుతుందో వివరించాలన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ గంగువార్ యాపర్ల గ్రామ పంచాయత్ భవనాన్ని సందర్శించారు. గ్రామ పంచాయతీకి కి సంబందించి అన్ని రకాల రికార్డులను పరిశీలించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన

మండల పరిధిలోని గుమ్మడం, యాపర్ల గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఇంచార్జ్ కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మరుగుదొడ్లు, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్లు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఇళ్ల దగ్గర పరిశుభ్రత పాటించాలన్నారు. కలెక్టర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రెస్వామి, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, ఎంపీడీవో రవీందర్, పంచాయతీరాజ్ నాయుడు ఎంపీఓ రోజా, ఎంఈఓ జయరాములు, ఆయా వార్డు కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

జిల్లా పరిషత్ బాధ్యతలను స్వీకరించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి బ్యూరో జులై 05 (జనంసాక్షి)

జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ గడువు జులై 4తో ముగియడంతో నిబంధనల ప్రకారం శుక్రవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్‌లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యాదయ్య సంతకాలు చేయించి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో పరిచయం చేసుకొని సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2023-24 బడ్జెట్ కేటాయింపులు, ఖర్చు, మిగిలిన బడ్జెట్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహిస్తానని తెలియజేశారు. జడ్పిసిఈఓ యాదయ్య, డిప్యూటీ సిఈఓ రామ మహేశ్వర్ రెడ్డి, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- డెంగ్యూ , సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోండి
- ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

డెంగ్యూ , సీజనల్ విష జ్వరాలు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం "డ్రై డే" కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ పట్టణం లోని జగ్జీవన్ రాం నగర్ లో డ్రెన్‌లను , కాలనీలోని ఇళ్ల పరిసరాలను పరిశీలించారు. డ్రెన్‌లు మురుగు నీరు ప్రవహించేలా పరిశుభ్రం చేయాలని, దోమలు వృద్ధి చెందకుండా పాగింగ్ స్ప్రే, బ్లీచింగ్ ఉపయోగించి నివారణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలు ఇంటి ఆవరణలో, పరిసర ప్రాంతాల్లో చెత్త చెదారం రోడ్లపై వేయ వద్దని సూచించారు. మున్సిపల్ చెత్త సేకరణ ఆటో వాహనం మీ ఇల్లు వద్దకు వస్తుందా అని కాలనీవాసులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా, ఈ దినం విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్లలో ఉన్న కూలర్లు, పూల కుండీలు, టైర్లు, కొబ్బరి బోండాలు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఇంటిని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి కలెక్టర్ సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించారు. కమ్యూనిటీ హాల్‌లో లైటింగ్, డోర్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ శానిటేషన్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోవర్ధన్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటా
సిఎం రేవంత్ రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

కోస్గి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతల గోవర్ధన్ రెడ్డి మరణవార్త విని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పోతిరెడ్డిపల్లి చేరుకుని గోవర్ధన్ రెడ్డి పార్థివ దేహంపై పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోస్గి సందర్శించి గోవర్ధన్ రెడ్డి మరణించిన సమాచారం తెలిసి ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఆకుటుంబానికీ అండగా ఉంటానని తెలిపారు.

మృత్యువుకు దారి..పేట రహదారి

- అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు
- ప్రాణాలుగాల్లో కలుస్తున్న పట్టించుకోని అధికారులు

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డు వెడల్పు రహదారి మృత్యువుకు రహదారిగా మారింది.రోడ్డు వెడల్పు పనులు సింగారం శివారు నుంచి యాదగిర్ రోడ్డులోని అయ్యప్ప స్వామి గుడి వరకు ఇటు సత్యనారాయణ చౌరస్తా నుంచి దామమరి గిద్ద రోడ్డు పట్టణ శివారు వరకు డబుల్ రోడ్డు విస్తరణ జరిగింది.మధ్యలో డివైడర్,వాటర్ఫై లైట్లు ఏర్పాటు ఘనంగా చేశారు. కానీ ఫుట్ పాత్ నిర్మించకుండా వదిలేశారు. అలాగే యువ్ టర్న్ ల వద్ద కనీసం బోర్డు సూచికలు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించి నేటికీ పూర్తి చేయకపోవడం శోచనీయం.దాంతో పాటు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని విమర్శిస్తున్నారు. రోడ్డు పైనే వాహనాలు ఆపినా పట్టించుకునే నాథుడు లేడు.వాహనాల స్పీడు నియంత్రించే చర్యలు లేవు.దాంతో వాహనాలు విపరీతమైన వేగంతో నడిపిస్తుండడంతో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి.అయిన అధికారులకు పట్టింపు లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రమాదాలు నివారించేందుకు అధికారులు అప్రమత్తం కావాలని కోరుతున్నారు. అందుకోసం వెంటనే ఫుట్ పాత్ ఏర్పాటు చేయాలని, రోడ్డు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని,పట్టణంలో వాహనాల అధిక స్పీడ్ నియంత్రించాలని, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రూపు రాజకీయాలతో పార్టీని నాశనం చేయొద్దు

- డిసిసి అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ వైఖరి సరైంది కాదు
- ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై నిందలు వేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు
- పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, పుర చైర్మన్ మహేష్, సమన్వయ కర్త లక్కాకుల సతీష్

వనపర్తి బ్యూరో, జూలై 05 (జనంసాక్షి)

వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నంది హిల్స్‌లో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వనపర్తి పట్టణంలో భారీ బహిరంగ సభ పెట్టి రేవంత్ రెడ్డి సమక్షంలో మేము కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగిందన్నారు. ఎలక్షన్లో ఒక సంవత్సరం ముందు చిన్నారెడ్డిని ప్రత్యేకంగా హైదరాబాదులో బ్రహ్మచారి ఇంట్లో కలిసి నాలుగు గంటలసేపు వనపర్తి నియోజకవర్గం గురించి చర్చించడం జరిగిందన్నారు. ఆ సమయంలో చిన్నారెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు నా వల్ల కాదు ఎవరినైనా కొత్త వ్యక్తిని తీసుకురండి మనం ముందరవుండి నడిపిద్దామనీ అని చెప్పారని తెలిపారు. ఆ సందర్భంలో మెఘా రెడ్డిని పేరును ప్రస్తావించగా అలాంటి వ్యక్తి మన పార్టీలకు వస్తే మనకు చాలా మంచిదని అన్నారనీ చెప్పారు. వీలైనంత తొందరలో కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురండి ఆయనకు టికెట్ ఇచ్చి మనం ముందుండి గెలిపించుకుందామని చెప్పారని తెలిపారు. మేఘా రెడ్డి రాజకీయాలకి దూరంగా ఉండాలనుకునే వ్యక్తిని ఆయన దగ్గర చర్చించి ఒప్పించడం



జరిగిందన్నారు. అలాంటి వ్యక్తి మేఘా రెడ్డి పైన మీరు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారు అది కరెక్ట్ పద్ధతి కాదనీ అన్నారు. మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి నేను పెద్దోడిని మీరు చిన్నోళ్ళు అని అంటున్నాడనీ అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం జరిగిందనీ ఇచ్చిన తర్వాత వనపర్తి నియోజకవర్గ ప్రజలు మేఘా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకున్నారని అన్నారు. చిన్నారెడ్డికి ఎమ్మెల్యే టికెట్టు ఇచ్చి మళ్లీ వెనక్కి తీసుకోవడంలో ప్రజల్లో బలం లేదని సర్వే ప్రకారం ఎమ్మెల్యే టికెట్ మేఘా రెడ్డికి ఇచ్చారని చెప్పారు. ప్రజలకు న్యాయం చేస్తాడనే ఉద్దేశంతోనే మేఘా రెడ్డిని గెలిపించారని ప్రజలు అలాంటి వ్యక్తిని చిన్న పెద్ద అని తేడా లేకుండా మేఘా రెడ్డి అందర్నీ కలుపుకొని పోయి వనపర్తి అభివృద్ధి పైన ఫోకస్ పెట్టడం జరిగిందన్నారు. అలాంటి వ్యక్తి పైన మీరు నిందలు వేయడం కరెక్ట్ కాదనీ గతంలో ఎన్నోసార్లు మేఘా రెడ్డి పార్టీలో ఏ విషయాలు ఉన్నా మేము కలిసి మాట్లాడుకుంటామని అన్నారని గుర్తు చేశారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మీరు జిల్లా అధ్యక్షునిగా అందర్నీ కలుపుకొని పోవాలి కానీ ఒక టిఆర్ఎస్ పార్టీ మీటింగ్‌కు మీరు అటెండ్ కావడం కరెక్ట్ కాదన్నారు. మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ సభ్యుడివ కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత మీకు ఎక్కడ ఉంది మీ పార్టీ గురించి మీరు మాట్లాడుకోండి ఏమైనా చేసుకోండి కానీ మా పార్టీ వ్యవహారాల గురించి మీకెందుకు మీరు ఏమన్నా కాంగ్రెస్‌లో చేరారా అని ప్రశ్నించారు. ఇలాంటి రాజకీయాలు కరెక్ట్ కాదనీ మీరు ఒక కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హుందాగా ఉండి కక్షపూరిత రాజకీయాలు చేయకండనీ అందర్నీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీలో ఏమన్నా సమస్యలు ఉంటే అధిష్టానంతో మాట్లాడి తీర్చాలని అన్నారు. మీ గ్రూపు రాజకీయాలు చేసుకుంటూ కాంగ్రెస్ కార్యకర్తలను కన్ఫ్యూజ్ చేయకండనీ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, సుమిత్ర యాదగిరి, జయసుధ మధు గౌడ్, లక్ష్మీ రవి యాదవ్, నక్క రాములు, జంపన్న సత్యమ్మ, శరవంద చంద్రమౌళి మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ చీర్ల రాములు చీర్ల అంజి సాగర్ రాములు యాదవ్ రంజిత్ కుమార్ రాజసింహారెడ్డి యూసుఫ్ ఖాన్ సుక్కరాజు మోహన్ రాజ్ దేవన నాయుడు ఆర్ బి రవి సాగర్ శశాంక్ సాగర్ నరేష్ సాగర్ కార్తీక్ తాడపత్రి శంకరయ్య కందికోట శీను ఫజల్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

అయన్ రాండ్- ఆర్కిటెక్ట్ ఆఫ్ ఆబ్జెక్టివిజం

ఆధునిక ఆలోచనపై అయన్ రాండ్ ప్రభావం



అయన్ రాండ్ ఒక రష్యన్-అమెరికన్ రచయిత్రి మరియు తత్వవేత్త, ఆమె నవలలకు ఆబ్జెక్టివిజం అనే తాత్విక వ్యవస్థను అభివృద్ధి చేయటం ద్వారా ప్రసిద్ధి చెందింది. అయన్ రాండ్ 1905 ఫిబ్రవరి 2 న రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో అలీసా జినోవివ్నా రోసెన్‌బామ్‌గా జన్మించారు. ఆమె పెట్రోగ్రాడ్ విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్రం మరియు చరిత్రను అభ్యసించింది. తదుపరి 1926లో యునైటెడ్ స్టేట్స్‌కు వలస వెళ్లింది, అక్కడ ఆమె రచన మరియు స్క్రీన్ రైటింగ్ వృత్తిని కొనసాగించింది.

అమెరికా మరియు ఐరోపాలలో అయన్ రాండ్ యొక్క రచనల ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. ఆమె ఆలోచనలు అమెరికాలో రాజకీయ మరియు ఆర్థిక పరమైన ప్రభావం చూపించింది, ముఖ్యంగా స్వేచ్ఛావాద మరియు సంప్రదాయవాద వర్గాలలో ఈ ప్రభావం లోతుగా విస్తరించింది. ఐరోపాలో కూడా ఆమె ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. సామూహిక, సంక్షేమ-ఆధారిత కోణాల నుండి ప్రతిఘటనను ఎదుర్కొంటున్నప్పుడు స్వేచ్ఛా-మార్కెట్ మద్దతుదారుల ఆమోదం ఉంటుంది. వివిధ స్థాయిలలో ఆమోదం ఉన్నప్పటికీ, వ్యక్తిగత హక్కులు మరియు స్వేచ్ఛా మార్కెట్ల కోసం ఈమె యొక్క వాదం ప్రపంచవ్యాప్తంగా చర్చను ప్రేరేపించింది, అంతేకాకుండా కొంగ్రొత్త ఆలోచనను రేకెత్తించింది . ఇది ఇప్పటికీ కొనసాగుతూనే వుంది. అమెరికా యూరోప్ లు అయన్ రాండ్ విధానాలు అప్పట్లోనే తొందరగా ఆకళింపు చేసుకోబట్టే చాలా అభివృద్ధి చెందిన దేశాలుగా అవతరించాయి అని చెప్పటం అతిశయోక్తి కాదు.

ప్రసిద్ధ నవలలు: "వి ది లివింగ్" (1936)- సోవియట్ రష్యా నేపథ్యంలో ఆమె ప్రచురించిన మొదటి నవల. రాజ్యానికి వ్యతిరేకంగా వ్యక్తి యొక్క పోరాటాన్ని చెప్తుంది. "గీతం" (1938) - "నేను" అనే భావన తెలియని భవిష్యత్తును అందించే డిస్టోపియన్ నవల. "ది ఫౌంటెన్‌హెడ్" (1943) ఈ నవల ఒక వినూత్న వాస్తుశిల్పి, హోవార్డ్ రోర్క్ జీవితాన్ని అనుసరిస్తుంది మరియు వ్యక్తివాదం యొక్క ఇతివృత్తాలను అన్వేషిస్తుంది. "అట్లాస్ ష్రగ్డ్" (1957)- రాండ్ యొక్క మాగ్నమ్ ఓపస్, ఇది ఒక డిస్టోపియన్ యునైటెడ్ స్టేట్స్ గురించి కథనం ద్వారా ఆమె తత్వశాస్త్రం యొక్క వివరణాత్మక వివరణను తెలియచేస్తుంది. ఆబ్జెక్టివిజం అనేది ఐన్ రాండ్ అభివృద్ధి చేసిన తత్వశాస్త్రం, ఇది హేతుబద్ధమైన వ్యక్తిగత హక్కులు మరియు లైసెజ్-ఫెయిర్ పెట్టుబడిదారీ విధానాన్ని తెలియచెబుతుంది. ముఖ్యంగా "ది ఫౌంటెన్‌హెడ్" మరియు "అట్లాస్ ష్రగ్డ్," మిలియన్ల కొద్దీ కాపీలు అమ్ముడయ్యాయి. ఇప్పటికీ అమ్ముడవుతూనే వున్నాయి. ఈ నవలలు ఆమె ఒక ముఖ్యమైన సాహిత్య కారిణిగా చరిత్రలో స్థానం సుస్థిరం చేసింది. రాండ్ యొక్క తత్వశాస్త్రం అమెరికన్ స్వేచ్ఛావాద మరియు సంప్రదాయవాద ఉద్యమాలపై తీవ్ర ప్రభావం చూపింది. మాజీ ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ అలాన్ గ్రీన్‌స్పాన్, సెనేటర్ రాండ్ పాల్ మరియు హౌస్ మాజీ స్పీకర్ పాల్ ర్యాన్ వంటి రాజకీయ నాయకులు రాండ్‌ను ప్రభావశీలి గా పేర్కొన్నారు. పరిమిత ప్రభుత్వం మరియు స్వేచ్ఛా మార్కెట్లపై ఆమె ఆలోచనలు లిబర్టేరియన్ పార్టీ మరియు రిపబ్లికన్ పార్టీలోని వర్గాల సూత్రాలకు దగ్గరగా ఉంటాయి.

రాండ్ యొక్క రచనలు కెనడియన్ విశ్వవిద్యాలయాలలో కూడా అధ్యయనం చేయబడ్డాయి. ఇంగ్లాండ్ లో కూడా రాండ్ యొక్క పుస్తకాలు బలమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ని అందించాయి. ఆమె ఆలోచనలు అకడమిక్ సర్కిల్‌లలో, ముఖ్యంగా రాజకీయ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం మరియు తత్వశాస్త్రానికి సంబంధించిన రంగాలలో బాగా లోతుగా చర్చించబడ్డాయి. ఇంగ్లాండ్ మాజీ ప్రధాన మంత్రి మార్గరెట్ థాచర్ కూడా రాండ్ నుండి ప్రేరణ పొందిన అంశాల ద్వారానే ప్రభావితమయ్యారు, ఆమె స్వేచ్ఛా మార్కెట్లను నొక్కిచెప్పే మరియు ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించే విధానాలను రూపొందించారు. యూకె లో పెరుగుతున్న స్వేచ్ఛావాద ఉద్యమం ఇప్పటికీ ఉంది, ఇది రాండ్ యొక్క ఆలోచనలను ఎక్కువగా ప్రభావం చూపిస్తుంది. ఈ ఆలోచన ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించింది .

అయన్ రాండ్ యొక్క ఆబ్జెక్టివిజం యొక్క తత్వశాస్త్రం ప్రభుత్వంలోని వివిధ అంశాలను, ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్‌లోని ప్రభుత్వాలను ప్రభావితం చేసింది. ఆర్థిక వ్యవస్థలో మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నెన్స్ అనే స్వేచ్ఛా-మార్కెట్ ప్రతిపాదకులను రాండ్ యొక్క ఆలోచనలు బలంగా ప్రభావితం చేశాయి. ఆమె అభిప్రాయాలు పన్ను సడలింపు, పన్ను తగ్గింపు మరియు ప్రైవేటీకరణ అని ఆలోచనలకు ఊతమిస్తాయి. 1980లలో అమెరికా ప్రెసిడెంట్ రోనాల్డ్ రీగన్ యొక్క ఆర్థిక విధానాలు, రీగానోమిక్స్ అని పిలుస్తారు, ఇది రాండియన్ సూత్రాలను ప్రతిబింబిస్తుంది. ఈ విధానాలు ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం, పన్నులను తగ్గించడం మరియు ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి పరిశ్రమలను నియంత్రించడంపై దృష్టి సారించాయి.

అసలు ప్రజా జీవితంలో తత్వశాస్త్ర ప్రభావాన్ని రెట్టింపు చేసిన ఆబ్జెక్టివిజం అంటే ఏంటి? ఇది ఆరు సూత్రాల సమ్మేళనం. ఒకటి "వాస్తవికత" స్పృహతో సంబంధం లేకుండా వాస్తవికత ఉనికిలో ఉందని, ఎవరి నమ్మకాలు, భావాలు లేదా కోరికలతో సంబంధం లేకుండా కేవలం వాస్తవాలు వాస్తవాలుగా చూడటం. ఈ సూత్రాన్ని "మెటాఫిజికల్ రియలిజం" అంటారు. రెండోది "కారణం" జ్ఞానాన్ని సంపాదించడానికి మరియు ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి కారణం ఒక్కటే అని చెప్తుంది. ఈ ఆబ్జెక్టివిజం విశ్వాసం మరియు భావాలను తిరస్కరిస్తుంది. ఇది తర్కం మరియు సాక్ష్యం-ఆధారిత ఆలోచనను నొక్కి చెబుతుంది. మూడోది "సెల్ఫ్ ఇంటరెస్ట్" హేతుబద్ధమైన నైతిక అహంభావం, మానవ చర్యకు మార్గదర్శక సూత్రం. ఆబ్జెక్టివిజం ప్రకారం, వ్యక్తులు తమ స్వంత ఆనందాన్ని తమ నైతిక ధర్మంగా కొనసాగించాలి. దీంట్లో పరోపకారం, ఇతరుల కోసం త్యాగం అనే ఆలోచన నైతికంగా తప్పుగా పరిగణించబడుతుంది. నాలుగోది "పెట్టుబడిదారీ విధానం" ఆబ్జెక్టివిజం ప్రకారం ఆదర్శవంతమైన రాజకీయ-ఆర్థిక వ్యవస్థ లైసెజ్-ఫైర్ పెట్టుబడిదారీ విధానం. ఈ వ్యవస్థ ఆస్తి హక్కులతో సహా వ్యక్తిగత హక్కులపై ఆధారపడి ఉంటుంది మరియు ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం లేకుండా పనిచేస్తుంది. ఉచిత మార్కెట్ వ్యక్తులు విలువ కోసం విలువను వర్తకం చేయడానికి అనుమతిస్తుంది, పాల్గొనే వారందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని రాండ్ నమ్మింది. ఐదోది "వ్యక్తిగత హక్కులు" ఆబ్జెక్టివిజం ప్రతి వ్యక్తికి జీవించే హక్కు, స్వేచ్ఛ మరియు ఆనందాన్ని విడదీయలేని హక్కులను కలిగి ఉంటుంది. ఈ హక్కులను పరిరక్షించడమే ప్రభుత్వ పాత్ర అయివుండాలి, ప్రభుత్వం వాటిని ఉల్లంఘించరాదు. ఆరోది "కళ మరియు సౌందర్యం" రాండ్ కళకు ఆబ్జెక్టివిస్ట్ సూత్రాలను కూడా వర్తింపజేస్తూ, "రొమాంటిక్ రియలిజం" కోసం తపనపడింది. కళ వాస్తవికత మరియు మానవ ఆదర్శాలను ప్రతిబింబిస్తుందని, జీవితాన్ని అది చేయగలిగిన విధంగా ఉండాలి అని ఆమె విశ్వసించింది.

1985లో అయన్ రాండ్ ఇన్స్టిట్యూట్ స్థాపించబడింది, ఇది ఎవరైనా ఔత్సాహికులు రాండ్ యొక్క తత్వశాస్త్రం మరియు రచనలను ప్రోత్సహిస్తుంది. అయన్ రాండ్ యొక్క నవలలు దశాబ్దాలుగా గణనీయమైన అమ్మకాలను సాగిస్తున్నాయి, ఈ అమ్మకాలు రాండ్ యొక్క ప్రపంచ ప్రజాదరణను ప్రతిబింబిస్తుంది. 1957లో మొదటిసారిగా ప్రచురించబడిన "అట్లాస్ ష్రగ్డ్" 7 మిలియన్లకు పైగా కాపీలు అమ్ముడైయ్యాయి, 1943లో ప్రచురించబడిన "ది ఫౌంటెన్‌హెడ్" 6.5 మిలియన్ కాపీలు అమ్ముడైయ్యాయి. 1938లో విడుదలైన "గీతం" అనే చిన్న నవల 4 మిలియన్లకు పైగా కాపీలు అమ్ముడయ్యాయి మరియు ఆమె మొదటి నవల "వి ది లివింగ్" (1936), 3 మిలియన్లకు పైగా కాపీలు అమ్ముడయ్యాయి. మొత్తంమీద, అయన్ రాండ్ యొక్కఫిక్షన్ రచనలు సుమారు 29.5 మిలియన్ కాపీలు అమ్ముడయ్యాయి, ఆమె నాన్ ఫిక్షన్ వర్క్స్ మరో 5 మిలియన్ కాపీలు అమ్ముడయ్యాయి, ఇప్పటికీ రికార్డు స్థాయిలో అమ్ముడవుతూనే వున్నాయి.

అయన్ రాండ్ కు భారతదేశంలో కూడా గణనీయమైన ఫాలోయింగ్ ఉంది, ఇక్కడ వ్యక్తివాదం, పెట్టుబడిదారీ విధానం మరియు ఆబ్జెక్టివిజంపై ఆమె ఆలోచనలు చాలా మంది పాఠకులతో ప్రతిధ్వనించాయి. నారాయణ మూర్తి భారతదేశంలోని అతిపెద్ద ఐటి కంపెనీలలో ఒకటైన ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, అయన్ రాండ్ రచనలు అతని ఆలోచనలపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయని చాలా సార్లు వివిధ ఇంటర్వ్యూ లలో పేర్కొన్నారు. అలాగే సినిమా ఇండస్ట్రీ కి చెందిన రాజమౌళి, ప్రభాస్, రామ్ గోపాల్ వర్మ లాంటి వారు, రఘురామ్ రాజన్, కిరణ్ మజుందార్ షా, గౌతమ్ అదానీ, అనిల్ అంబానీ లాంటి ప్రముఖ వ్యక్తులు అయన్ రాండ్ యొక్క వ్యక్తివాదం, స్వేచ్ఛా మార్కెట్లు పై ఆమె ఆలోచనలను ఫాలో అవుతుంటారు. వ్యాపారం, ఆర్థిక శాస్త్రం విధాన రూపకల్పనతో వివిధ రంగాలకు ఆమె ఒక ఇన్స్పిరేషన్.

రాండ్ 1929లో ఫ్రాంక్ ఓ'కానర్‌ను వివాహం చేసుకుంది. మార్చి 6, 1982న న్యూయార్క్ నగరంలో కన్నుమూశారు.

ఒక రచయితగా నేను కూడా రాండ్ కు పెద్ద అభిమానిని అని చెప్పటం చాలా సంతోషదాయకం.

ఇట్లు
ఇమ్మడి సంధ్య సతీష్
కోదాడ

రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ధర్నా

కొడంగల్ జులై 05(జనం సాక్షి) : వికారాబాద్ జిల్లా కొడంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడికి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వందలాదిమంది అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు కొడంగల్ బస్టాండ్ నుండి సీఎం ఇల్లు ముట్టడికి వెళుతుండగా ఇట్టి విషయము డి.ఎస్.పి కర్ణ సాగర్ రెడ్డి విషయం తెలుసుకొని పెద్ద ఎత్తున పోలీస్ బలగాలతో అడ్డగించారు.పోలీసులను ప్రతిఘటిస్తూ వందలాది మంది అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కొడంగల్ చౌరస్తాలో ధర్నా చేశారు.ఈ సంధర్భంగా వికారాబాద్ జిల్లా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీలకు తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు హెల్పర్ల కు లక్ష రూపాయల సౌకర్యం కల్పించాలని. విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు .గత ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె సందర్భంగా 2 లక్షల హేల్పర్స్ కు లక్ష, పెన్షన్స్ సౌకర్యం, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చింది .అనంతరం ప్రభుత్వం మారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఏడు నెలలు గడుస్తున్న అంగన్వాడీల పట్ల కక్షపూరితంగా పాత జీవో 10 నీ తీసుకు వచ్చి అతి తక్కువ డబ్బులు ఇచ్చి 65 సంవత్సరాలు దాటిన వారందరిని నిర్దాక్షణ్యంగా జులై 1 నుంచి ఇంటికి పంపాలని నిర్ణయించడం దుర్మార్గం అన్నారు. అంగన్వాడీలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని ,జీతములో సగం పెన్షన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిచో ఇంకా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. వికారాబాద్ జిల్లాలో సమస్యలు పరిష్కరించాలని దశలవారీగా కాంగ్రెస్ ప్రభుత్వంతో రాయబారాలు నడిపామని కమిషనర్కు విన్నవించామని అయినా ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని.మహబూబ్ నగర్ జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచి విఆర్ఎస్ సౌకర్యం

కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నరసమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలు 48 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలతో కొన్ని హక్కులు సాధించుకున్నామని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. బుస చంద్రయ్య మాట్లాడుతూ అంగన్వాడీలు ఎన్నో రకాల సేవలు ప్రజలకు అందిస్తున్నారని సంబంధం లేని పనులు చేయిస్తున్నారని ప్రజలలో తలలో నాలుక మాదిరిగా ఉంటున్నారని వారి సేవలను గుర్తించి వారికి ఇవ్వాల్సిన బెనిఫిట్స్ తక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇందులో బుగ్గప్ప, శ్రీనివాస్, మంజుల ,స్వరూప, నిర్మల ,కమల, తదితరులు పాల్గొన్నారు.సీఎం ఇంటికి వెళ్తున్నా అంగన్వాడీలను పోలీసు బలగాలు అరెస్టు చేసి కొందరిని దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ కు, కొందరిని కొడంగల్ పోలీస్ స్టేషన్కు తదితర పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారు.జిల్లా కార్యదర్శి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

యాచారంలో నల్లమట్టి తరలింపు మాఫీయాపై చర్యలేవీ

ప్రభుత్వం నిభంధనలకు విరుద్ధంగా అక్రమంగా నల్లమట్టి తరలింపు

ఇబ్రహింపట్నం, జులై 05(జనం సాక్షి):

యాచారం మండలం మీదుగా రోజుకు వందలాదిగా నల్లమట్టి టిప్పర్లు వెల్తున్న మట్టి మాఫియాపై అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి గత ఎనిమిది నెలలుగా మట్టి మాసియా మాకు అన్ని పర్మిషన్ లు ఉన్నాయంటు ఉదయం రాత్రి అనే తేడా లేకుండా యధేశ్చగా మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ నిభంధనలకు వ్యతిరేఖంగా మట్టిని తరలిస్తున్న అధికారులు పట్టి పట్టనట్లు గా వ్యవహరించడంలో అతర్యమేమిటో ఎవ్వరికి అర్థం కావడం లేదు. పోలిస్, రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే మట్టి మాఫియా యధేశ్చ గా మట్టిని తరలిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. అందుకే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు పెర్కొంటున్నారు. కింది స్థాయి అధికారుల నుండి పైస్థాయి అధికారుల వరకు భారీగా ముడుపులు అందుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హైద్రాబాద్- నాగార్జున సాగర్ ప్రధాన రహదారిపైనున్న మాల్, యాచారం గ్రామాల కు చెందిన ప్రజలు మట్టి టిప్పర్లను చూసి భయపడుతున్నారు. ఒవర్ లోడ్ తో మట్టి టిప్పర్లు వరుసగా దాదాపు నుండి 10 టిప్పర్ల వరకు వెల్తున్న అధికారులకు కను విప్పు కలుగక పోవడం విశేషం. ప్రతి నిత్యం చింతపల్లి మండలం నుండి మాల్, యాచారం మీదుగా వందల టిప్పర్లు తిరుగుతున్నాయి. వాటిపై అజమాయిషి ఏమైందని పలువురు వశ్నిస్తున్నారు. ఓవర్ లోడ్ తో వెళ్తున్న వాహనాలను అదుపు చేయడంలో ఇబ్రహీంచట్టం ఆర్టిఏ అధికారులు పూర్తిగా విఫలం చేందారనే విమర్శలు ఉన్నాయి. వారు ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మణికొండ పురపాలకలో పలు అభివృద్ధి పనులకు రూ.582.1 లక్షలుగా ఆమోదం

రాజేంద్రనగర్, జూలై 5 (జనం సాక్షి) :

మణికొండ పురపాలక సంఘంను ఆదర్శవంతమైన పురపాలకగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మణికొండ మున్సిపల్ పరిధిలో వివిధ పనుల నిర్మాణ కొరకు రూ.582.1 లక్షలు గా ఏకగ్రీవంగా ఆమోదించారు.

48.5 లక్షలు, సిసి రోడ్ అభివృద్ధి కొరకు రూ. 120.6 లక్షలు, ఎలక్ట్రికల్ పనుల కొరకు 32 లక్షలు, 13వ వార్డు పోచమ్మ దేవాలయం లో కాంపౌండ్ వాల్ నిర్మించుట కొరకు రూ.25 లక్షలు, యుజిడి పైపులైన్ వేయుట కొరకు 104 లక్షలు, 13వ వార్డు లో గల క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనుల కొరకు 130 లక్షలు, పార్క్ అభివృద్ధి కొరకు రూ. 122 లక్షలు ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, డి ఈ దివ్య జ్యోతి మేనేజర్ రమేష్, ఏఈ సంజయ్ కుమార్, టీపీఓ సంతోష్ సింగ్, అకౌంటెంట్ విరస్వామి, ఇతర శాఖల అధికారులు, కౌన్సిలర్లు రామకృష్ణా రెడ్డి, హైమాంజలి, వసంతరావు, వందన, మీనా, పద్మారావు, నవీన్ కుమార్ శ్రీకాంత్ స్వామి, లక్ష్మీనారాయణ, శ్వేతా రెడ్డి, లావణ్య, బి. కావ్య, శైలజ, కో ఆప్షన్ సభ్యులు జె సిద్ధప్ప, తాజుద్దీన్ ఉన్నారు.

ఆకాశంలో ఆమె ఎక్కడ?

పెళ్ళిళ్ళు చేయడం భారతదేశ సాంప్రదాయంగా మారింది. దీనికి ప్రస్తుత విద్యావిధానం కూడా ప్రధాన కారణం. మధ్యలో బడి మానివేసే పిల్లల్లో ఆడపిల్లలే అధికంగా వున్నట్లు అందరికి తెలిసిందే. దీనికి గల కారణాలు 7, 8వ తరగతులలో గణితం, సైన్సు, ఆంగ్లంలలో అత్యధికంగా విద్యార్థులు ఫేలుకావడం, లేదా పాఠశాల అందుబాటులో లేకపోవడం (3 కి.మీ. ఆపైన) వుండడంతో గ్రామీణ తల్లిదండ్రులు ఆడపిల్లలను చదువు మాన్పించి, ఇంట్లో పనికి తీసుకోవడం, పెళ్ళిళ్ళు చేయాలనే ఆలోచనకు రావడం జరుగుతున్నది. ఈ విధానం ఈ మధ్యన పట్టణ ప్రాంత మధ్య తరగతుల్లో కూడా కనపడుతున్నది. కనీస పాఠశాల విద్య లేకపోవడం, ఉన్నా భార్యా భర్తలిద్దరిలో సామాజిక స్పృహ లేకపోవడం, తల్లిదండ్రుల సనాతన ఆలోచన విధానాలు ఆడపిల్ల కన్నా మగవాడు ముద్దు అనే తప్పుడు ఆలోచన, ఆడపిల్ల పట్ల వ్యతిరేక భావనను కల్గిస్తున్నది. తప్పిపోతున్న %-% పారిపోతున్న పిల్లలు : 2010లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఓ సర్వే ప్రకారం ప్రతి సంవత్సరం 6,500 మంది పిల్లలు తప్పిపోవడం, ఇంటి నుంచి పారిపోవడం జరుగుతున్నదని తేల్చింది. ఇందులో 2,500 కేసులు హైదరాబాద్‌కు చెందినవికాగా తప్పిపోతున్నవారిలో ఆడపిల్లల సంఖ్య సగానికి పైగా వుంటున్నది. ప్రతి సంవత్సరం పరీక్షలు, ఫలితాలు వెలువడే ఏప్రిల్, జూన్ కాలంలోనే ఈ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నట్లు తేలింది. ఈ విధంగా తప్పిపోయిన ఆడపిల్లలు వ్యభిచార వృత్తిలోకి, భిక్షాటనలోకి దింపబడగా మగపిల్లలు ర్యాగ్ పిక్కర్స్‌గా, పిక్‌పాకెటర్స్‌గా మారుతున్నట్లు సిటీ క్రైం బ్యూరో రికార్డులు తెలుపుతున్నవి. ఇందులో తల్లిదండ్రులు ఆడపిల్లలని శిశువు దశలోనే చెత్తకుప్పల దగ్గర వదిలి వేసిన కేసులు కూడా వుంటున్నాయని ఆ నివేదికలు తెలుపుతున్నాయి. ఈ కింది పట్టికలో పోలీసు రికార్డు ప్రకారమే తప్పిపోయిన బాలబాలికల వివరాలు చూడండి. 2009 2010 బాలురు బాలికలు బాలురు బాలికలు హైద్రాబాద్ 655 1004 728 1064 విశాఖ 90 111 78 122 కరీంనగర్ 82 129 29 123 కొరతపడిన ఆహారం %-% ఆరోగ్యం : ఆరు దశాబ్దాల తర్వాత కూడా రాజ్యాంగంలో నిర్దేశించుకున్న విధంగా ఆరోగ్యాన్ని, ఆహారాన్ని పొందకపోవడం భారత పౌరుల దౌర్భాగ్యం. దేశంలో కేంద్ర ప్రభుత్వమే గుర్తించిన 150 అతి బీద జిల్లాలకు సత్వరమే ఆహార ధాన్యాలు సరఫరా చేయాలని (ప్రజాపంపిణి వ్యవస్థ సరఫరాకు అదనంగా) మే 7న సుప్రీంకోర్టు ఆదేశించిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా వుందో, అందునా ఆడవారిపై ఈ ప్రభావం ఎలావుంటుందో ఆలోచించవచ్చు. 2006లో జరిగిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే %-% 3 ప్రకారం 46 శాతం పిల్లలు (0-6) పౌష్టికాహార లోపంతో వుంటున్నట్లు గుర్తించబడింది. ప్రతి సంవత్సరం 74 శాతం (17.8 లక్షలు) 5 సంఎలోపు పిల్లలు వివిధ కారణాలతో మరణిస్తుండగా, ఇందులో 8.8 లక్షలు అంటే, సగం మంది పౌష్టికాహార లోపంతోనే చనిపోతున్నారు. అనగా ప్రతి నెల 75,000 మంది, ప్రతి రోజు 2,500 మంది పౌష్టికాహార లోపంతో మరణిస్తున్నారంటే రేపటి తరంపట్ల మన బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తున్నది. అంతర్జాతీయ ఆహార విధానం మరియు పరిశోధనా సంస్థ (ఎఓఆర్ట్రఎ) మరియు పిల్లల సంరక్షణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో పౌష్టికాహారలోపానికి, శిశు మరణాలకు దగ్గరి సంబంధం వుందని తెలిపింది. ఈ విధంగా ప్రతి సంవత్సరం 5 సంఎఎలలోపు పిల్లలు 1.83 మిలియన్లు చనిపోగా, ఇందులో 6 లక్షల మంది పిల్లలు పౌష్టికాహారలోపంతోనే చనిపోతున్నట్లు ఈ సర్వే తెలిపింది. మరి ఆహార ధాన్యాలు లేవా అంటే, ఒక్క పంజాబ్, హర్యానాలలోనే నెలకు 120 లక్షల మందికి సరిపడే 61,000 టన్నుల ఆహార ధాన్యాలు పనికి రాకుండా పోతున్నాయి. అయినా త్రాగే నీటిని కూడా అమ్ముకునే ఈ దేశంలో ఆహారం పొందడం భ్రమకాదా? మన సాంప్రదాయం ప్రకారం ముందు మగవారు, మగ పిల్లలు తిన్న తర్వాతనే ఆడపిల్లలు, చివరకు ఆడవారు తినే అలవాటుంది. ఇది కూడా తినగా మిగిలితేనే! ఇలాంటి స్థితిలో ఆడ పిల్లలు ఎలా బతికి బట్టకడతారో ఆలోచించాలి. ఇక ఆరోగ్యం గూర్చి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. పౌష్టికాహార లోపంతో, రక్తహీనతతో రోజు గర్భిణీ స్త్రీలు మరణిస్తున్న వార్తలు అందరికి తెలిసినవే! కిందిస్థాయి వర్గాల స్త్రీయే కాదు, మధ్య తరగతి స్త్రీలు కూడా రక్తహీనతతో (కనీసం 6-7 శాతం కూడా హిమోగ్లోబిన్ వుండక) బాధపడుతువుంటారు. ఇక వీరికి ఆడపిల్ల పుడితే, ఎలా వుంటుందో, ఎలా బతుకుతుందో ఊహించవచ్చు. మగపిల్లవాడు పుడితే, తల్లిని కాదని, పిల్లవాడికి ఉన్నదంతా ఖర్చుపెట్టైనా వైద్యాన్ని అందించడం ఈ సమాజంలో రివాజు. ఈ విధంగా ఆడపిల్ల, తల్లితో సహా వివక్షతకు గురైతున్న (స్త్రీని అగౌరవించే) సమాజంలో మనం బతుకుతున్నామంటే ఆశ్చర్యం కావచ్చు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 13 నుంచి 13 రోజులపాటుగా రాజస్థాన్ జోద్‌పూర్‌లోని ఉమెన్ మెడికల్ కాలేజి హాస్పిటల్‌లో జరిగిన సంఘటనను చూద్దాం. ఈ మెడికల్ కాలేజి హాస్పిటల్‌లో చేరిన 13 మంది గర్భిణీ స్త్రీలకు అక్కడి జూనియర్ డాక్టర్లు 4వ రకం గ్లూకోసును అందించగా, వరసగా 13 మంది, పిల్లలకు జన్మనిస్తూ చనిపోవడం దేశాన్ని దిగ్భ్రాంతి కలిగించింది. దీన్ని బట్టి ఈ దేశంలోని ఆరోగ్య జాగ్రత్తలు, అందునా, గర్భిణి స్త్రీల పరిస్థితులు ఎంత దారుణంగా వున్నాయో తెలుస్తున్నది. ఇప్పటికి ఆరోగ్య కేంద్రాలకు రాక, వచ్చినా, అక్కడి పరిస్థితులు దారుణంగా వుండడంతో అత్యధికంగా గర్భిణి స్త్రీలు ఇల్లు వద్దనే, మంత్రసానులచేతనే పురుడు పోసుకోవడం ఈ దేశంలో ఇప్పటికి జరుగుతూనే వున్నది. ఈ విధానాలన్నీ కూడా ఆడపిల్లల ఉసురు పోసుకోవడానికి దోహద పడుతూనే వున్నాయి. సామాజిక స్థితిగతులు : అనేక పోరాటాల ఫలితంగా స్త్రీలు చాలా రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. ఉద్యోగ, రాజకీయ రంగాలలో ఇది కొంతమేరకు స్పష్టంగా కనపడినా, ఉన్నత రాజకీయ రంగంలో (అసెంబ్లీ, పార్లమెంటు స్థాయిలో) ఉన్నత స్థాయి ఉద్యోగాలలో ఇంకా స్త్రీ వెనుకవరుసలోనే వుంది. ఫోరమ్‌ఫర్ వుమెన్ ఇన్ లీడర్ షిప్ జరిపిన ఓ సర్వేలో దేశంలో పేరు మోసిన 100 కంపెనీలలోని 1,112 డైరక్టర్లలో 59 మంది (5.3%) మాత్రమే ఆడవారున్నట్లు తేలింది. ఇదే కెనడాలో 15%, అమెరికాలో 14.5%, ఇంగ్లాండ్‌లో 12.2%, హాంకాంగ్‌లో 8.97%, ఆస్ట్రేలియాలో 8.3% గా వుంది. అంటే, ఆకాశంలో సగమని పొగడబడే స్త్రీ అనేక రంగాలలో, ముఖ్యంగా ప్రైవేట్ రంగంలో మగవారితో సమానంగా ఎదగలేని స్థితి కొనసాగుతూనే వున్నది. ఈ మధ్యన కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీ

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
06 జులై 2024
తెలంగాణ

మందలపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే..

దమ్మపేట జూలై 5 (జనంసాక్షి):
దమ్మపేట మండలం మందలపల్లి గ్రామపంచాయతీలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పర్యటించారు. ముందుగా రేషన్ షాపు వద్దకు వెళ్లి స్టాక్ వివరాలు తెలుసుకుని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను సరసమైన ధరలకు అందించాలని తెలిపారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల వద్దకు వెళ్లి వారితో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం ప్రజలతో ముచ్చటించగా ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ దీనంగా ఉందని తెలుపగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని తెలిపి మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని విష జ్వరాలు ఈ కాలంలో ఎక్కువగా వస్తాయి కనుక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఎవరికైనా సమస్య వస్తే ఏ క్షణంలోనైనా తనకు తెలియపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి కార్మికుల జీవో నెంబర్ 60 ప్రకారం

కనీస వేతనం 15,600 ఇవ్వాలి

దేవరకొండ జులై 5జనంసాక్షి
దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సూపర్డెంట్ డాక్టర్ రాములు నాయక్ శుక్రవారం కి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ నెల 15/7/2024 నుంచి కనీస వేతనం 15,600 అమలు చేయనిచో సమ్మెలోకి వెళ్తారని అన్నారు. పిఎఫ్ కటింగ్ యజమాన్యం కార్మికులు కు 3600 పీఎఫ్ ఫోను మిగత 12వేల రూపాయలు ఇవ్వాలని, రాష్ట్రంలోని కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మిట్ చేసి వారికి కనీసం నెలకు 30000 జీతం ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ కోశాధికారి జూలూరి వెంకట రాములు, కార్మిక నాయకులు అంకురి రామేశ్వరమ్మ, వనజ, రాణి,భద్రమ్మ,తారమ్మ,రాణి,అలివేలు,జానకి, లింగమ్మ, శాంతి,పద్మ, ప్రణయ్, శారద, వెంకటయ్య, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ స్కూల్.. వసతి గృహం తనిఖీ చేసిన కలెక్టర్

రామన్నపేట, జూలై 5 (జనంసాక్షి):
సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే .జెండగే ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు రామన్నపేట మండలం జనంపల్లి రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రిన్సిపాల్ ఎస్.రాజాను సిబ్బంది గురించి అడిగి అటెండెన్స్ రిజిష్టర్ పరిశీలించారు. అనంతరం విద్యార్థినులను కలిసి చదువు, సబ్జెక్టుల బోధన గురించి, హాస్టల్లో వారికి అందుతున్న భోజన, వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. నులి పురుగుల నివారణ అల్బెండజోల్ మాత్రలు వేసుకున్నారా అని అడిగారు. అందరం వేసుకున్నామని విద్యార్థినులు కలెక్టరుకు తెలిపారు. హాస్టల్లో వంట గది, స్టోర్ రూమ్, డార్మి నాటరీ, వాష్ రూములను పరిశీలించి రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఎలాంటి అలసత్వానికి తావివ్వకుండా హాస్టల్ నిర్వహణ జాగ్రత్తగా నిర్వహించాలని, భోజనం సంబంధించి మెనూ ప్రకారం నాణ్యమైన ఏర్పాట్లు ఉండాలని, పరిశుభ్రత, పారిశుద్యం ముఖ్యమని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థినులకు ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాస్టల్ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వెంట మండల పంచాయితీ అధికారి బి.అంజిరెడ్డి, పంచాయితీ సెక్రటరీలు రమాదేవి, ఖదీర్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా విద్యాబోధన ఉండాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా విద్యాబోధన ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారుశుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, హెచ్ఎంలతో నిర్వహిం చిన సమావేశంలో డీఈఓ అశోక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన విధానాన్ని ప్రవేశపెట్టి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా బోధన ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారు ఉన్నత శిఖరాలకు ఎదిగేలా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. సమాజంలో మార్పు తేవాలన్న, యువత భవిష్యత్ బాగుండాలన్న ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని తెలిపారు. గ్రామాలలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు చేరెలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్ తప్పకుండా అంద జేయాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరుపై ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. ఉపాధ్యాయుల రోజు వారి హాజరును తనకు పంపాలని డీఈఓను ఆదేశించారు. విద్యార్థులకు చదువుపై ఉన్న భయాన్ని మంచి బోధన ద్వారా పోగొట్టాలని తెలిపారు పాఠశాలల్లో మంచిగా బోధన చేసిన ఉపాధ్యాయులకు అవార్డ్స్, మంచి

ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు. కొత్త నైపుణ్యాలతో కూడిన విద్యను అందించాలని, ఈ సంవత్సరంలో ఆశించిన ఫలితాలను సాధించాలని, దానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మికంగా పరిశీలిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, హెచ్ఎంలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణ జలాలలో మనకు రావాల్సిన వాటా మనకు వచ్చేలా చేయాలి

బీజేపీ మాజీ పార్లమెంట్ సభ్యులు

నల్గొండటౌన్, జులై 05 (జనంసాక్షి):
బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇద్దరు మంత్రులు జిల్లాలో ఉన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన పనులు అన్ని నిలిచిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఏఎల్బీసి ప్రాజెక్టు మొదలు పెట్టారు కానీ ఇంత వరకు పూర్తి కాలేదు అని అన్నారు. వాటిని పూర్తిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏఎల్బీసి పేరుతో బిఆర్ ఎస్ పార్టీ డిండి ప్రాజెక్టుతో ప్రజాలనుంమోసం చేశారు. అన్ని ప్రాజెక్టులు నిలిచిపోయాయి. ఇరు పార్టీలు నల్లగొండ రైతులను అన్యాయం చేసారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా ఏ మాత్రం పట్టించుకోకుండా పదేళ్లలో ఖాళీగా ఉండి ఇప్పుడు అధికారంలోకి వచ్చినటు వంటి వారు 10 ఏళ్ల సంపాదన అవినీతితో ఇప్పుడే సంపాదించుదాం అన్న అత్యాశతో ఉండడం సిగ్గుచేటు అనిపిస్తుంది, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచకుంటే రాష్ట్రం ప్రభుత్వం మెడలు వంచి పని చేసే వరకు భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ ప్రబారి చింతల రామచంద్ర రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ ప్రబారి పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం ఎర్రెడ్ల శ్రీనివాస్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బండారపు లింగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాయి

నల్లగొండ బ్యూరో,జులై 5, (జనంసాక్షి):
ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ప్రభుత్వ డాక్టర్లను కోరారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న పానగల్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మందులను, అటెండెన్స్ రిజిస్టర్ ను, సౌకర్యాలను,ఔట్ పేషెంట్ ,ఇన్ పేషెంట్ రిజిస్టర్లు,స్టాక్ రిజిస్టర్, వార్డులను ఆయన పరిశీలించారు. ఆస్పత్రి ముందు ఓపెన్ డ్రైనేజ్ వల్ల వర్షాకాలంలో నీరు చేరి ఆసుపత్రిలో ఇబ్బంది కలుగుతున్నదని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తక్షణమే చర్యలు తీసుకొని నీరు చెరకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీ తో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని..? ఎన్నో నెల ప్రెగ్నెన్సీ అని అడిగారు. జాగ్రత్తగా మందులు వాడాలని పౌష్టికాహారం తీసుకోవాలని ఆమెకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని, అలాగే ప్రతి గర్భిణీ స్త్రీ నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలలో గత రెండు రోజులుగా ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని,అందువల్ల ఆసుపత్రి పరిసరాల్లో సైతం చెత్తాచెదారాన్ని తీసివేయడం, ముళ్ళపోదలను తొలగించడం, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇన్చార్జి అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఆసుపత్రి వైద్యాధికారి రూపిక, కో-ఆర్డినేటర్ బిక్షం తదితరులు ఉన్నారు.

స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణ అవకాశాలను పెంపొందించుకోవాలి

ట్రాన్స్ జెండర్ల స్వయం ఉపాధి శిక్షణ తరగతులు ముగింపు

కలెక్టర్ సి. నారాయణరెడ్డి

నల్గొండటౌన్, జులై 05 (జనంసాక్షి): ఈరోజు ట్రాన్స్ జెండర్ స్వయం ఉపాధి శిక్షణ తరగతులు ముగించుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి చేతుల మీదుగా 26 మంది వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్స్ కి సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణ అవకాశాలను పెంపొందించడం కోసం నేషనల్ ఇన్స్టిట్యూషన్ ఫర్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎన్ ఐ పీహెచ్ఎం హైదరాబాద్ వారి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం సుమారుగా 10 లక్షల రూపాయలు వెచ్చించి వీరికి స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం కోసం వివిధ రంగాల్లో వారికి నైపుణ్యం ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందని సమాజంలో లింగ వివక్షతను పోగొట్టడంలో భాగంగా వీరికి సమాన అవకాశాలను కల్పించడం వీరి యొక్క జీవనోపాదులు మెరుగుపరిచి మీరు కూడా సమాజంలో భాగమే అనే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ట్రాన్స్ జెండర్ కి వికలాంగులకు మెరుగైన అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సక్కుబాయి,అదనపు జిల్లా సంక్షేమ అధికారి వేణు, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి ట్రాన్స్ జెండర్ నందిని, తనుశ్రీ, సితార తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం..

పంచాయతీ అధికారుల చోద్యం..

- సేంద్రియ ఎరువుల తయారీకి తూట్లు..
- మురుగు కాలువల్లో పేరుకపోయిన చెత్తాచెదారం..
- నెల రోజులనుంచి వెలగని వీధి దీపాలు..
- చెత్త సేకరణలో తడి పొడి వేరు చేయక పోవడం..
- పంచాయితీల్లో పరిపాలన అస్తవ్యస్థం..

మణుగూరు, జూలై 05 (జనంసాక్షి):
గ్రామ పంచాయతీలలో నిధుల్లేక అభివృద్ధి కుంటుపడుతోంది. మురుగు కాలువలు,తాగునీరు, వీధి దీపాలు సైతం వెలగని పరిస్థితి ఏర్పడింది. సర్పంచులు లేక ఇన్చార్జి అధికారుల పాలన వల్ల గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. ఎక్కడ చూసినా చెత్త చెదారంతో రోడ్లన్నీ డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్నాయి. వర్ష కాలంలో నీటి నిల్వలు చెత్త చెదారం రోడ్లన్నీ గుంటలు పడటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మురికి కాలువ శుభ్రం చేయమని, వీధి దీపాలు వెలగట్లేదని పంచాయితీ కార్యాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకొనే నాథుడే కరువయ్యాడు. ఇలాగైతే వర్ష కాలంలో అనేక రోగాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

గ్రామాల్లో అభివృద్ధి శూన్యం:
మణుగూరు మండలం లో 13 గ్రామ పంచాయతీలలో సేంద్రియ ఎరువుల తయారీ ద్వారా ఆదాయాన్ని పెంచాలని భావించింది. అంతేకాకుండా దీనికితోడు గ్రామాల్లో పారిశుద్ధ్యంతో పాటు స్వచ్ఛతను మెరుగు పరిచే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ముందుచూపుతో ఆలోచన చేసింది. అయితే ఆచరణలో మాత్రం ముందడుగు పడడంలేదు. పంచాయతీలకు నిధులు రాకపోవడం ప్రస్తుతం ఉన్న అధికారులు డబ్బులు పెట్టే అవకాశం లేకపోవడం తో అభివృద్ధి కుంటుపడింది. ఇది ఇలానే కొనసాగితే గ్రామాల్లో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు

ప్రజా ధనం వృధా
ప్రతి పంచాయతీలో ఒక్కో సెగ్రిగేషన్ పెడ్ నిర్మాణానికి ప్రభుత్వం ఎస్ఆర్జీఎస్ ద్వారా రూ. 2.50 లక్షలు ఖర్చు చేస్తోంది. దంపింగ్ యార్డుల నుంచి వేరు చేసిన తడి పొడి చెత్తలను వేరువేరుగా పోగుచేసి సేంద్రియ ఎరువు తయారు చేసే విధానం పై పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంది. ఇప్పటివరకు గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు ఎలాంటి శిక్షణ ఇవ్వలేదు. పంచాయతీ కార్మికులకు అవగాహన లేకపోవడం తో చెత్త డంపింగ్ యార్డులకు తరలించి తగలబెడుతున్నారు. దీనివల్ల ప్రజాధనం వృదా చేయడమే కాక ఆదాయ మార్గాలకు అవకాశం ఉన్న వినియోగించు కోలేకపోతున్నారు.

ఆదాయ వనరుల పై అశ్రద్ధ
గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయం సనుకూర్చేలా సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అధికారులు ఇవి పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. ఇళ్లలోని తడి, పొడి చెత్తను సేకరించిన పారిశుధ్య సిబ్బంది కంపోస్టు షెడ్ లకు తరలిస్తారు. అక్కడ తడి, పొడి చెత్తను వేరు చేయాలి. తడి చెత్తలో సేంద్రియ ఎరువును తయారు చేయాలి. పొడి చెత్తలోని ప్లాస్టిక్, ఇనుము తదితర వస్తువులను వేరు చేసి విక్రయించడం ద్వారా ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఎందుకూ పనికిరాకుండా ఉన్న సస్తువులను డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ఇలా వ్యర్థాలతో పంచాయతీలకు అదనపు ఆదాయం వచ్చేవిధంగా చూడాల్సిన బాధ్యత అధికారులదే వీటి నిర్వహణ లోపంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం జరుగుతోంది.

అధికారుల నిర్లక్ష్యం:
గ్రామపంచాయతీ అధికారులు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో అక్కడి పరిస్థితులను, పనితీరును, అధికారుల పర్యవేక్షణ ఎలా కొనసాగుతుంది అనే అంశాలపై జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతోంది. గ్రామ సమస్యలపై ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన స్పందించక పోవడంతో ప్రభుత్వం పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్పంచులు లేకపోతే అభివృద్ధి జరగదు అనే ధోరణిలో ప్రజలు భావించే పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేయాల్సిన పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ర్యాగింగ్ కు పాల్పడితే శిక్ష తప్పదు

- జి. సూరిరెడ్డి

మణుగూరు, జూలై 05 జనంసాక్షి):
కళాశాలల్లో ఎవరైన విద్యార్థులు తోటి విద్యార్థులపై ర్యాగింగ్ పాల్పడితే చట్టరీత్య శిక్ష తప్పదని మణుగూరు ప్రథమశ్రేణి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కంభవు సూరిరెడ్డి అన్నారు. శుక్రవారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లీగల్ ఎయిడ్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఇంటర్ విద్యార్థికి భవిష్యత్ లక్ష్యానికి పునాదులు వేసుకొని క్రమంలో ర్యాగింగ్లకు పాల్పడకుండా విద్యనభ్యసించాలన్నారు. విద్యార్థులు సత్పవర్తన కలిగిన విద్యార్థులను చెడగొట్టే ధోరణిలో కొంత మంది ఉంటారు. అలాంటి వారి జీవితం అంతటితో ఆగిపోతుంది. అలా ఎవరైనా పాల్పడితే ర్యాగింగ్ నిరోధక చట్టం కింద శిక్షకు అర్హులవుతారన్నారు. సదస్సులో న్యాయవాదుల మాట్లాడుతూ... మహిళ విద్యార్థులు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాలలో జరిగి విషయాలు తనకు ఇబ్బందిగా ఉన్న విషయాలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ యూనిస్ మాట్లాడుతూ.. కళాశాలలో గతంలో ఒక విద్యార్థినిని బయట వ్యక్తులు ఏడిపిస్తుంటే అద్యాపకులు అడ్డుకోవడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసి కోర్టులో సాక్యాలను కూడా చెప్పడం జరిగిందన్నారు. కోర్టు , పోలిష్ స్టేషన్ అనగానే ప్రతి ఒక్కరికి ఏదో తెలియని బిడియం ఎదో తప్పు చేసిన వారిలా తప్పు చేసినవారే పోలీస్ స్టేషన్ కు వెళ్తారనే అపోహ ప్రజల్లో ఉందన్నారు. ఎక్కడ పరువు పోతుందోనని తప్పు జరిగిన బయటకు చెప్పకపోవడం కూడా నేరమే అవుతుంది అన్నారు. బాధితులు న్యాయం కోరే వారు కూడా రెండు విభాగాలను ఆశ్రయిస్తారన్నారు. పోలీస్ వ్యవస్థ కోర్టులు ఉన్నదే మనకోసమని అన్యాయం జరిగితే ప్రశ్నించే విధంగా ఉండాలన్నారు. ఆ రెండు విభాగాలను మనమందరం వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సర్వేశ్వరరావు. శ్రీనివాసరావు భాస్కర్, రుద్ర వెంకట్, సీహెచ్. పద్మావతి, బాబురావు, డి సురేష్ ,గీతా ,బ్రహ్మయ్య, డి కిరణ్ మార్, కిరణ్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విపణి

నష్టాలతో ప్రారంభమై.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో నష్టాల్లో ప్రారంభమైన సూచీలు..ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో కాస్త గట్టెక్కాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేయగా.. జియో ఐపీఓ వార్తల నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్లు సూచీలను కొంతవరకు నిలబెట్టాయి. సెన్సెక్స్ ఉదయం 79,778.98 వద్ద ఆరంభంలోనే నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 79,478.96 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో కోలుకుని చివరికి 53.07 పాయింట్ల లాభంతో 79,996.60 వద్ద ముగిసింది. నిఫ్టీ 21.70 పాయింట్ల లాభంతో 24,323.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.48గా ఉంది. సెన్సెక్స్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిలయన్స్, ఎన్‌టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టీ షేర్లు లాభపడగా.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 87.30 డాలర్లు, బంగారం ఔన్సు 2371 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

ప్రపంచంలోనే తొలి CNG బైక్ వచ్చేసింది..

ప్రపంచంలోనే తొలి సీఎన్‌జీ బైక్‌ను ప్రముఖ ఆటో దిగ్గజం బజాజ్ ఆటో శుక్రవారం విడుదల చేసింది. ఫ్రీడమ్ 125 పేరుతో దీన్ని లాంచ్ చేసింది. అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హాజరయ్యారు. సీఎన్‌జీతో పాటు పెట్రోల్‌తో కూడా నడిచే విధంగా ట్విన్ ట్యాంక్‌ను అమర్చారు. పెరిగిన పెట్రోల్ ధరల నుంచి వాహనదారులకు ఈ బైక్ ఊరటనిస్తుందని బజాజ్ ఆటో తెలిపింది. దీని ధర, మైలేజీ ఇతర వివరాలు ఇప్పుడు చూద్దాం..

ఫ్రీడమ్ 125 బైక్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. ఫ్రీడమ్ (%ఖీతీవవసశీఎ% 125) డిస్క్ ఎల్ఈడీ, ఫ్రీడమ్ డ్రమ్ ఎల్ఈడీ, ఫ్రీడమ్ డ్రమ్ వేరియంట్లలో ఈ బైక్ లభిస్తుందని బజాజ్ ఆటో పేర్కొంది. డ్యూయల్ టోన్ కలర్‌తో ఏడు రంగుల్లో ఈ బైక్ లభిస్తుందని తెలిపింది. ఇందులో డిస్క్ ఎల్ఈడీ వేరియంట్ ధరను రూ.1.10 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్) కంపెనీ పేర్కొంది. డ్రమ్ ఎల్ఈడీ 1.05 లక్షలు, డ్రమ్ వేరియంట్ ధర రూ.95వేలకే లభిస్తుందని కంపెనీ తెలిపింది.

ఇక ఫీచర్ల విషయానికొస్తే.. 125 సీసీ ఇంజిన్ కలిగిన ఫ్రీడమ్ 125లో 2 కేజీల సీఎన్‌జీ ట్యాంక్, 2 లీటర్ల పెట్రోల్ ట్యాంక్ ఉంటుంది. సీఎన్‌జీ 2 కేజీలకు 200 కిలోమీటర్లు, పెట్రోల్ రెండు లీటర్లకు 130 కిలోమీటర్లు (లీటర్‌కు 65 కి.మీ.) కలిపి 330 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ ఇంజిన్ 9.5 పీఎస్ పవర్, 9.7 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సీఎన్‌జీపై టాప్‌స్పీడ్ గంటకు 90.5 కిలోమీటర్ల, పెట్రోల్‌పై టాప్ స్పీడ్ 93.4 కిలోమీటర్లు వెళుతుందని కంపెనీ పేర్కొంది. సీఎన్‌జీ, పెట్రోల్ ట్యాంక్‌లను సీటు కింద అమర్చారు.

ఈ బైక్ 11 రకాల సేఫ్టీ టెస్టుల్లో పాస్ అయ్యిందని కంపెనీ తెలిపింది. ప్రమాదాలు జరిగినప్పుడు సీఎన్‌జీ లీక్ కాకుండా భద్రతా పరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. సాధారణ పెట్రోల్ బైక్‌తో పోలిస్తే 50 శాతం తక్కువ ఆపరేటింగ్ ఖర్చుతో ఈ బైక్ నడుస్తుందని, కేవలం ఐదేళ్లలోనే రూ.75వేల వరకు దీంతో ఆదా చేసుకోవచ్చని బజాజ్ ఆటో పేర్కొంది. సీఎన్‌జీ, పెట్రోల్ మోడ్ ఎప్పుడు కావాలంటే అప్పుడు మార్చుకోవచ్చని కంపెనీ చెబుతోంది. బైక్‌ను ఆపకుండానే ఫ్యూయెల్ ఆప్షన్‌ను మార్చుకోవచ్చని తెలిపింది. బ్లూటూత్ కనెక్టివిటీతో కన్సోల్, మోనో షాక్ సస్పెన్షన్, పొడవైన సీటుతో ఈ బైక్ వస్తోంది. ఎల్ఈడీ రౌండ్ హెడ్‌ల్యాప్ అమర్చారు. బైక్ బుకింగ్‌లు తమ వెబ్‌సైట్‌లో ప్రారంభమయ్యాయని పేర్కొంది. మహారాష్ట్ర, గుజరాత్‌లో తక్షణమే తీసుకొస్తామని, ఇతర రాష్ట్రాల్లో దశలవారీగా ఈ బైక్‌లను అందుబాటులోకి తీసుకొస్తామని కంపెనీ తెలిపింది.

ట్రయంఫ్ స్పీడ్, స్క్రాంబ్లర్ మోటార్ సైకిళ్లపై డిస్కౌంట్

ప్రముఖ మోటార్ సైకిల్ కంపెనీ ట్రయంఫ్ దేశీయ ఆటోమొబైల్ కంపెనీ బజాజ్ ఆటో తో కలసి తీసుకొచ్చిన రెండు బైక్‌లపై ప్రత్యేక ఆఫర్ ప్రకటించింది. కంపెనీ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మొదటిసారి రాయితీలు అందిస్తోంది. ట్రయంఫ్ స్పీడ్ 400 , స్క్రాంబ్లర్ 400% పేరిట లాంచ్ చేసిన బైక్‌లపై రూ.10,000 తగ్గింపును ఇస్తోంది. ఈ రెండు మోటార్‌సైకిళ్లను 50 దేశాల్లో 50,000 యూనిట్లకు పైగా విక్రయించింది. ట్రయంఫ్ ప్రకటించిన ఆఫర్ జులై చివరి వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ట్రయంఫ్ స్పీడ్ 400 ప్రస్తుత ధర రూ.2.34 లక్షలు (ఎక్స్‌షోరూమ్) ఉండగా.. ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400%శ% ప్రస్తుత ధర రూ.2.64 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా ఉంది. ఆఫర్ సమయంలో కొనుగోలు చేస్తే ఈ రెండు బైక్‌లపై డిస్కౌంట్ పొందొచ్చు. ఇక వీటి స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. ఈ రెండు మోటార్ సైకిళ్లు 398 సీసీ ఇంజిన్‌తో వస్తున్నాయి. లిక్విడ్ కూల్డ్, డ్యూయల్ ఓవర్ హెడ్ క్యామ్‌షాఫ్ట్ సింగిల్ సిలిండర్‌తో వస్తున్న ఈ ఇంజిన్.. 40 పీఎస్ పవర్‌ను, 39.5 నానోమీటర్ పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సిక్స్ స్పీడ్ గేర్ బాక్స్ అమర్చారు. లీటర్‌కు 28 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని కంపెనీ ప్రకటించింది. డ్యూయల్ ఛానెల్ ఏబీఎస్, ఎల్ఈడీ లైటింగ్ వంటివి ఉన్నాయి. గతేడాది భారత్‌లో కేవలం 15 డీలర్‌షిప్‌లకే పరిమితమైన ట్రయంఫ్.. బజాజ్ ఆటో భాగస్వామ్యంతో వాటిని 90కు పెంచుకుంది.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 5.25	₹ 5.27

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

₹67,000 (22 క్యారెట్లు)	₹73,090 (24 క్యారెట్లు)

చెన్నై

₹67,600 (22 క్యారెట్లు)	₹73,750 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹ 97,500

పని ఒత్తిడి తట్టుకోలేక రోబో సూసైడ్?

పని ఒత్తిడి, పని ప్రదేశాల్లో వేధింపులు వంటివి భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటనల గురించి వింటుంటాం. ఇలాంటి ఫీలింగ్స్ మనుషులకే కాదు రోబోలకు కూడా కలుగుతాయా?అవి కూడా ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటాయా? అంటే ఔననే సమాధానం వినిపిస్తోంది. కొరియాలో తాజాగా జరిగిన ఘటనే దీనికి ఉదాహరణ. దక్షిణ కొరియాలోని గుమి సిటీ కౌన్సిల్‌లో ఓ రోబో సివిల్ సర్వెంట్‌గా విధులు నిర్వర్తిస్తోంది. ఇటీవల మెట్ల మీద నుంచి కిందకు పడిపోయింది. భవనం మొదటి, రెండో అంతస్తుల మధ్య ఉన్న మెట్ల మార్గంలో కూలబడిపోయింది. ఈ ఘటనకు ముందు రోబో విచిత్రంగా ప్రవర్తించిందని అక్కడే ఉన్న ఉద్యోగులు తెలిపారు. ఏదో వెతుకుతున్నట్లుగా అటూ ఇటూ తిరుగుతూ ఉండేదని పేర్కొంటున్నారు. నిర్విరామంగా పనిచేసి విచిత్రంగా వ్యవహరించాక ఇలా నిర్వీర్యం కావడంతో రోబో ఆత్మహత్య చేసుకున్నట్లుగా పేర్కొంటున్నారు. దీంతో ఈ వ్యవహారం నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది. ఈ ఘటనపై సిటీ కౌన్సిల్ అధికారులు తక్షణమే స్పందించారు. దీనిపై విచారణ చేపడుతున్నట్లు ప్రకటించారు. కాలిఫోర్నియాకు చెందిన స్టార్టప్ కంపెనీ బేర్ రోబోటిక్స్ ఈ రోబోను రూపొందించింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్విరామంగా విధులు నిర్వర్తించేది. పనిలో విసుగు చెందడం వల్లే రోబో ఆత్మహత్య చేసుకుందని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా.. దక్షిణ కొరియాలో రోబోల వినియోగం ఎక్కువ. ప్రతి పది మంది ఉద్యోగులకు సాయం చేసేందుకు ఓ రోబో ఉంటుంది.

ఎయిర్‌టెల్ కస్టమర్ల డేటా లీక్?.. ఖండించిన టెలికాం సంస్థ

ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్‌ను ఓ వివాదం చుట్టుముట్టింది. దాదాపు 37.5 కోట్ల మంది కస్టమర్ల వ్యక్తిగత వివరాలు హ్యాకింగ్‌కి గురైనట్లు వార్తలు వచ్చాయి. తాజాగా వీటిని ఎయిర్‌టెల్ తీవ్రంగా ఖండించింది. పేరుతో ఉన్న హ్యాకర్.. ఓ డేటాబేస్‌ను ఆన్‌లైన్‌లో ఉంచాడు. దాన్ని ఎయిర్‌టెల్ కస్టమర్లకు సంబంధించిన డేటాగా పేర్కొన్నాడు. దాంట్లో యూజర్ల పేర్లు, ఫోన్ నెంబర్లు, చిరునామా, ఈమెయిల్ ఐడీ తదితర వివరాలు ఉన్నాయని తెలిపాడు. కావాల్సిన వారు 50 వేల డాలర్లు చెల్లించి యాక్సెస్ చేసుకోవచ్చని చెప్పు కొచ్చాడు. అయితే, ఆ డేటా బేస్‌లో నిజంగానే కస్టమర్ల వ్యక్తిగత వివరాలు ఉన్నాయా? అనేది ఎవరూ ధ్రువీకరించలేదు. ఈ వార్తల్ని ఎయిర్‌టెల్ అధికార ప్రతినిధి తీవ్రంగా ఖండించారు. తమ సెక్యూరిటీ వ్యవస్థలోకి ఇతరులు చొరబడిన ఆనవాళ్లు లేవని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రాథమిక విచారణ పూర్తి చేశామని తెలిపారు. ఎలాంటి లొసుగులు గుర్తించలేదన్నారు. సంస్థ ప్రతిష్ఠను దిగజార్చడానికి కొంతమంది చేస్తున్న కుట్రగా ఆయన అభివర్ణించారు.

అన్వితా గ్రూప్ రూ.2000 కోట్ల స్థిరాస్తి ప్రాజెక్టు

హైదరాబాద్: స్థిరాస్తి సేవల సంస్థ అన్వితా గ్రూప్ హైదరాబాద్ శివార్లలోని కొల్లూరులో రూ.2,000 కోట్ల విలువైన నూతన గృహ సముదాయ ప్రాజెక్టు ఇవానాను చేపట్టింది. మొత్తం 12.9 ఎకరాల్లో విస్తరించిన గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టు ఇది. రెండు దశల్లో కలిపి 1850 అపార్ట్‌మెంట్లు నిర్మిస్తారు. మొదటి దశలో 15 అంతస్తుల ఎత్తైన భవనాల్లో 450 ఫ్లాట్లు నిర్మిస్తారు. రెండో దశలో 36 అంతస్తుల భవనాల్లో మొత్తం 1400 ఫ్లాట్లు ఉంటాయి. మొత్తంమీద 36 లక్షల చదరపు అడుగుల నిర్మాణ స్థలాన్ని అందుబాటులోకి తీసుకువస్తారు. నాలుగు పడక గదులు ఉండే స్కైవిల్లాలు కూడా ఈ టవర్లలో ఉంటాయి. అన్ని రకాలైన అధునాతన సదుపాయాలు సమకూర్చుతామని, 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలనేది తమ లక్ష్యమని అన్వితా గ్రూప్ సీఎండీ అచ్యుతరావు బొప్పన గురువారం ఇక్కడ వెల్లడించారు.

ఢిల్లీలో బిజీబిజీగా సిఎం చంద్రబాబు

పలువురు కేంద్రమంత్రులతో భేటీ - రాష్ట్రానికి నిధులపై చర్చ

న్యూఢిల్లీ,జూలై5 (జనంసాక్షి): దిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు శుక్రవారం కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా, నిరమలా సీతరామన్ తదితరులతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై వారితో చర్చించారు. మరో కేంద్ర మంత్రి రామ్‌దాస్ అఠావలెతోనూ ఆయన భేటీ అయ్యారు. అనంతరం ఫిక్కీ ఛైర్మన్, ప్రతినిధులను కలుసుకున్నారు. భారత్‌లో జపాన్ రాయబారితో చర్చలు జరపనున్నారు. సాయంత్రం చంద్రబాబు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరనున్నారు. అంతకు ముందు చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. గత ప్రభుత్వ దుష్పరిపాలన కారణంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తగిన చేయూత ఇవ్వాలన్నారు.

జగన్ ఐదేళ్ల పాలనలో సరిదిద్దలేనంత నష్టం

ఎపి పునర్నిర్మానమే తన ముందున్న లక్ష్యం

మీడియాతో సిఎం చంద్రబాబు నాయుడు

న్యూఢిల్లీ,జూలై5 (జనంసాక్షి): ఐదేళ్ల పాటు రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండ్రోజుల దిల్లీ పర్యటన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల జగన్ పాలనతో సరిదిద్దలేనంత నష్టం జరిగిందన్నారు. 'దక్షిణాది లో ఏ రాష్ట్రానికీ లేని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి. నదుల అనుసంధానంతో అద్భుతాలు సాధించవచ్చు. గోదావరి నుంచే మొత్తం దక్షిణాది రాష్ట్రాలకు నీరు ఇవ్వొచ్చు. కేంద్రం నుంచి ఎలాంటి పదవులూ ఆశించలేదు. వాజ్‌పేయీ ప్రభుత్వంలోనూ పదవులు ఆశించలేదు. ఏడు మంత్రి పదవులు తీసుకోవాలని వాజ్‌పేయీ కోరినా అంగీకరించలేదు. ఎన్డీయే ఉన్నందున అప్పుడు స్పీకర్ పదవి తీసుకున్నాం. ఇప్పుడు కూడా ఎన్డీయే ఇచ్చిన రెండు మంత్రి పదవులతో సంతోషంగానే ఉన్నాం. జగన్ పాలనతో అమరావతిపై జనాకర్షణ కొంత తగ్గింది. రాజధానికి పూర్వ వైభవం తేవడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అక్కడ 135 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుకానున్నాయి. రాజధానికి అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తున్నాం. అమరావతిలో ఐకానిక్ బిల్డింగ్ సహా అన్నీ పూర్తి చేస్తాం. తొలుత నిర్మాణంలో ఉన్నవాటికి ప్రాధాన్యత ఇస్తాం. రాష్ట్రంలో కులగణన స్థానంలో నైపుణ్య గణన చేస్తాం. నైపుణ్య గణనకు త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తాం. మానవ వనరులే పెట్టుబడిగా సంపద సృష్టిస్తాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో ఉపాధి కల్పిస్తాం. పీపీపీ నమూనా స్థానంలో పీ-4 విధానం తెస్తాం. దావోస్ పెట్టుబడుల సదస్సుకు తప్పకుండా హాజరవుతా. మళ్లీ జగన్ వస్తే ఎలా అని అన్ని వర్గాలూ అడుగుతున్నాయి. డెవిల్‌ను నియంత్రించాం.. ఇకపై ఎవరీ ఇబ్బంది ఉండదు' అని చంద్రబాబు తెలిపారు.

ఎర్రచందనం స్మగ్లింగ్‌లో పెద్ద తలకాయలను పట్టండి

అధికారులకు డిప్యూటి సిఎం పవన్ ఆదేశాలు

అమరావతి,జూలై5 (జనంసాక్షి): అరుదైన ఎర్రచందనాన్ని విదేశాలకు అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంలో పెద్ద తలకాయలను పట్టుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధానికి నిఘా వ్యవస్థను పటిష్టపరచాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. కడప జిల్లా పోట్లదుర్తి జగనన్న కాలనీలో ఎర్రచందనం డంప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 158 దుంగలు దొరికాయని, వాటి విలువ రూ.1.6కోట్లు ఉంటుందని అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. శేషాచలం అడవుల్లో నరికేసిన ఎర్రచందనం దుంగలను ఎక్కడెక్కడ దాచారో గుర్తించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఎర్రచందనం స్మగ్లర్ల నెట్‌వర్క్‌ను నడిపిస్తున్న సూత్రధారులను పట్టుకోవాలని నిర్దేశిరచారు. రవాణా దశలో, దాచి ఉంచిన దగ్గరో పట్టుకోవడంతో పాటు ఎర్రచందనం కూలీలు, రవాణా దారులను తెరవెనుక ఉండి నడిపిస్తున్నవాళ్లను గుర్తించి అరెస్టు చేయాలన్నారు. ఇప్పటి వరకు నమోదైన కేసుల వివరాలపై చర్చించారు. నమోదైన కేసుల్లో ఎన్నింటిలో శిక్షలు పడ్డాయో, ఎన్ని కేసులు వీగిపోయాయో వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాలు, నేపాల్‌లో పట్టుబడ్డ కేసుల్లో అక్కడ ఉండిపోయిన ఎర్రచందనం దుంగలను తిరిగి తెచ్చుకోవడంపైనా దృష్టి పెట్టాలన్నారు.

ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తాం

గత ఐదేళ్లలో రాష్ట్రానికి సరిదిద్ద లేనంత నష్టం

ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుంది

ఏపీ గ్లోబల్ లీడర్ గా తయారు చేయడమే లక్ష్యం

చిట్ చాట్ లో ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి,జూలై5 (జనంసాక్షి): ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీలో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి సరిదిద్ద లేనంత నష్టం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుందని అన్నారు. ఏపీ గ్లోబల్ లీడర్ గా తయారు చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేనన్ని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి.. కృష్ణా గోదావరి నదులు రాష్ట్రం గుండా వెళ్తున్నాయి. ఒక్క గోదావరి నది నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రం పాలు అవుతుంది.. ఆ నీటిని వినియోగించుకుంటే దక్షిణాది మొత్తానికి నీటిని ఇవ్వొచ్చని తెలిపారు. కేంద్రం నుంచి ఎలాంటి పదవులు ఆశించలేదు. పదవుల కోసం డిమాండ్ చేయలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. వాజ్ పేయి హయాంలో 7 మంత్రి పదవులు ఇస్తామన్న తీసుకోలేదు.. ఒక్క స్పీకర్ మాత్రమే తీసుకున్నామన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవి అడగలేదు.. వాళ్ళు ఇస్తామనలేదని తెలిపారు. తమకిచ్చిన మంత్రి పదవుల పట్ల తాము సంతోషంగా ఉన్నామని అన్నారు. మరోవైపు.. ఐదేళ్ల జగన్ పాలన వల్ల అమరావతి ప్రాముఖ్యత తగ్గింది.. అమరావతికి ప్రాముఖ్యత తీసుకు వచ్చేలా పనిచేస్తామన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వ పరంగా కావాల్సిన మౌలిక వసతుల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. దశల వారిగా నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు చంద్రబాబు. ఐదేళ్లలో శాశ్వత అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో నైపుణ్య గణన చేపడతామని.. అందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అంతేకాకుండా.. మానవ వనరులను మూలధన వనరులుగా మార్చి సంపద సృష్టిస్తామని చెప్పారు. అమరావతి నిర్మాణం నిరంతర ప్రక్రియ.. మరోవైపు.. తెలంగాణ సీఎం రేవంత్ తో సమావేశంలో ఇరు రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇస్తూ సమస్యలు పరిష్కరించుకోవలనేది తమ లక్ష్యమని తెలిపారు. ఏపీలో పెట్టుబడులకు ఇబ్బంది లేదు.. ఈ ఏడాది దావోస్ కి వెళ్తా.. ఏపీకి పెట్టుబడులు తెస్తామని చంద్రబాబు చెప్పారు.

జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

బీహార్‌లో కుప్పకూలుతున్న వంతెనలు

16మంది ఇంజనీర్లను సస్పెండ్ చేసిన ప్రభుత్వం

లక్నో, జూలై5 (జనంసాక్షి): బీహార్‌లో గడచిన 15 రోజుల్లో పది వంతెనలు కూలిపోయిన పర్యవసానంగా రాష్ట్ర జల వనరుల శాఖ ఇంజనీర్లు 16 మందిని సస్పెండ్ చేసినట్లు ఆ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. బీహార్ అభివృద్ధి విభాగం కార్యదర్శి చైతన్య ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ, దీనిని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విషయంగా పరిగణిస్తున్నదని చెప్పారు. వంతెనల నిర్మాణానికి బాధ్యులైన కాంట్రాక్టర్ల జాడ తీస్తామని, వారిపై చర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని శరణ్ జిల్లాలో గురువారం పదవ వంతెన కూలిపోయింది. గడచిన 24 గంటల్లో శరణ్ జిల్లాలో కూలిన మూడవ వంతెన అది. కూలిపోయిన పది వంతెనలు శివన్, శరణ్, మధుబని, అరారియా, తూర్పు చంపారణ్, కిషన్‌గంజ్ జిల్లాలో ఉన్నాయి. 'అన్ని పాత వంతెనలపై సర్వే చేయాలని, తక్షణ మరమ్మతులు అవసరమైన వాటిని గుర్తించాలని బుధవారం సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి (నితీశ్ కుమార్) అధికారులను ఆదేశించారు' అని ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి విలేకరులకు తెలియజేశారు. వంతెనలు కూలిపోవడంపై దర్యాప్తు సాగుతోందని ఆయన చెప్పారు. కాగా, జూన్ 18 నుంచి బీహార్‌లో 12 వంతెనలు కూలిపోయాయని ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ ఆరోపించారు. 'జూన్ 18 నుంచి బీహార్‌లో 12 వంతెనలు కూలిపోయాయి. బీహార్‌లో ఈ సంఘటనలపై ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇద్దరూ మౌనం వహించారు. సత్పరిపాలన, అవినీతి రహిత ప్రభుత్వం ప్రకటనలకు ఏమైంది?' అని తేజస్వి 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. 'రాష్ట్ర ప్రభుత్వంలో ప్రతి శాఖలో అవినీతి ఎంతగా ప్రబలిపోయిందో ఈ సంఘటనలు సూచిస్తున్నాయి' అని తేజస్వి ఆరోపించారు. బీహార్ రోడ్డు నిర్మాణ శాఖ ఒక వంతెన నిర్వహణ విధానాన్ని సిద్ధం చేసి, సాధ్యమైనంత త్వరగా తన ప్లాన్‌ను రూపొందించవలసిందిగా గ్రామీణ పనుల శాఖను కోరింది. తేజస్వి యాదవ్ 15 నెలలకు పైగా గ్రామీణ పనుల శాఖను నిర్వహించినప్పుడుఈ పరిస్థితిని సరిదిద్దేందుకు ఏమీ చేయలేదని రాష్ట్ర గ్రామీణ పనుల శాఖ మంత్రి అశోక్ చౌదరి విమర్శించారు. 'పూర్వపు మహాఘట్‌బంధన్ ప్రభుత్వ హయాంలో 15 నెలలకు పైగా తాను ఈ మంత్రిత్వశాఖను నిర్వహించిన విషయాన్ని ఆర్‌జెడి నేత (తేజస్వి యాదవ్) గుర్తుంచుకోవాలి. అప్పుడు ఆయన ఏమి చేశారు? ఈ సంక్షోభానికి పూర్వపు ఆర్‌జెడి సారథ్య బీహార్ ప్రభుత్వాన్ని, ఆయనను బాధ్యులను చేయాలి' అని అశోక్ చౌదరి అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
06.07.2024

అధికారికి స్వాగతం

ఎడపల్లి (జనంసాక్షి):
ఎడపల్లి మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పాల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ నంద కుమారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలం లోని ప్రజా సమస్యల పరిష్కారంలో అధి కారులు చొరవ చూపాలన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనించాలని అందుకు అధికా రులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. మరి ముఖ్యంగా గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, పారిశుద్ధం, వీధి దీపాలు వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరిం చాలని నంద కుమారి కోరారు. ఈ మేరకు నంద కుమారికి ఎంపీడీవో శంకర్, ఎంపీఓ రవి ప్రకాష్ రెడ్డి, ఎంపీడీవో అధికారులు శేఖర్,శ్రీవాణి, స్వరూప పుష్పగుచ్చం అందించారు.

బోధన్ ప్రత్యేక అధికారిగా తరుణ్ కుమార్

బోధన్(జనంసాక్షి) బోధన్ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పంచాయతీ అధికారి సిహెచ్ తరుణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి సిహెచ్ తరుణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలన్నారు. తాగునీరు, పారిశుద్ధం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మాత్రం శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.డీఎల్పీవో సాయి బాబా, బోధన్ మండల ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో మధుకర్, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయ అధికారి రాజబాబు తదితరులు ఉన్నారు.

శానిటేషన్ పనులు పరిశీలన

ఇబ్రహీంపట్నం(జనంసాక్షి): ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్రండి గ్రామంలో ఫ్రేడే డ్రైడే మరియు శానిటేషన్ పనులను ఎంపిఓ కృపాకర్ పరిశీలించారు. గ్రామములో వర్షకాలం దృష్టి అంటు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు. గ్రామములో శానిటేషన్ ఎప్పటికప్పుడు బ్లీచింగ్ దోమలమందు పిచికారి చేయాలని కార్యదర్శి ని ఆదేశించారు. కార్యదర్శి మనోజ్ , కారొబార్ రతన్ , జి.పి.సిబ్బంది గంగాధర్ ,ఆశాలు శారద , వి ఓ ఏ గాయత్రీ విజయ పాల్గొన్నారు.

కదులుతున్న రైలు ఎక్కబోయి.. వ్యక్తి మృతి

జమ్మికుంట(జనంసాక్షి): శుక్రవారం మధ్యాహ్నం కాజీపేట నుండి మంచిర్యాల వైపు వెళ్లే దానాపూర్ ఎక్స్ ప్రెస్ రైలు జమ్మికుంట రైల్వే స్టేషన్లో ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ పైకి వచ్చి కదులుతున్న సమయంలో జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్ అనే (50) సంవత్సరాల వ్యక్తి రైలు ఎక్కే ప్రయత్నంలో జారీ క్రింద పడ్డాడు. విషయం గమనించిన స్టేషన్ మాస్టర్ జమ్మికుంట 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించగా వెంటనే అక్కడికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెళ్లి చూడగా తలకు బలమైన గాయం అయినందున మరణించాడని నిర్ధారించారు. అక్కడే ఉన్న ఆర్ పి ఎఫ్ పోలీస్ కానిస్టేబుల్ రైల్వే పోలీసులకు సమాచారం అందించి మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

ఎల్ఓసి అందజేత

మంథని, (జనంసాక్షి) మంత్రి శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మలహార్‌రావు మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన నీలం రవ కికి రూ.1లక్షా 10వేల ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు. రవళి నిమ్స్ ఆసుపత్రిలో చర్మవ్యాధికి సంబంధించి అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రికి వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తత వీరికి ఎల్ఓసి మంజూరు చేయించారు. ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మా బొగ్గు మాకే..

- గనుల వేలాన్ని రద్దు చేయాలి
- సింగరేణికే కేటాయించాలి
- లేదంటే పోరాటం ఉధృతం
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

కరీంనగర్ బ్యూరో, జులై 05 (జనంసాక్షి) బొగ్గు గనుల వేలాన్ని వెంటనే రద్దు చేయాలని సింగరేణి సంస్థకే కేటాయించాలని లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం రోజు స్థానిక కలెక్టరేట్ ముందు వామపక్షా పార్టీల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ... తెలంగాణకు తలమానికమైన బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడం అంటే తెలంగాణ తలను నరికివేసి మొండాన్ని మిగిల్చడమేనని ఎద్దేవా చేశారు. మోడీ రామగుండం పర్యటన చేసిన సందర్భంగా సింగరేణిని వేలం వేయమని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచాక తెలంగాణ సంపదను కార్పొరేట్ శక్తులకు అమ్ముకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బొగ్గు నిక్షేపాలు అధికంగా ఉన్నాయని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ సంపదను దోచుకోవడానికే తెలంగాణ ప్రాంతానికి చెందిన కిషన్ రెడ్డికి బొగ్గు గనుల కేంద్రమంత్రి పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , కిషన్ రెడ్డి వేలంపాటలో స్వయంగా పాల్గొనడం వెనక ఆంతర్యం ఏంటనీ ప్రశ్నించారు. రైతు ఉద్యమ స్ఫూర్తితో బొగ్గు బ్లాక్ ల వేలాన్ని రద్దు చేసేంత వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బొగ్గు గనులను వేలం వేస్తే వేలాదిమంది సింగరేణి కార్మికుల ఆగం అవుతాయని, తెలంగాణ ఆర్థిక సంపదను అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకొని తెలంగాణ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న నరేంద్ర మోడీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు పార్లమెంట్ లో బొగ్గు బ్లాక్ ల రద్దు చేయాలని పోరాడాలని లేదంటే తెలంగాణలో తిరగనివ్వమని హెచ్చరించారు. వామపక్ష పార్టీలు అన్ని ట్రేడ్ యూనియన్ లను, ఇతర పార్టీలను కలుపుకొని పార్లమెంటులో, బయట ప్రత్యక్ష ఆందోళన, పోరాటాలను ఉధృతం చేస్తామని ఇది ఆరంభం మాత్రమే ముందు ముందు మరింత ఉధృతంగా పోరాడుతామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు పవన్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముకుంద రెడ్డి, సత్యం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ప్రసాద్, తెలుగుదేశం నగర అధ్యక్షులు ఆగయ్య, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు సృజన్ కుమార్, సురేందర్ రెడ్డి, అశోక్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సంపత్, నరేష్ పటేల్, వామపక్ష పార్టీల నాయకులు సమ్మయ్య, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఖని'లో కదంతొక్కిన నల్ల సూర్యులు

గోదావరిఖని(జనంసాక్షి):తెలంగాణలో ఉన్న నూతన బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణి కి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి),సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీకి డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే దేశంలో ఉన్న బొగ్గుగనులను కోల్ ఇండియా, సింగరేణికి ఇవ్వకుండా వేలం ద్వారా ప్రైవేటు వారికి ఇచ్చేందుకు చర్యలు ప్రారంభించిందని ఆయన ఆరోపించారు. జూలై 17న హైదరాబాద్‌లో వేలం వేసే ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసి, వేలం ప్రక్రియను అడ్డుకుంటామని ఆయన తెలిపారు.తెలంగాణ బిడ్డ గా ఉన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణి రక్షణకై పాటుపడాలని ఆయన కోరారు. కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్ ప్రకాశ్, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కడారి సునీల్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు రాజారత్నం, రాంచందర్, బ్రాంచి కార్యదర్శులు పోషం, రవిందర్, ఎం.రాంచంద్రా రెడ్డి, సిపిఐ, ఏఐటియుసి ప్రజా సంఘాల నాయకులు మోహన్, గోవర్ధన్, కే.కనకరాజు, అశోక్, మహేష్, శ్రీనివాస్, దినెష్, మల్లయ్య, ఎం.ఎ. గౌస్, ఓదేమ్మ , ఆఫీసు కార్యదర్శి రమేష్ కుమార్‌తో గనుల పిట్ కార్యదర్శులు, కార్మికు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సింగరేణికి కేటాయించాలి.:సీఐటీయూ..
కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు, తెలంగాణలోని బొగ్గుబ్లాక్‌లను సింగరేణి కేటాయించాలని డిమాండ్ చేస్తూ మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, చలో పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ ధర్నా విజయవంతం కోసం, రామగుండం రీజన్లోని మూడు బ్రాంచిల కార్యకర్తలు బైక్ ర్యాలీగా బయలుదేరడం జరిగిందని, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రచార కార్యదర్శి మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం భారతదేశంలోని బొగ్గు గనులతో పాటు తెలంగాణలోని మంచిర్యాల జిల్లా శ్రావణపల్లి బొగ్గుబ్లాక్ ను ఈ వేలం వేస్తున్నారని, సింగరేణి యాజ మాన్యం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి బొగ్గు బ్లాక్ లను అన్వేషించినప్పటికీ సింగరేణి కేటా యించకుండా కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం ఈ వేలం వేయటాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్‌కు బైక్ ర్యాలీగా బయ లుదేరి ధర్నా నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ సాధన కోసం సకల జనుల సమ్మె చేసి తెలంగాణ సాధించుకున్న చరిత్ర సింగరేణి కార్మికులదని మా బొగ్గు మా గనులు మాకే ఇవ్వాలని డిమాండ్ చేశారు, అదే ఉద్యమ స్ఫూర్తితో మా బొగ్గు బ్లాకులు సింగరేణి కేటాయించే వరకు పోరాటం ఆపేది లేదని ఎంతటి పోరాటానికైనా అవసరమైతే సమ్మె కైనా సిద్ధం అయ్యి సాధించుకునే వరకు పోరాటం ఆపేది లేదన్నారు. కలెక్టర్ ఆఫీస్ ముందు మూడు గంటలు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కి వినతి పత్రం అందిం చడం జరిగిందన్నారు రామగుండం రీజన్లోని మూడు బ్రాంచిల అధ్యక్ష కార్యదర్శులు, రాజ మౌళి, శ్రీనివాస్, వినయ్, ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, కొమరయ్య, కుమార్, రాష్ట్ర నాయకులు నరహరి రావు, వెంకన్న, మహేష్, రవి, సురేష్, శ్రీనివాస్, శివరాంరెడ్డి, శంకరన్న, శివరామకృష్ణారెడ్డి, మల్లేష్, నవీన్ కుమార్, యాదగిరి, కార్యకర్తలు వెళ్లారు,

అవార్డు గ్రహీతకు సన్మానం

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 5 (జనంసాక్షి): డాక్టరేట్ అవార్డు గ్రహీత రాపెల్లి శ్రీధర్ ను శుక్రవారం వేములవాడ మార్కండేయ నగర్ లోని పద్మశాలి సేవా సంస్థ వారు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సిరిపురం రమేష్ మాట్లాడుతూ పద్మశాలి కుల బంధవుడైన శ్రీధర్ తాను చేసిన సేవలను గుర్తించి డాక్టరేట్ అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. సంస్థ మాజీ అధ్యక్షులు కొక్కుల రాజు మాట్లాడుతూ శ్రీధర్ భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందలన్నారు. ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ నేను చేసిన సామాజిక సేవలకు నాకు అవార్డు రావడం ఎంత సంతోషంగా వుందని, నా మిత్రులు కుల బంధవులు ఆదరణ సంతోషంగా ఉందని,నా వంతు సేవలు ఏళ్ల వేళల అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి మద్దిరాల నరేష్,వేముల శ్రీనివాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

చొప్పదండి, జులై05 (జనం సాక్షి)
చొప్పదండి పట్టణంలో చేపడుతున్న సెంట్రలైటింగ్ పనులను తొందరగా ప్రారంభించి, పనులు పూర్తి చేయాలని మునిసిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ కాంట్రాక్టర్ జగ్గారెడ్డికి సూచించారు. సెంట్రలైటింగ్ పనుల పురోగతిపై శుక్రవారం కాంట్రాక్టర్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ పురపాలక సంఘం చొప్పదండి పరిధిలో జరుగుచున్న అభివృద్ధి పనులలో భాగంగా సిద్దార్థ స్కూల్ నుండి నవోదయ విద్యాలయం వరకు మంజూరి కాబడిన రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులు నిలిపివేయడంతో రోడ్డు ఇరుకుగా మారి రహదారిపై ప్రయాణం వారికి ఇబ్బందులు పడడంతో పాటు తరచుగా ప్రమాదములు జరుగుతున్నాయని, పనులను త్వరగా పూర్తిచేయాలి సూచించారు. కమిషనర్ నాగరాజు, వార్డు కౌన్సిలర్లు కొట్టె అశోక్, కొత్తూరి మహేష్, నాయకులు గుర్రం భూంరెడ్డి, మహేశుని మల్లేశం, పెరుమాండ్ల గంగయ్య, దండె క్రిష్ణ, నలుమాచు రామక్రిష్ణ పాల్గొన్నారు.

డిఎల్పీఓ సరెండర్

మంథని(జనంసాక్షి) :మంథని డివిజనల్ పంచాయతీ అధికారి ఎ.శంకర్ ను కమిషనర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, హైదరాబాద్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. డివిజనల్ పంచాయతీ అధికారి ఎ.శంకర్ సేవలు సంతృప్తికరంగా లేవని భావించిన కలెక్టర్ ఆయనను సరెండర్ చేసి పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి వి. వేణు గోపాల్ కు మంథని డివిజనల్ పంచాయతీ అధికారి పోస్టుకు ఇన్చార్జిగానియమించారు.

సమస్యలు పరిష్కరించాలని వెలిచాలకు వినతి

కరీంనగర్ బ్యూరో, జులై 05 (జనంసాక్షి): పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావును కరీం నగర్‌లో వారి స్వగృహంలో కలసి వినతిపత్రం అందజేశారు. 2003 లో నియమించబడిన 300 మందిలో కరీంనగర్ జిల్లాకు చెందిన 22 మంది ఉద్యోగులు రాజేందర్ రావు ను కలిసి మాకు ప్రభుత్వం తరపున సరైన న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారం తో ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసి మీ సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని మాటివ్వడం జరిగిందని తెలిపారు

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

ఇబ్రహీంపట్నం (జనంసాక్షి):తిమ్మాపూర్ తండాలో గుడుంబా స్థావరాలపై పోలీసులు ఎక్సైజ్ శాఖ వారితో సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క దాడిలో 6 లీటర్ల గుడుంబాను,90 లీటర్ ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని గుడుంబా స్థావరాని ధ్వంసం చేయడం జరిగింది. వరైనా గుడుంబా గురించి పోలీసు స్టేషన్ కి సమా చారం అందించాలని కోరారు. వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వినోద్ రాథోడ్, ఎస్.ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు

పులకింపచేసిన అల్ఫోర్స్ 'మెహెంది ఉత్సవ్'

కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అట్టహాసంగా ఏర్పాటుచేసిన టుపంటి మెహెంది ఉత్సవ్ పులకింపజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాఢ మాసం చాలా విశిష్టమైనదని ఎంతో ప్రత్యేకత కల్గి ఉందని తెలుపుతూ ఈ మాసంలో చాలా మంది మహిళలు ప్రకృతి ఒడి అందాన్ని ఆశ్వాదించాలనుకుంటారని ఇతరులకు తెలియజేయడానికై ఆసక్తితో ఉంటారని వారు చెప్పారు. పల్లెటూర్లలో ఆషాఢమాసం రాగానే భోనాలకు ఇచ్చే ప్రాధాన్యత మైదాకు ఉత్సవానికి అంతే ప్రాధాన్యత ఇస్తారని దీని ద్వారా ప్రకృతి అందాన్ని వ్యాపింపచేసినవారతామని అభిప్రాయపడ్డారు. వేడుకలలో భాగంగా చిన్నారులు సాంప్రదాయ దుస్తులను ధరించి పండుగ వాతవరానాన్ని విస్తృతం చేశారని చిన్నారులు ప్రదర్శించిన "అమ్మమ్మతెచ్చింది మైదాకు నానమ్మ తెచ్చింది మైదాకు మేము పెట్టుకున్నాం మైదాకు", "మాఇంట్లో మొలిసింది ఆకు మైదాకు మెరిసింది ఆకు మైదాకు" పలు నృత్యాలు చాలా ఆకర్షనీయంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. - కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :

బోనమెత్తిన రాజ్ ఠాకూర్

ఓసీపీ-3 బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

యైటింక్లయిన్ కాలని (జనంసాక్షి): సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 కృషి భవన్‌లో జరిగిన బోనాల జాతరంలో రామగుండం ఎమ్మేల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ దంపతుల పాల్గొన్నారు. ముందుగా ఎమ్మేల్యే దంపతులను ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. శుక్రవారం సింగరేణి కార్మికుల ఆహ్వాన మేరకు శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ బోనాల జాతరలో పాల్గొని బోనమెత్తి అమ్మవారికి మొక్కులు సమర్పించుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రామగుండం నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. బోనం చెల్లించి కొబ్బరి కాయలు కొట్టి మొక్కుకున్నారు, అనంతరం ఎమ్మెల్యే దంపతులను జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, పీఓ సుంకరి మధుసూధన్‌లు శాలువాతో సత్కరించారు, అదే విధంగా అక్కడి జిఎంతో మాట్లాడుతూ డ్రైనేజీ, రోడ్ల విషయంలో సమస్యలను పరిష్కారం చేయాలని సింగరేణి అధికారులకు సూచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, ఐఎన్‌టీయూసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అజాగ్రత్తతోనే కూలిన బ్రిడ్జి గడ్డర్లు

- ఆనాడే చర్యలు తీసుకుంటే ఇలా జరిగేది కాదు
- దోచుకోవడంపై ఉన్నదృష్టి సమస్యలపై ఉండదా?
- ఘటనకు పూర్తి బాధ్యత ఆయనదే:మాజీ ఎమ్మెల్యే మధుకర్

ముత్తారం (జనంసాక్షి):ఎంపీ ఎలక్షన్ సమయంలో ముత్తారం మండలం ఓడేడ్ మానేరు వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి మూడు గార్డర్లు గాలికి కూలిపోతే పరిశీలించిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తగిన చర్యలు తీసుకోకుండా అజాగ్రత్తగా వ్యవహరించడం మూలంగానే ఈనాడు మళ్లీ ఐదు గార్డర్లు కూలిపోయాయని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆరోపించారు. శుక్రవారం ఓడేడ్ బ్రిడ్జి కూలిన గార్డర్‌లను ఆయన పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆనాడు కూలిన గార్డర్లను పరిశీలించిన ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణంలో అవినీతి జరిగిందని, మొత్తం బయటకు తీస్తానంటూ మాట్లాడాడని, మళ్లీ అటువైపు కన్నెత్తి చూడలేదన్నారు.ఆనాడే చర్యలు తీసుకుంటే ఈనాడు ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా దోచుకోవడంపై ఉన్న దృష్టి ప్రజాసమస్యలపై లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.50కోట్ల నిధులు తీసుకువచ్చామని, అయితే త్రీ పర్సంట్ లెస్‌తో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ అలసత్వం వల్ల మధ్యలోనే పనులు ఆగిపోయాయని అన్నారు. అయితే అటు తర్వాత ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీధర్‌బాబు ఓడేడ్ బ్రిడ్జి గురించి ఆలోచన చేయలేదని, కనీసం పర్యవేక్షన చేయలేదన్నారు. మట్టి, ఇసుక, ల్యాండ్ మాఫియాలకు తెరలేపారని అన్నారు. ఇసుక తాత ముత్తాతల ఆస్తి అన్న ఎమ్మెల్యే ఈనాడు ఇసుక తరలింపును ఎందుకు ఆపడం లేదో సమాధానంచెప్పాలన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో వచ్చి ఓడేడ్ బ్రిడ్జి కూలిన గార్డర్‌లను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటే ఈనాడు ఈ విపత్తు జరిగేది కాదని, ఇందుకు నైతిక బాధ్యత ఎమ్మెల్యే వహించాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పెద్దంపేట, మోదుడు ప్రజల కష్టాలను గుర్తించి బ్రిడ్జి నిర్మాణాలు చేశామని, గత తండ్రి కొడుకుల పాలనలో నియోజకవర్గంలో ఒక్కబ్రిడ్జినిర్మించలేదని, పీవీ నర్సింహరావు తర్వాత తానే ఈ ప్రాంతంలో బ్రిడ్జిలు నిర్మించిన చరిత్ర ఉందన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ యంపిపి జక్కుల ముత్తయ్య మాజీ వైస్ యంపిపి సుదాటి రవిందర్ రావు మాజీ సింగల్ విండో చైర్మేన్ గుజ్జుల రాజిరేడ్డి మాజీ సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు నూనే కుమార్ మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ నాయకులు నాంపాని సమ్మయ్య ఏర్రం సదానందం,గిరి వీరేందర్ ,నరేడ్ల రమేష్,ఎర్రవేల్లి పాపరావు అలువోజు రవిందర్ తిత్తుల శ్రీనివాస్ పూదరి మహేందర్ లతో తదితరులు పాల్గొన్నారు

త్వరలో విద్యుత్ బిల్లులపై క్యూఆర్ కోడ్

వచ్చే నెల నుండి అందుబాటులోకి వచ్చే అవకాశంకంపెనీ లిమిటెడ్ విద్యుత్ బిల్లులపై చెల్లింపులు చేయడానికి క్యూఆర్ కోడ్‌ను ముద్రించాలని యోచిస్తున్నట్లు సమాచారం. సమాచారం ప్రకారం, కోడ్‌తో కూడిన బిల్లులు వచ్చే నెల నుండి వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు తమ మొబైల్ వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ ద్వారా కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వారి బిల్లులను చెల్లించవచ్చు. కొత్త నిబంధనల వల్ల బిల్లుల వసూళ్లపై ఇప్పట్లో ప్రభావం పడలేదని డిస్కమ్ అధికారులు పేర్కొంటున్నారు . శుక్రవారం ఉదయం 10 గంటల వరకు దాదాపు 1.20 లక్షల మంది వినియోగదారులు బిల్లులు చెల్లించినట్లు అధికారులు తెలిపారు.

నవంబర్‌లో సిరీస్..

ఆస్ట్రేలియాకు పోటెత్తనున్న అభిమానులు

పొట్టి ప్రపంచ కప్ విజేతగా భారత జట్టు నవంబర్‌లో ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. కంగారూల గడ్డపై రోహిత్ శర్మ బృందం బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ 2024-25 సిరీస్ ఆడనుంది. దాంతో, ఈ సిరీస్ కోసం భారత అభిమానులు ఆస్ట్రేలియాలో వాలిపోయేందు కు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో భారత్, ఆసీస్ టెస్ట్ సిరీస్ మ్యాచ్ టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. ముఖ్యంగా భారతీయులు పెద్ద సంఖ్యలో టికెట్లు కొంటున్నారని చెప్పింది. గత సీజన్ 2021-22తో పోల్చితే ఈసారి రికార్డు స్థాయిలో ఆరు శాతం అధికంగా టికెట్లు సేల్ అయ్యాయని సీఏ వెల్లడించింది. 'బోర్డర్ - గవాస్కర్ సిరీస్ కోసం చాలామంది భారతీయులు ఆస్ట్రేలియాకు రాబోతున్నారు. వాళ్లకు ఇక్కడ అపూర్వ స్వాగతం లభిస్తుంది. ఇక్కడకు వచ్చే ప్రతి ఒక్కరికి ఏ లోటూ రాకుండా చూడడమే కాకుండా వాళ్లు సిరీస్‌ను ఆస్వాదించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సిరీస్ కచ్చితంగా మర్చిపోలేని జ్ఞాపకం అవుతుంది' అని ఆ దేశ క్రికెట్ జనరల్ మేనేజర్ ఆఫ్ ఈవెంట్స్, ఆపరేషన్స్ జోయెల్ మొరిసన్ ఓ ప్రకటనలో చెప్పుకొచ్చాడు.

32 ఏండ్ల తర్వాత

బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీని 32 ఏండ్ల తర్వాత తొలిసారి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌గా జరుపుతున్నారు. దాంతో, ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నవంబర్ 22న పెర్త్ స్టేడియం వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో సిరీస్ ఆరంభం కానుంది. డే /నైట్ టెస్టు అయిన రెండో మ్యాచ్ అడిలైడ్ స్టేడియంలో డిసెంబర్ 6న షురూ కానుంది. అనంతరం డిసెంబర్ 14న గబ్బాలో మూడో టెస్టు, మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లోడిసెంబర్ 26న నాలుగో టెస్టు, కొత్త ఏడాది జనవరి 3న సిడ్నీ మైదానంలో ఐదో టెస్టు నిర్వహించనున్నారు.

'బుమ్రా' ఎనిమిదో వండర్

పొట్టి ప్రపంచ కప్ విజేతల సన్మాన సభలో విరాట్ కోహ్లీ జట్టు సభ్యులపై ప్రశంసలు కురిపించాడు. మెగా టోర్నీలో టీమిండియా అజేయ జైత్రయాత్రలో కీలక పాత్ర పోషించిన పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఆకాశానికెత్తేశాడు. వాంఖడే స్టేడియంలో 36 వేల మంది అభిమానుల సమక్షంలో బుమ్రాను ఏకంగా 'ఎనిమిదో వింత'గా విరాట్ అభివర్ణించాడు. అంతేకాదు బుమ్రాను ఎనిమిదో వండర్‌గా ప్రకటించడం కోసం తాను అఫిడవిట్‌లపై సంతకం పెడుతానని కోహ్లీ తెలిపాడు. 'విక్టరీ పరేడ్' అనంతరం వాంఖడే స్టేడియంలో జగజ్జేతలకు బీసీసీఐ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది.

ప్రజెంటర్ గౌరవ్ కపూర్ వేదికమీదికి పిలవగానే .. బార్బడోస్‌లోని కెన్సింగ్‌టన్ ఓవల్‌లో ఆద్యంత ఉత్కంఠ రేపిన ఫైనల్ మ్యాచ్ గురించి కోహ్లీ మాట్లాడాడు. 'ఒకానొక దశలో మ్యాచ్ మళ్లీ చేజారుతుంది అనిపించింది. ఆ దశలో ఆఖరి ఐదు ఓవర్లు నిజంగా అద్భుతం. వాటిలో బుమ్రా వేసిన రెండు ఓవర్లు అయితే చాలా స్పెషల్. వరల్డ్ కప్‌లో జట్టును ప్రతిసారి పోటీలోకి తెచ్చిన బుమ్రాను అందరూ అభినందించాల్సిందే. అందుకని అతడు వీలైనన్ని రోజు భారత జట్టుకు ఆడాలని అందరం కోరుకుందాం. బుమ్రాను ప్రపంచంలోని ఎనిమిదో వండర్‌గా ప్రకటించేందుకు అవసరమైన కాగితాలపై నేను సంతకం చేస్తాను. అంతేకాదు ఒకతరంలో కనిపించే మేటి బౌలర్ అతడు. అతడు మనతో కలిసి ఆడుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది' అని కోహ్లీ వెల్లడించాడు.

క్వార్టర్స్‌లో రజావత్

డబుల్స్‌లో త్రిసా-గాయత్రి ముందంజ

భారత యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ కెనడా ఓపెన్‌లో క్వార్టర్స్‌కు దూసుకెళ్లాడు. మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ - గాయత్రి గోపిచంద్‌లు సైతం క్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. తకుమా ఒబయశిని(జపాన్)తో శుక్రవారం జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో రజావత్ తన రాకెట్ పవర్ చూపించాడు. తన కంటే మెరుగైన ర్యాంకర్ అయిన తకుమాకు రజావత్ వరుస సెట్లలో చుక్కలు చూపించాడు. వరుస సెట్లలో21-19, 21-11తో జయభేరి మోగించి క్వార్టర్స్‌లో కాలు మోపాడు. తర్వాతి రౌండ్‌లో నాలుగో సీడ్ అండర్స్ ఆంటోన్సెన్‌తో భారత షట్లర్ తలపడనున్నాడు. ఇక మహిళల డబుల్స్‌లో త్రిసా, గాయత్రి జోడీ అదరగొట్టింది. తమకంటే తక్కువ ర్యాంక్ ద్వయమైన నటస్జా ఆంధోనిసెన్, అలిస్సా ట్రిస్టోసెటొనోపై విక్టరీ సాధించింది. తొలి సెట్ కోల్పోయినా పట్టువిడువక పోరాడిన త్రిసా, గాయత్రి జంట 17-21, 21-7, 21-8తో అలవోకగా గెలుపొందింది. మరో మ్యాచ్‌లో కృష్ణ సాయి, అనుపమలు.. మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్, రుత్విక్‌లు ఓటమి పాలయ్యారు.

రాత్రికి రాత్రే లండన్‌కు వెళ్లిపోయిన కోహ్లీ

వెస్టిండీస్ గడ్డపై టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన భారత జట్టు గురువారం స్వదేశానికి చేరుకున్న విషయం తెలిసిందే. ముంబైలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న టీమిండియా.. ఆపై వాంఖడె స్టేడియంలో బీసీసీఐ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొంది. ప్రపంచకప్ విజయోత్సవాల అనంతరం టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ.. రాత్రికి రాత్రే లండన్‌కు బయల్దేరాడు. ముంబై విమానాశ్రమంలోకి విరాట్ వెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. విరాట్ కోహ్లీ ఉన్నపలంగా లండన్‌కు ఎందుకు వెళ్లిపోయాడని ఫాన్స్ ఆరా తీస్తున్నారు. విరాట్ తన కుటుంబాన్ని కలిసేందుకు లండన్‌కు పాయమయ్యాడట. కోహ్లీ సతీమణి, బాలీవుడ్ హీరోయిన్ అనుష్క శర్మ ప్రస్తుతం పిల్లలతో (వామికా, అకాయ్) కలిసి లండన్‌లో ఉన్నారు. వారిని కలిసేందుకు ముంబై నుంచి రాత్రికి రాత్రే లండన్ వెళ్లిపోయాడు. తుపాను కారణంగా బార్బడోస్‌లో విరాట్ చిక్కుకుపోయాడు. తుఫాను తగ్గిన వెంటనే.. బీసీసీఐ ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో విరాట్ సహా టీమిండియా ప్లేయర్స్ జూలై 4న భారతదేశానికి వచ్చారు.అకాయ్‌కు జన్మనిచ్చేందుకు అనుష్క శర్మ లండన్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 15న అకాయ్ జన్మించాడు. అప్పటినుంచి అనుష్క లండన్‌లోనే ఉంటున్నారు. విరాట్ టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఇప్పట్లో అతడు టీమిండియాకు ఆడే అవకాశం లేదు. జులై ఆఖరులో శ్రీలంక పర్యటనలో వన్డే సిరీస్ ఉన్నప్పటికీ.. విరాట్ ఆడే అవకాశాలు లేవు. అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్ సమయానికి విరాట్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

జింబాబ్వే టూర్‌లో సంచలనాలకు

సిద్ధమైన వాషింగ్టన్ సుందర్

టీమ్ ఇండియా ప్రముఖ ఆల్ రౌండర్ ఆటగాడు రవీంద్ర జడేజా అంతర్జాతీయ టీ20కి రిటైర్మెంట్ ప్రకటించాడు. టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు టైటిల్ గెలిచిన వెంటనే జడేజా ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పాడు. తొలుత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించగా, ఆ తర్వాత జడేజా కూడా రిటైర్మెంట్ ప్రకటించాడు. రవీంద్ర జడేజా రిటైర్మెంట్ తర్వాత భారత జట్టులో భారీ లోటు కనిపిస్తుంది. మూడు విభాగాల్లోనూ జడేజా కీలక పాత్ర పోషించాడు. స్పిన్ బౌలింగ్‌తో పాటు, అతను బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కొన్ని అద్భుతమైన షాట్లు కూడా ఆడాడు. తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు చేయడంలో ప్రవీణుడు. అతని ఫీల్డింగ్ కూడా అద్భుతంగా ఉంటుంది. జడేజా తన అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో 74 మ్యాచ్‌ల్లో 515 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 54 వికెట్లు తీశాడు.ఇప్పుడు టీ20లో జడేజా తర్వాత అతని స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారనేది ప్రశ్నగా మారింది. అక్షర్ పటేల్ ఇప్పటికే జట్టులో ఉన్నాడు. అతను ఆడటం ఖాయం. అయితే టీమ్ ఇండియాకు వాషింగ్టన్ సుందర్ రూపంలో మరో ఆప్షన్ కూడా ఉంది. జడేజాలాగే సుందర్ కూడా బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ సమర్థుడు. అతనికి చాలా అనుభవం ఉంది. ఇంతకు ముందు కూడా టీమ్ ఇండియాకు ఆడాడు. వాషింగ్టన్ సుందర్ భారత్ తరపున ఇప్పటివరకు మొత్తం 4 టెస్టులు, 19 వన్డేలు, 43 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. దీంతో అతడు భారత జట్టుకు కొత్త కాదని అర్థమవుతోంది. ఇప్పటి వరకు జడేజా, అక్షర్ పటేల్, అశ్విన్ ఉండటంతో సుందర్ జట్టులో చోటు దక్కించుకోలేక పోయినా ఇప్పుడు సువర్ణావకాశం వచ్చింది. ప్రస్తుతం జింబాబ్వే టూర్‌లో ఉన్న అతను అక్కడ బాగా రాణిస్తే రవీంద్ర జడేజాకు ప్రత్యామ్నాయంగా ఎదగగలడు. అక్షర్ పటేల్ రేసులో ముందంజలో ఉండవచ్చు. కానీ, వాషింగ్టన్ సుందర్ కూడా బలమైన వాదనను వినిపించవచ్చు. ఇప్పుడు అతనికి భారత జట్టులో అవకాశం దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. జింబాబ్వేతో జరిగే తొలి టీ20 మ్యాచ్‌కి టీమిండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11: శుభమాన్ గిల్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, జితేష్ శర్మ, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్/తుషార్ దేశ్‌పాండే.

మీకు ప్రమోషన్ కావాలా.. మీరు రిటైర్డ్ కావాల్సిందే

- ఇది రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారుల తీరు
- విద్యాశాఖ అధికారులా... మజాఖానా
- తప్పుల తడకగా పదోన్నతులు
- ఉద్యోగ విరమణ తర్వాత పదోన్నతి కల్పించిన జిల్లా విద్యాశాఖ అధికారులు
- ఫరూక్ నగర్ మండలం నుండి కొందుర్గు జడ్పిహెచ్ఎస్ స్కూల్‌కు పదోన్నతిపై బదిలీ



షాద్ నగర్ (జనంసాక్షి) :

రంగారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులపై ఇప్పటికే గందరగోళం నెలకొన్న పరిస్థితి తెలిసిందే కానీ షాద్ నగర్ పరిధిలోని ఫరూక్ నగర్ మండలంలోని వెజ్లెర్ల ప్రభుత్వ పాఠశాలలో పనిచేసి పదవి విరమణ పొందిన కే.రవీంద్రనాథ్ అనే ఉపాధ్యాయుడు 1998లో టీచర్ ఉద్యోగం సంపాదించారు 31 మార్చి 2024న ఇప్పటికే పదవి విరమణ పొంది మూడు నెలలు పూర్తి అవుతుంది. ఆయన ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లకు సంబంధించి ఎక్కడ కూడా ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్స్‌లో పాల్గొనలేదు. సర్టిఫికెట్ల పరిశీలన లేదు కానీ వెజ్లెర్ల ప్రభుత్వ పాఠశాల నుండి ప్రమోషన్‌పై జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా కొందుర్గ్ జడ్పీహెచ్ఎస్ స్కూల్‌కు ప్రమోషన్ ఇచ్చారు. ఇలా తప్పుల తడకగా పదోన్నతులు ఇవ్వడంపై జిల్లా విద్యాధికారుల నిర్లక్ష్యం ఎంత మేరకు కొట్టొచ్చినట్టు కనిపిస్తుందో అర్థమవుతుంది. ఇప్పటికే బదిలీలు పదోన్నతులపై కొన్ని ఉపాధ్యాయ సంఘాలు జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశారు. బదిలీలు పదోన్నతులలో గందరకోలం నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది.

కమిషనర్ ఆదేశాల మేరకు కబ్జా చేసిన పార్కును కాపాడిన ఈవిడిఎం అధికారులు

ఖైరతాబాద్, జూలై 05 (జనం సాక్షి):

ఈవిడీఎం కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ లోని ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ రోడ్ నెంబర్ 10 సి అర్బన్ డ్రైవర్ సిటీ పార్కు పక్కన సుమారు 300 గజాల పార్కు స్థలాన్ని రాఘవేందర్రావు అనే వ్యక్తి కబ్జా చేశాడు. స్థానికులు జిహెచ్ఎంసి ఖైరతాబాద్ సర్కిల్ -18 టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈవీడియం, జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో కబ్జా చేసి నిర్మించిన గోడను ఈ వీడియో కమిషనర్ ఆదేశాల మేరకు డిఆర్ఎఫ్ సిబ్బందితో శుక్రవారం కూల్చివే తలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ .. ప్రభుత్వ పార్కు స్థలాలను కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చ రిం చారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఫైర్ ఆఫీసర్ పాపారావు, డిసిపి కె. శ్రీనివాస్, ఏఈ సుజిత్, జిహెచ్ఎంసి సర్కిల్ ఏసిపి సంపత్, డిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

గోల్కొండ బోనాలకు జలమండలి

తాగునీటి సరఫరా ఏర్పాట్లు పూర్తి

గోల్కొండ, జూలై 05 (జనం సాక్షి): గోల్కొండ బోనాలకు వచ్చే భక్తుల కోసం జలమండలి తాగునీటి వసతి కల్పిస్తుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు కూడా పూర్తి చేసింది. కోట ప్రారంభం లో ఉన్న మెట్ల దగ్గరి నుంచి మొదలుకుని.. బోనాలు జరిగే ప్రాంతం వరకు వివిధ స్థానాల్లో తాగునీటి పాయింట్లు ఏర్పాట్లు చేసింది. దీనికోసం అవసరమైన డ్రమ్ములు, సింటెక్స్ ట్యాంకులు, పంపులు, పైప్ లైన్ తో పాటు.. వంట చేసే ప్రాంతంలో స్టాండ్లు కూడా సిద్ధం చేసింది. పైపు లైన్ ద్వారా తాగునీరు అందించేందుకు అవసరమైన ట్రయల్ రన్ కూడా అధికారులు ఇప్పటికే నిర్వహించారు. ఇవే కాకుండా.. వాటర్ ప్యాకెట్లు, గ్లాసులు కూడా అందుబాటులో ఉంచారు. వాటర్ క్యాంపుల దగ్గర టెంట్లు కూడా ఏర్పాటు చేశారు. వీలును బట్టి ఆయా ప్రాంతాల్లో నీటి సరఫరా పాయింట్లు ఏర్పాటు చేశారు. అందులో రాందాస్ బధిఖానా, చోటా బజార్, జిహెచ్ఎంసి వార్డు కార్యాలయం, లంగర్ హౌజ్ వద్ద కూడా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

కోస్గి మున్సిపల్ ఫ్లోర్ లీడర్

చింతల గోవర్ధన్ రెడ్డి భౌతికకాయానికి సీఎం నివాళి

కొడంగల్ జులై 05 (జనం సాక్షి) : కొడంగల్ నియోజకవర్గంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోస్గి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల గోవర్ధన్ రెడ్డి భౌతికకాయానికి సీఎం నివాళి అర్పించారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ దయానంద్ గుప్తకు ఘన సన్మానం

ఎల్బీనగర్, జూలై5 (జనం సాక్షి) :

ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా చైతన్యపురి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు బండా సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి స్వగృహమునందు శాలువా పూలబోకే తో సన్మానించి స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ బి విజయ రంగా ఎక్స్ వార్డ్ మెంబర్, నరేందర్ రెడ్డి ఎక్స్ వార్డ్ మెంబర్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు. బొగ్గరపు దయానంద్ గుప్తా గంధం రవి కేశవ రాహుల్, శివకుమార్, కార్యకర్తలను ఉద్దేశించి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి తన సహాయ సహకారాలు అందిస్తానని పత్రిక ముఖంగా తెలియపరిచారు.

మార్కెట్ కమిటి చైర్మన్‌గా బాల్ రెడ్డి

- వైస్ చైర్మన్‌గా ఎం. నర్సిరెడ్డి
- ఉత్తర్వులు జారీ చేసిన మార్కెట్ శాఖ
- గోశాలలో ఘనంగా సన్మానం

తాండూరు జులై 5(జనంసాక్షి) :

తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిపూర్ బాల్ రెడ్డి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి శాఖ ఉత్తర్వులు జారచేసింది. శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సాయిపూర్ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా మదికొండ నర్సిరెడ్డి, సభ్యులుగా ఎండీ అజ్మత్ అలీ, కె.జర్నప్ప, రాథోడ్ తులసీ రాం, మహమ్మద్ ఖరీం, కోటం ఉదయ్ భాస్కర్ రెడ్డి, ఈడిగి నర్సింహ గౌడ్, ఉప్పరి మొగులయ్య, బిస్మిల్లా బీ, గొనెగారి శ్రీనివాస్, మేకల రాజు, సీహెచ్ బోజిరెడ్డి, ఎం. మాణిక్యం, యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఏడీ, మున్సిపల్ చైర్ పర్సన్‌లను పేర్లను ప్రకటించారు. గత కొన్ని రోజులుగా మార్కెట్ కమిటి విషయంలో ఉత్కంఠత ఏర్పడింది. మార్కెట్ కమిటి చైర్మన్ రిజర్వేషన్‌ను బీసీ జనరల్‌గా రిజర్వు చేసినట్లు ఉత్తర్వుల్లో స్పష్టంచేశారు.దీంతో గోశాలలో నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి నియమితులైన స సందర్భంగా తోటి మిత్రులు,స్వామి జీ తో కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
06 జూలై 2024

మోడీ ఏం చేశాడని కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు?

- నెహ్రూ, ఇందిరాల గురించి మాట్లాడే అర్హత లేదు
- మీడియా సమావేశంలో జగ్గారెడ్డి

హైదరాబాద్, జూలై 5 (జనంసాక్షి) : నరేంద్ర మోడీ తన రాజకీయ జీవితంలో ఏం చేశాడని కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారని, నెహ్రూ.. ఇందిరా గాంధీల గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి అన్నారు. తన ఆస్తులను దేశం కోసం పంచిన చరిత్ర నెహ్రూ, ఇందిరమ్మదని, రాహుల్ గాంధీకి ప్రభుత్వ క్వార్టార్స్ కూడా లేకుండా చేసిన చరిత్ర మోడీదని తెలిపారు. గాంధీభవన్‌లో ఆయన శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రపతి ప్రసంగంలో నెహ్రూ, ఇందిరమ్మ గురించి బీజేపీ అవాస్తవాలు చెప్పించిందని, గరీబ్ హఠావో భూటకం అని అప్పుడున్న వాజ్ పాయ్.. అద్వానీ ఎందుకు అనలేదని ప్రశ్నించారు. దేశం ప్రజల కోసం నెహ్రూ 3259 రోజులు జైల్లో గడిపారని, దేశం కోసం ఎప్పుడైనా మోడీ జైలుకు వెళ్లాడా.? అని ప్రశ్నించారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించింది అనేది అవాస్తవం.. న్యాయ శాఖ మంత్రిని చేసిందే నెహ్రూ అని తెలిపారు. పార్లమెంట్ లో రాష్ట్రపతి ప్రసంగం విని బాధ అనిపించిందని, ఏ ప్రభుత్వం ఉన్నా.. ఆ ప్రభుత్వం ఏం చేసింది అనే డ్రాఫ్ట్ ఇస్తుందని, దాన్నే రాష్ట్ర పతి చదువుతారని, వాస్తవాలు ఏంటి.. అవస్తవాలు ఏంటని సవరణ చేసుకొనే వీలు ఉంటుందని తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగంలో లేనివి ఉన్నట్టు చెప్పించే ప్రయత్నం చేశారన్నారు. నెహ్రూ.. ఇందిరా గాంధీల గురించి చెడు చెప్పించే ప్రయత్నం చేశారన్నారు. గాంధీ నాయకత్వం లోనే నెహ్రూ ప్రధాని అయ్యారని, స్వాతంత్రం రాకముందు 200 ఏండ్లు బ్రిటిష్ పాలన జరిగిందని తెలిపారు. నెహ్రూ ప్రధాని అయ్యాకా.. ప్రజలే ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని అవకాశం వచ్చిందని, బ్రిటిష్ వాళ్ళు చేసినట్టు నెహ్రూ పాలన చేయలేదన్నారు. ఎవరి స్వాతంత్ర్యం వాళ్లకు ఉండాలని స్వేచ్ఛనిచ్చారని, బీజేపీ నేతలు ఇవాళ పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్నారంటే..అలాంటి స్వేచ్ఛ ఇచ్చింది నెహ్రూనే కదా..? అని ప్రశ్నించారు. అంబేద్కర్ ని ఓడించింది కాంగ్రెస్ అంటుంది బీజేపీ.. అప్పుడు ఇప్పుడున్న బీజేపీ నేతలు ఉన్నారా..? ప్రశ్నించారు. వాజ్ పాయ్.. అద్వానీ అంబేద్కర్ ని ఓడించింది కాంగ్రెస్ అని ఏనాడైనా అన్నారా..? అని, ఇప్పుడు కాషాయ డ్రెస్సులు వేసుకుని పార్లమెంట్ కి వచ్చిన వాళ్ళు... మోడీ..అమిత్ షా లు మట్లాడుతున్నారని తెలిపారు. అంబేద్కర్ ఓడిపోయిన తర్వాత అంబేద్కర్ ని ఎంపీగా చేసి.. న్యాయశాఖ మంత్రిగా ఎంపిక చేశారు నెహ్రూనేనన్నారు. అంబెడ్కర్ కే రాజ్యాంగం రాసే బాధ్యత కూడా అప్పగించింది నెహ్రూనేనని, ఈ జ్ఞానం బీజేపీ నేతలకు లేకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికి ఇందిరమ్మ ఇచ్చిన ఇంటి జాగా.. ఇండ్లు ఉన్నాయని తెలిపారు. నెహ్రూ 3259 రోజులు జైల్లో గడిపారని, నెహ్రూ.. నుండి రాహుల్ గాంధీ వరకు సొంత ఇల్లు లేదని, దేశం కోసం ఆస్తులు దానం చేసిన చరిత్ర నెహ్రూలదని, రాహుల్ గాంధీ క్వర్టార్స్ కాళీ చేసి బయటకు పంపిన చరిత్ర మోడీదని తెలిపారు. పవన్ కళ్యాణ్ మద్దతు లేకుంటే బీజేపీ అధికారంలోకి వచ్చేది కాదని తెలిపారు.

ఆర్టీసీ బస్సులో ఆడబిడ్డకు జన్మనిచ్చిన మహిళ

- మానవత్వం చాటుకున్న మహిళ కండక్టర్

హైదరాబాద్, జులై 05 (జనంసాక్షి) : ఆర్టీసీ బస్సులో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ గర్భిణికి ఆర్టీసీ కండక్టర్ పురుడు పోసి మానవత్వం చాటుకున్నారు. ముషీరాబాద్ డిపోకు చెందిన 1 జెడ్ రూట్ బస్సులో శుక్రవారం ఉదయం శ్వేతా రత్నం అనే గర్భిణీ ఆరాంఘర్ లో ఎక్కారు. బహదూర్ పూరా వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ ఆర్. సరోజ అప్రమ త్తమై మహిళా ప్రయాణికుల సాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం సమీపంలోని గవర్నమెంట్ మెటర్నటీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నారు. బస్సులోనే కాన్పు చేసి మానవత్వం చాటు కున్న కండక్టర్ సరోజతో పాటు సహా మహిళా ప్రయాణికులను టీజీఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అభినందనలు తెలియ జేశారు. అప్రమత్తమై సకాలంలో స్పందించడం వల్లే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు సేవా స్ఫూర్తిని ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం ప్రశంసనీ యమని అన్నారు.

కరీంనగర్ ప్రయివేటు ఆస్పత్రిలో వైద్య బృందం తనిఖీలు

కరీంనగర్ బ్యూరో, జులై 05 (జనం సాక్షి) : జిల్లా కలెక్టర్ ఆదేశం ప్రకారం కరీంనగర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుజాత, వైద్య బృందం జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ను తనిఖీ చేసి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ ఆక్ట్ ప్రకారం బయోమెడికల్ వెస్ట్ మేనేజ్మెంట్, ఇతర పత్రాలను చూడడం జరిగిందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుజాత తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రులు (అల్లోపతీ, అయూష్, యూనాని, సిద్ధ) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ , స్కానింగ్, ఇమేజింగ్ సెంటర్లు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ధరల పట్టిక బోర్డులను ప్రధార్శించాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో డాక్టర్ల , సిబ్బంది వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు ఫైర్ సేఫ్టీ, పొల్యూషన్ నో అబ్జెక్షన్ సెర్టిఫికట్, బయోమెడికల్ వెస్ట్ మేనేజ్మెంట్ , మున్సిపాలిటీ రూల్స్ నియమ, నిబందనలను పాటించాలని అన్నీ ఆసుపత్రులు వ్యర్థాలను బయోమెడికల్ వెస్ట్ మేనేజ్మెంట్ నిబంధనల ప్రకారం జిల్లాలో ప్రభుత్వంతో ఒప్పందం అయిన ఇన్సినేటర్స్ వాళ్ళకి ఇచ్చినట్లయితే ఒప్పందం ప్రకారం, శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థాలను తొలగిస్తారన్నారు. నిబంధనల ప్రకారం లేని ప్రైవేట్ హాస్పిటల్స్ , స్కానింగ్, ఇమేజింగ్ సెంటర్లపై తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని గుర్తింపులేని ఆసుపత్రులను గుర్తించి, వారికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందని కరీంనగర్ జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత తెలిపారు.

ప్రజాసమస్యలపై ఎండగట్టాలి

- జీహెచ్ఎంసీ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్ల నిర్ణయం

హైదరాబాద్, జూలై 5 (జనంసాక్షి) : ప్రజా సమస్యలు, నగరంలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల పై జీహెచ్ఎంసీ సమావేశంలో ముక్తకంఠంతో ప్రశ్నించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్ లతో జరిగిన సమావేశంలో నిర్ణయించారు. 6న జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో శుక్రవారం తెలంగాణ భవన్ లో జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్ ల సమావేశం లో కౌన్సిల్ లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 7 నెలలు దాటినా నేటి వరకు ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు దాటినా ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహిళలకు 2500 వేల ఆర్థిక సహాయం, 4 వేల రూపాయలకు పెన్షన్ పెంపు, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం పంపిణీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలు ఇంత వరకు అమలుకు నోచుకోకపోవడం పైనే ప్రధానంగా చర్చించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన అనేక అభివృద్ధి పనులను ఈ ప్రభుత్వం రద్దు చేసిందని, ఇది సరైన విధానం కాదని సమావేశంలో పేర్కొన్నారు. పారిశుద్ధ్యం నిర్వహణ కూడా సక్రమంగా లేదని, ఎక్కడికక్కడ చెత్త కుప్పలు పేరుకుపోయి ఉన్నాయని, ప్రజలు రోగాలభారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలాలలో పూడిక తొలగింపు పనులు కూడా చేపట్టలేదని అన్నారు. తమను గెలిపించిన ప్రజల పక్షాన ఈ అంశాలు అన్నింటి పై జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్ సుధీర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలేరు వెంకటేష్, మాజీమంత్రి మహమూద్ అలీ, కార్పొరేటర్ లు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాట పోజులు!

- ఉద్యోగుల సంఘం విమర్శ

(మంచిర్యాల/ జనంసాక్షి)

సింగరేణి లో ఏఐటీయూసీ కార్మికులను తన పోరాట పోజుల తో మభ్యపెట్టాలని చూస్తున్నది అని ఇక్కడ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి రాజన్న, ఉపాధ్యక్షులు దేవి సత్యనారాయణ లు విమర్శించారు. సింగరేణి కి బొగ్గు బ్లాక్ లు కేటాయించాలని ఈ నెల 5 న కోల్ బెల్ట్ బంద్ పిలుపునిచ్చిన ఏఐటీయూసీ, దానిని విరమించుకుని, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా అంటూ నాటకం ఆడారని, గతంలో చాలా సార్లు ఇలాగే ఆల్ ఇండియా బంద్ లలోనూ ఏఐటీయూసీ వ్యవహరించిందని వారు పేర్కొన్నారు. సింగరేణి కి బొగ్గు బ్లాకులు వేలంలో పాల్గొన కుండానే కేటాయించాలని తాము, ఇతర సంఘాలు పోరాడుతా ఉన్నాయని, కార్మికులందరూ పోరాడే సంఘాల పిలుపును అందుకుని సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని, పోరాడే సంఘాలు అన్ని కలిసి రావాలని వారు ఒక సంయుక్త ప్రకటనలో పిలుపు నిచ్చారు.పోరాటాలకు తూట్లు పొడిచే ఏఐటీయూసీ నిజ స్వరూపాన్ని గుర్తించాలని వారు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు చేయూత

- లక్ష చొప్పున అందజేయనున్న ప్రెస్ అకాడమీ

హైదరాబాద్, జూలై5 (జనంసాక్షి) : తెలంగాణలో ఆరునెలల కాలంలో మరణించిన 34 మంది జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నామని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జరిగిన ప్రెస్ అకాడమీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు. జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ మీడియా అకాడమీ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి అందజేయనున్నామని వివరించారు. చనిపోయిన జర్నలిస్టుల భార్యలకు నెలకు రూ. 3వేలు పెన్షన్ ఐదు సంవత్సరాల పాటు అందజేస్తామని అన్నారు. పెన్షన్ తో పాటు వారి పిల్లలకు ఎల్‌కేజీ నుంచి పదవ తరగతి వరకు చదువుల కోసం నెలకు రూ. వెయ్యి అందజేస్తామన్నారు. ప్రాణాంతకర వ్యాధులతో బాధపడుతూ ప్రమాదానికి గురైన జర్నలిస్టులకు రూ. 50 వేలు ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. క్యాన్సర్ తో బాధపడుతున్న జర్నలిస్ట్ గురు ప్రసాద్, ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్న బండి నారాయణకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు మంజూరు చేస్తూ కమిటీ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. వీరితోపాటు మరో ఇద్దరూ జర్నలిస్టులకు రూ. 50 వేలు మంజూరు చేశామన్నారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రెటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ పిసి వెంకటేశం, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

ఆకాశవాణిలో 'తెలుగు పద్మాలు' ధారావాహిక ప్రారంభం

హైదరాబాద్, జూలై 5 (జనంసాక్షి) : హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం ప్రజా ప్రసార సేవలో 75వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో తెలుగు పద్మాలు శీర్షికతో ప్రత్యేక ప్రసార కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించింది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించి, భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక పద్మ పురస్కారాలు అందుకున్న ప్రముఖుల పరిచయాలతో కూర్చిన ధారావాహిక 'తెలుగు పద్మాలు' శుక్రవారం నుంచి ప్రతిరోజూ ఉదయం 10 గంటలకు ప్రసారమవుతుందని స్టేషన్ డైరెక్టర్ విష్ణుభట్ల ఉదయ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాల నుంచి ఈ ప్రసారాన్ని వినవచ్చని తెలిపారు.

కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి మంత్రి సీతక్క లీగల్ నోటీసులు!

- తన ప్రతిష్టకు భంగం కలిగేలా వీడియో పెట్టారంటూ ఆరోపణ

హైదరాబాద్, జూలై 5 (జనంసాక్షి) : కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి, తన ప్రతిష్టకు భంగం కలిగేలా వీడియో పెట్టారంటూ మంత్రి ఆరోపించినట్లు సమాచారం. లిఖిత పూర్వకంగా క్షమాపణలు చెప్పాలని సీతక్క లీగల్ నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

హైదరాబాద్ శివారులో పార్థీ గ్యాంగ్ పట్టివేత

- పోలీసులపై దాడికి తెగించగా కాల్పులు

హైదరాబాద్, జూలై5 (జనంసాక్షి) : దోపిడీలకు పాల్పడుతున్న పార్థి గ్యాంగ్‌ను తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో గాల్లోకి కాల్పులు జరిపారు. హైదరాబాద్ శివారు పెద్ద అంబర్‌పేట సమీపంలో ఔటర్ రింగురోడ్డు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇటీవల జాతీయ రహదారిపై పార్కింగ్ వాహనాలే లక్ష్యంగా వరుస చోరీలు జరుగుతున్నాయి. దీంతో నల్గొండ పోలీసులు అప్రమత్తమై నిఘా పెట్టారు. ఆ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం తెల్లవారుజామున పెట్రోలింగ్ పోలీసులు దొంగల ముఠాను గుర్తించి వెంబడించారు. ఈ క్రమంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చాక ఇక్కడి పోలీసులను అప్రమత్తం చేశారు. దొంగలను పట్టుకునేందుకు రాచకొండ, నల్గొండ పోలీసులు సంయుక్తంగా యత్నించారు. పెద్దఅంబర్‌పేట సమీపంలోని ఓఆర్ఆర్ వద్దకు వచ్చేసరికి వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు కత్తులతో ఎదురుదాడి చేయడంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దోపిడీలకు పాల్పడుతున్న ముఠాను పట్టుకునే క్రమంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన హైదరాబాద్ శివారు పెద్ద అంబర్ పేట ఓఆర్ఆర్ వద్ద శుక్రవారం జరిగింది. మహారాష్ట్రకు చెందిన పార్థి గ్యాంగ్ నగర శివారు ప్రాంతాలు, ఒంటరిగా ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీలకు పాల్పడ్డారు. నల్గొండ సీసీఎస్ పోలీసులు వీరిపై నిఘా ఉంచి వీరిని పట్టుకునేందుకు యత్నించారు. ఇదే క్రమంలో పక్కా సమాచారంతో వారిని గుర్తించి పట్టుకునేందుకు ఛేజ్ చేస్తుండగా.. దుండగులు పోలీసులపై కత్తులతో దాడికి తెగబడ్డారు. ఈ క్రమంలో వారిని కట్టడి చేసేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అనంతరం నలుగురు గ్యాంగ్ సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని నల్గొండకు తరలించారు. దీనిపై విచారణ చేస్తున్నామని.. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్పీ తెలిపారు.

ఎన్ఎండీసీ అత్యాధునిక పరిశోధన కేంద్రం పరిశీలన

హైదరాబాద్, జూలై 5 (జనంసాక్షి) : ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగేంద్ర నాథ్ సిన్హా హైదరాబాద్‌లోని పటాన్‌చెరులో ఉన్న ఎన్ఎండీసీ నూతన అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని సందర్శించారు.ఆవిష్కరణలు, స్థిరమైన ఖనిజ ప్రాసెసింగ్ సాంకేతికత, భవిష్యత్తు రోడ్‌మ్యాప్‌లను సమీక్షించారు. ఆయనతోపాటు సీఎండీ అమితవ ముఖర్జీ, డైరెక్టర్(టెక్నికల్) వినయ్ కుమార్, డైరెక్టర్ (కమర్షియల్) వి.సురేష్, బి విశ్వనాథ్ పాల్గొన్నారు. నాగేంద్ర నాథ్ సిన్హా మాట్లాడుతూ ఎన్ఎండీసీ ఆర్ అండ్ డీ కేంద్రం ఖనిజ అన్వేషణ, అభివృద్ధి రంగంలో కొత్త అధ్యాయాన్ని సూచిస్తుందని, స్థిరమైన, వినూత్న సాంకేతికత అభివృద్ధి చెందడానికి అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ప్రముఖ సదుపాయం గేట్‌వేగా ఉపయోగపడుతుందని, భారతీయ మైనింగ్ పరిశ్రమకు భవిష్యత్ విధానాన్ని తీసుకువస్తున్నప్పుడు అంతర్జాతీయ దేశీయ సహకారాలు ఉండాలని తెలిపారు.

1970 నుండి మినరల్ ప్రాసెసింగ్ రంగానికి సహకరిస్తూ ఎన్ఎండీసీ ఆర్ అండ్ డీ దేశీయ, ప్రపంచ పరిశ్రమలకు దాని పరిజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేసినందుకు అత్యుత్తమ సెంటర్‌గా గుర్తించారని తెలిపారు. ఎన్ఎండీసీ ఆవిష్కరణ లను స్వీకరించడం ద్వారా బాధ్యతాయుతమైన మైనింగ్‌ను ప్రోత్సహించే పర్యావరణ వ్యవస్థను నిర్మించడం ద్వారా వక్రమార్గంలో ముందుకు సాగడానికి ప్రయత్నిస్తున్నామని, మా కొత్త సౌకర్యం అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉందని, ధాతువు శుద్ధీకరణ, ఖనిజాలలో గేమ్ మార్పు జోక్యాలను తీసుకురావడానికి కట్టుబడి ఉంది. ప్రాసెసింగ్ టెక్నాలజీ" అని అమితవ ముఖర్జీ అన్నారు. పరిశ్రమ నాడీ కేంద్రంగా నిలబడి, ఈ కేంద్రం ప్రముఖ విద్యా సంస్థలు, పరిశ్రమ నిపుణులతో సహకారానికి కేంద్రంగా పనిచేస్తుందన్నారు. ప్రైవేట్, రెండింటి నుండి మైనింగ్, మెటలర్జీ పరిశ్రమ ఆటగాళ్లకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ రంగాలు, 'విక్షిత్ భారత్' వైపు బాటలు వేస్తున్నాయన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370